RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TV

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :124 మంగళవారం , ఆగష్టు 19, 2025, పేజీలు -20 వెల :5/-

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు



♦బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు

♦రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి

♦బిసి రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సిఎం



హైదరాబాద్,ఆగస్ట్18: బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. - మిగతా2లో

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం



- అర్ధరాత్రి రథానికి విద్యుత్ షాక్
- ఘటనాస్థలంలో ఐదుగురు..చికిత్స పొందుతూ ఒకరు మృతి
- ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం
- 5లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం
- ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు
- ఘటన దురదృష్ణకమన్న కెటిఆర్, కవిత

వివరాలు 2లో..

## కూకట్‌పల్లిలో దారుణ హత్య

2లో

ఒంటరి బాలికను హత్య చేసిన దుండగుల

హైదరాబాద్,ఆగస్ట్18: కూకట్‌పల్లిలో ఘోరం జరిగింది. పన్నెండేళ్ల బాలికను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. బాలిక తల్లిదండ్రులు ఆఫీస్‌లకు వెళ్లిన సమయంలో ఒంటరిగా ఉన్న కూతుర్ని అత్యంత పాశవికంగా చంపేసి పరారయ్యారు దుండగులు. కూకట్‌పల్లి సంగీత్ నగర్‌లో ఈ దారుణం జరిగింది. పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో పన్నెండేళ్ల సహస్రాణి ను పొట్టనబెట్టుకున్నారు.

## ఓబుళాపురం మైనింగ్ కేసు



మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు

2

## చేనేతలపై జిఎస్టీని ఎత్తేయండి

2

-జిఎస్టీతో కుదేలయిన చేనేత రంగం-

-ప్రధాని మోడీకి మంత్రి తుమ్మల లేఖ-

# ఇదో చెత్త సర్కార్

## కెటిఆర్ ఆగ్రహం



హైదరాబాద్,ఆగస్ట్18: తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు- దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

# భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్నవాగులు,వంకలు



నిండుకుండలా శ్రీరామ్‌సాగర్ జలాశయం ..గేట్లు ఎత్తివేత

మహారాష్ట్రలో జగిత్యాల వాసుల గల్లంతు

ములుగు ఏజెన్సీలో భారీ వర్షాలు..నిండిన లక్నవరం చెరువు

అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క హెచ్చరిక

వనదుర్గామాత ఆలయం చుట్టూ మంజీరా ప్రవాహం



హైదరాబాద్,ఆగస్ట్18: భారీ వర్షాలతకు తోడు ఎగవ నుంచి వస్తున్న వరదతో నిజామబాద్ జిల్లాలోని శ్రీరామ్‌సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో 8 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1,091 అడుగులు కాగా.. ప్రస్తుతం 1088 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థం 80.5 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 72.23 టీ-ఎంసీలుగా నమోదైంది. నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఇదిలావుంటే మహారాష్ట్రలోని ఉద్గిర్ వద్ద జగిత్యాల జిల్లా వాసులు గల్లంతయ్యారు. వీరు మహారాష్ట్రకు వెళ్లి తిరిగివస్తుండగా.. కారు వరద నీటిలో కొట్టుకుపోయింది. ఈ ఘటనలో నలుగురు గల్లంతవగా.. ఓ బాలుడి ఆచూకీ లభ్యమైంది. మిగతా వారికోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. బాధితులను హసీనా, సమీనా, ఆఫ్రీన్‌గా గుర్తించారు. ములుగు జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. - మిగతా2లో

## వేములవాడలో భక్తుల రద్దీ

వేములవాడ,ఆగస్ట్18 : రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రం వేములవాడలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో భారీగా భక్తులు బారులుతీరారు. ఈ నేపథ్యంలో గర్భాలయంలో ఆర్జిత అన్న పూజల సేవలను అధికారులు రద్దుచేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు వేచిఉండటంతో స్వామివారి దర్శనానికి 3 గంటల సమయం పడుతున్నది. తెల్లవారుజామునే రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. కోడె మొక్కులు తీర్చేందుకు పలువురు ముందుకు వచ్చారు.



## ఆదిలాబాద్ జిల్లా అతలాకుతలం

సముద్రాన్ని తలపిస్తున్న జిల్లా కేంద్రం

ఇళ్లలోకకి నీరు చేరడంతో జనం యాతన

## మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్

అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

వాయుగుండంగా మారనున్నట్లు వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్18: అల్పపీడనం ప్రభావంతో రాబోయే మూడురోజులు రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని.. మంగళవారం వరకు వాయుగుండంగా మారి మధ్యాహ్నం వరకు దక్షిణ ఒడిశా, ఆంధ్రప్రదేశ్ మధ్య తీరాలను దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో సోమవారం రాష్ట్రంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది.

## యూరియా కోటా కోసం కాంగ్రెస్ ఎంపిల ఆందోళన

బిజెపికి 8మంది ఎంపిలున్నా లాభం లేదన్న మల్లు రవి



న్యూఢిల్లీ,ఆగస్ట్18 : రాష్ట్రానికి ఇవ్వాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇవ్వాల ంటూ పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలం దరు ఆందోళన వ్యక్తం చేశారు . కేంద్రం వెంటనే యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు . ఎన్నిసార్లు కోరిన ప్పటికీ కేంద్రం జాప్యం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. రైతులు ఇప్పటికే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తు న్నారని.. రాష్ట్ర సమస్యను లేవనెత్తాలనుకున్నప్పుడల్లా పార్లమెంట్ వరుసగా వాయిదా వేస్తూ వచ్చారని తెలిపారు. 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి రాష్ట్రం కోసం ఏం చేస్తున్నారని నిలదీశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం కేంద్ర ఎరువుల రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా అపాయింటెమంట్ కోరినట్లు వెల్లడించారు . సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఫెర్టి లైజర్స్ స్టాండింగ్ కమిటీ-లో యూరియా విడుదల చేయాలని కోరుతామని ఎంపీ మల్లు రవి అన్నారు. అపాయింటెమంట్ ఇవ్వకపోతే నడ్డా కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సైతం కేంద్రమంత్రి నడ్డాకు ఇచ్చే లేఖను అందజేస్తామని పేర్కొన్నారు. రామగుండంలో ఫెర్టిలైజర్ కంపెనీ ఉంటే ఢిల్లీ నోయిడాలో కూర్చొని అధికారులు విధులు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ తెలిపారు.

## రామంతాపూర్ సందర్శించిన విద్యుత్శాఖ సిఎండి

●కేబుల్ వైర్ల వల్లే ప్రమాదం జరిగినట్లు అంచనా

●ప్రభుత్వంతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ

వివరాలు2లో

## సైలెంట్‌గా వాహన లైఫ్‌టాక్స్ పెంపు

జివో 53 విడుదల....14నుంచే పెంచిన టాక్స్ అమలు

హైదరాబాద్,ఆగస్ట్18: తెలంగాణ ప్రభుత్వం వాహనాలపై లైఫ్‌టాక్స్ పెంచింది. ఆగస్టు 14 నుంచి కొత్త రేట్లు- అమల్లోకి వచ్చాయి. రవాణా, రోడ్లుభవనాల శాఖ జారీ చేసిన జీఓ నెం.53 ద్వారా మోటార్ వాహనాల పన్ను చట్టం, 1963లోని షెడ్యూల్స్‌లో మార్పులు చేసింది. ఈ మేరకు రెండు, మూడు, నాలుగు చక్రాల నాన్-ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు పెరిగిన లైఫ్‌టాక్స్ వసూలు చేయనుంది. -మిగతా2లో



## విజయవాడ రహదారిపై ట్రాఫిక్ జామ్

ఎపి నుంచి తిరిగి వస్తున్న వాహనాలు

వివరాలు12లో

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కూకట్‌పల్లిలో దారుణ హత్య

**మొదటిపేజీ తరువాయి:** హత్య గురించి తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీ-న చేరుకున్నారు. పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్‌పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని తెలిపారు. చిన్నారి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విగతజీవిగా ఉన్న తమ చిన్నారిని చూసి గుండెలవిసేలా రోధిస్తున్నారు. ఇంట్లో ఒకవేళ తమ కొడుకు కూడా ఉండి ఉంటే అతన్ని కూడా చంపేసేవారేమోనని చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కుటు-ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, బాలిక హత్యకు సంబంధించి చిన్నారి తల్లిదండ్రులు బంధువులపై అనుమానం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. బాలికపై ఒక యువకుడు లైంగిక దాడికి యత్నించినట్టు- అనుమానిస్తున్నారు. ఎదురు తిరిగిన బాలికను పొడిచి చంపినట్లు- సమాచారం. సీసీ ఫుటేజ్‌లో ఓ యువకుడు ఇంటి నుంచి బయటకి వస్తున్న దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# ఓబుళాపురం మైనింగ్ కేసు

**హైదరాబాద్,ఆగస్ట్18:** మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐఏఎస్ కృపానందానికి తెలంగాణ హైకోర్టు నోటీ-సులు జారీ చేసింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో వీరిద్దరిని నిర్దోషులుగా తేల్చుతూ నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. ఈక్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం సబితా ఇంద్రారెడ్డి, కృపానందాన్ని ఆదేశించింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మే నెలలో తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు- సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు- జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు- అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు ఇటీ-వల బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు , ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది.

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

**మొదటిపేజీ తరువాయి:** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ- చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

**హైదరాబాద్,ఆగస్ట్18:** రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మరణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడిక్కకడే మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకరు చికిత్స పొందుతూ మృతిం చెందారు. ఈ ఘటనతో రామంతపూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45)తో పాటు- మరొకరు ఉన్నట్లు- గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లు సమాచారం. రామంతాపూర్ ఘనటలో మృతిచెదిన బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నామని.. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు- అధికారులు చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక వచ్చాక బాధ్యుతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేటర్ హైదరాబద్‌లో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. నలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు- వైద్యులు వెల్లడించారు. ఉప్పల్ రామంతపూర్ గోకులే నగర్లో జరిగిన దుర్ఘటన గురించి విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన ఊరేగింపులో విద్యుత్ షాక్‌తో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఈ విషాదంలో కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ యాదవ్, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డిలు మరణించడం హృదయ విదారకం ఘటన అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు- ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు- చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేటీ-ఆర్ సూచించారు. రామంతాపూర్ గోకులే నగర్లో వైభవంగా సాగుతోన్న శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుత్ షాక్‌తో ఐదుగురు భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు- ఆమె ప్రకటించారు. ప్రమాదంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటు-ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. గాయపడిన నలుగురికి మెరుగైన చికిత్స అందించాలని కవిత సూచించారు.

# భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్నవాగులు,వంకలు

**మొదటిపేజీ తరువాయి:** ఏజెన్సీ మండలాలు వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయిలో ఎడతెరిపి లేకుండా వాన దంచికొడుతోంది. కుండపోత వర్షంతో రోడ్లపై వరద పెద్ద ఎత్తున ప్రవహిస్తోంది. మంగపేటలో 19 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది. పలు కాలనీలు, ఇళ్లలోకి వరద నీరు చేరింది. వెంకటాపురం శివాలయం వీధిలో రోడ్లు జలమయమయ్యాయి. మంగపేటలో పంట పొలాలు నీట మునిగాయి. భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క సూచించారు. ఎగువ నుంచి వస్తున్న వరదతో బొగత జలపాతం ఉధృతంగా ప్రవహిస్తోంది. అన్నదాతల ఆశలకు జీవం పోస్తూ.. లక్నవరం జలాశయం మత్తడి పోస్తుంది. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని లక్నవరం జలాశయం పూర్తిస్థాయిలో అయిదు అంగుళాల మేర మత్తడి పోస్తుంది. జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టానికి మించి వరద ప్రవాహం ఎగువ ప్రాంతం నుంచి వస్తుండడంతో జలాశయం మత్తడి పరవళ్లు తొక్కుతోంది. మొన్నటి వరకు చుట్టు-పక్కల ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండగా.. గోవిందరావుపేట మండలంలో ఆశించిన మేర వర్షపాతం నమోదు కాలేదు. సాగు నీటి అవసరాలు తీరుస్తున్న లక్నవరం జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టాన్ని దాటింది. దీంతో దీని కింద ఉన్న 13 వేల ఎకరాల ఆయకట్టుకు భరోసా ఏర్పడింది. కాకతీయుల కాలంలో రైతుల సాగు నీటి అవసరాలకు కోసం నిర్మించిన ఈ జలాశయం ఊహించని రీతిలో ఇప్పుడు పర్యాటకులకు స్వర్గధామంలా విలసిల్లుతోంది. సహజ సిద్ధమైన ప్రకృతి అందాలతో సందర్శకులను మరో లోకంలో విహరింపజేస్తూ.. సంభ్రమాశ్చర్యాలకు లోను చేస్తుంది. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం దాతర్ పల్లిలో కట్టు కాల్వ తెగిపోయింది. దీంతో పట్టణంలోని పలు కాలనీలు జలమయం అయ్యాయి. మరోవైపు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని వట్టూర్, కిష్టాపూర్, వెంకటాయపల్లి, గుండ్రెడ్డిపల్లి, హల్దీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మనోహరాబాద్ మండలం రామాయపల్లి వద్ద జాతీయ రహదారిపై నీరు చేరడంతో పోలీసులు వాహనాలు దారి మళ్లించారు. ఎంపీడీవో, పోలీసు స్టేషన్లలకు వెళ్లే రహదారిపై ఉద్ధృతంగా వరద ప్రవహిస్తోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వర్షం నీరు చేరడంతో సిబ్బంది, స్థానికుల సహాయంతో బయటకు వచ్చారు. మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం సమీపంలో ఉన్న మంజీరా ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. భారీ వర్షాలు, వరద కారణంగా ఎగువ ఉన్న సింగూర్ జలాశయంలో నీటిమట్టం పెరిగింది. కొండల్లోంచి జాలు వారుతున్న జలపాతం వద్ద చిన్నా పెద్దా అనే తేడా లేకుండా సందడి చేస్తున్నారు. భారీ వర్షాలతో నల్లగొండ జిల్లాలోని డిండి జలాశయం నిండుకుండలా పరవళ్లు తొక్కుతూ కనువిందు చేస్తున్నది. ఉమ్మడి మహబూబ్‌నగర్ నుంచి దుందుభి వాగు ద్వారా నల్గొండ జిల్లా డిండి జలాశయానికి వరద కొనసాగుతోంది.దీంతో అధికారులు ప్రాజెక్టు నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నీరు చేరడంతో మంజీరా నదిలో వరద ప్రవాహం పెరిగింది. ఈ క్రమంలో ఏడుపాయల ఆలయం వద్ద నదీ పాయ ఉధృతంగా ప్రవహిస్తోంది. అందుకు సంబంధించిన డ్రోన్ దృశ్యాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మేడ్చల్ నుంచి గౌడవెల్లి రహదారిపై వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో మూడు చింతలపల్లి ఉద్దెమర్రి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఎవరూ అటు- వైపు వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు- చేశారు. లక్ష్మాపూర్ అలుగు పారి ప్రవహిస్తోంది. అలియాబాద్ మున్సిపాలిటీ- పరిధిలోని రామాలయం వద్ద రహదారిపై నుంచి వాగు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. పోలీసులు వాగుల వద్దకు వెళ్లవద్దని ప్రజలను హెచ్చరించారు.

## రామంతాపూర్ సందర్శించిన విదుత్యశాఖ సిఎండి

**హైదరాబాద్,ఆగస్ట్18 :** రామంతాపూర్ విద్యుత్ షాక్ ఘటనపై విద్యుత్ శాఖ సీఎండీ ముషారఫ్ స్పందించారు. రామంతాపూర్ ఘటన బాధాకరం..కేబుల్ వైర్ల వల్లే ఈ ఘటన జరిగిందని ప్రాథమిక అంచనాకు వచ్చాం. ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తాం..డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కతో చర్చించి మృతులకు, గాయాలైన వారికి నష్టపరిహారం విషయంపై చర్చిస్తాం అన్నారు. ఘటనాస్థలిని ఆయన సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. రామంతాపూర్ విద్యుత్ షాక్ తర్వాత..ఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన సీఎండీని స్థానికులు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది..తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడినుంచి కదిలేది లేదని పట్టు-బట్టారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సోమవారం తెల్లవారు జామున జరిగిన శ్రీ కృష్ణాష్టమిసందర్భంగా గోఖలేనగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. రథానికి కట్టినజీపు పాడవడంతో స్థానికులు, భక్తులు రథాన్ని లాగుతూ ఊరేగింపు నిర్వహించారు. ఈ క్రమంలో యాత్ర సాగుతుండగా చాలా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లు ఒక్కసారిగా శోభాయాత్ర రథానికి తాగడంతో విద్యుత్ షాక్ తగిలింది. రామంతాపూర్ లో ఉద్రిక్తత నెలకొంది.. రామంతాపూర్ విద్యుత్ షాక్ ఘటనా స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన విద్యుత్ శాఖ సీఎండీని స్థానికులు అడ్డుకున్నారు. తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడినుంచి కదిలేది లేదని పట్టుబట్టారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గోఖలే నగర్ లో గత కొంతకాలంగా విద్యుత్ సమస్యలు ఉన్నాయని, విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. సోమవారం తెల్లవారు జామున జరిగిన శ్రీ కృష్ణాష్టమిసందర్భంగా గోఖలేనగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. రథానికి కట్టినజీపు పాడవడంతో స్థానికులు, భక్తులు రథాన్ని లాగుతూ ఊరేగింపు నిర్వహించారు. ఈ క్రమంలో యాత్ర సాగుతుండగా చాలా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లు ఒక్కసారిగా శోభాయాత్ర రథానికి తాగడంతో రథంపై ఉన్న దాదాపు డజన్ మందికి విద్యుత్ షాక్ తగిలింది. స్పాట్ లో ఐదుగురు మృతిచెందారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆస్పత్రికి తరలించారు. వారిలో ఒకరు చికిత్స పొందుతూ మృతిచెందారు.

## చేనేతలపై జిఎస్టీని ఎత్తేయండి

**హైదరాబాద్,ఆగస్ట్18 :** చేనేత ఉత్పత్తులపై వెంటనే జీఎస్టీ తొలగించాలని కోరుతూ ప్రధాని మోదీకి తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. జిఎస్టీ భారంతో చేనేత కుదేలయ్యిందన్నారు. చేనేతలను ఆదుకునేందుకుప్రోత్సహించాల్సి ఉందన్నారు. కేంద్ర హస్త కళలు, చేనేత మంత్రిత్వ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కూడా లేఖ పంపారు. రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం, చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోందని ప్రధాని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## సైలెంట్‌గా వాహన లైఫ్‌టాక్స్ పెంపు

**మొదటిపేజీ తరువాయి:** తాజా నిర్ణయం ప్రకారం, రూ.50 వేలు లోపు ధర కలిగిన రెండు చక్రాల వాహనాలపై ఇప్పుడు 9 శాతం పన్ను విధించనున్నారు. రూ.50 వేలు నుంచి ఒక లక్ష వరకు ఉన్న బైకులపై 12 శాతం పన్ను యథాతథంగా కొనసాగుతుంది. ఒక లక్ష నుంచి రెండు లక్షల మధ్యలో ఉన్న వాహనాలపై 15 శాతం, రెండు లక్షలకు పైబడిన వాటిపై 18 శాతం లైఫ్‌టాక్స్ వసూలు చేస్తారు. ఉదాహరణకు రూ.1.10 లక్షల బైక్ కొంటే ఇంతకుముందు రూ.13,200 పన్ను ఉండగా, ఇప్పుడు అది రూ.16,500కి పెరిగింది. నాన్-ట్రాన్స్‌పోర్ట్ నాలుగు చక్రాల వాహనాలపై కూడా ప్రభుత్వం భారీగా పన్ను పెంచింది. ఐదు లక్షలలోపు ధర కలిగిన కార్లపై 13 శాతం, పది నుంచి ఇరవై లక్షల మధ్య కార్లపై 18 శాతం, ఇరవై నుంచి యాభై లక్షల మధ్య వాహనాలపై 20 శాతం, యాభై లక్షలకు పైబడిన లగ్జరీ కార్లపై 21 శాతం లైఫ్‌టాక్స్ అమల్లోకి తెచ్చారు. అదనంగా కంపెనీల పేరుతో కొనుగోలు చేసే వాహనాలు, రెండో వాహనాలపై మరింత ఎక్కువ పన్ను విధించనున్నారు. కొన్ని కేటగిరీలలో ఇది 25 శాతం వరకు ఉండొచ్చు. అయితే విద్యుత్ వాహనాలకు మినహాయింపు ఇచ్చి వాటిపై ఎలాంటి లైఫ్‌టాక్స్ వసూలు చేయరని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ రాయితీ 2026 డిసెంబర్ 31 వరకు కొనసాగనుంది. ఈ పెంపుతో ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.4,350 కోట్ల ఆదాయాన్ని లైఫ్‌టాక్స్ రూపంలో సమీకరించనుందని అంచనా. కానీ ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. పేద, మధ్యతరగతి వర్గాలపై ఇది మరింత భారమని, చిన్న వ్యాపారులు, రైతులు నష్టపోతారని ఆయన వ్యాఖ్యానించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కోటగిరిలో నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవం

-డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

తెలంగాణ పత్రిక ఆగష్టు 18.

కోటగిరి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న లైన్స్ క్లబ్ భవనంలో నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఆదివారం నాడు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఆయన ముందుగా బస్టాండ్ కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి డీజే అట పాటలతో భారీ ర్యాలీగా ప్రెస్ క్లబ్ కార్యాలయానికి చేరుకొని రిబ్బన్ కట్ చేసి నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. పాత్రికేయులు ఏర్పాటుచేసిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ..... గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రభుత్వానికి చేరవేసే పనిలో పాత్రికేయులు కీలక పాత్ర వహిస్తున్నారన్నారు. అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రతినిత్యం వార్తల రూపంలో ప్రజలకు సమాచారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా బాన్సువాడ నియోజకవర్గంలో జర్నలిస్టుల సభ్యులందరికీ డబుల్ బెడ్రూం మంజూరు చేసి ప్రతి ఒక్కరికి సహాయం చేసిన మహా గొప్ప వ్యక్తి పోచారం శ్రీనివాస్ రెడ్డి



అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అన్ని రకాల తెలిసే విధంగా వార్త రూపంలో సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఏ చోట ఏం జరిగినా వార్తలు ద్వారానే ప్రపంచానికి తెలియజేసేలా జర్నలిస్టులు ప్రింట్ మీడియా విలేకరులు చురుకుగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు ప్రెస్ క్లబ్ ద్వారా ఆర్థిక సాయం అందించటంలో నిరంతరం సేవా కార్యక్రమాలను చెయ్యటంలో సేవలను గుర్తించి జర్నలిస్టులకు ఆయన అభినందించారు. అనంతరం పోచారం భాస్కర్ రెడ్డికి పాత్రికేయుల బృదం కార్యవర్గ సభ్యులందరూ కలిసి పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించి ఆయన చిత్రపటాన్ని( మెమొంటో) రూపంలో అందించారు. తదునంతరం ఆయన చేతుల మీదుగా పాత్రికేయులందరికీ సన్మానించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గంగాధర్ కోటగిరి ఉమ్మడి మండలాల



మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు సహకార సంఘాల చైర్మన్లు డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి కూచి సిద్దు మాజీ వైస్ చైర్మన్ మాజీ సర్పంచులు ఎజాజ్ ఖాన్ గోపు సాయిలు మాజీ వైస్ ఎంపీపీ గంగాధర్ పటేల్ మాశెట్టి ఆదిత్య ఏఎంసీ మాజీ చైర్మన్ అబ్దుల్ హమీద్ యంగ్ డైనమిక్ లీడర్ జుబేర్ జమీర్ బాబుఖాన్ మాల సంఘం డివిజన్ అధ్యక్షులు సాయన్న దండు భూమేష్ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మండలాల ఎమ్మార్పీఎస్ యాదవరావు అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచిరాం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాయిబాబా గౌడ్ ఉపాధ్యక్షులు కృష్ణ ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ కార్యదర్శి అనిల్ సలహాదారులు సాయిలు గౌరవ అధ్యక్షులు రాము మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గోగినేని హనుమంతరావు కార్యవర్గ సభ్యులు సైదయ్య బ్యాగరి రాములు నవీన్ నరేష్ పెంటయ్య రాజు హైమద్ ఎన్నేవర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చేతి పంపు బాగు చేసి పారిశుద్ధ్య పనులను చేపట్టాలి

వాంకిడి ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని సరాండి గ్రామపంచాయతీ పరిధిలోని నార్లపూర్ గ్రామంలో గత మూడు నెలల నుంచి చేతి పంపు మరమ్మత్తు కు నోచుకోలేక గ్రామస్తులు గుక్కెడు నీటి కోసం నానా అవస్థలు పడుతున్నారు.చేతి పంపు బాగు కోసం పలుమార్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి కి దృష్టికి తీసుకు వెళ్లిన పట్టించు కోవడం లేదని, చేతిపంపు కు సంబంధిం చిన ఫుట్ బాల్, మరి కొన్ని వస్తువులు మండల ఎం.పి.డి.ఓ కార్యల యం లో అందు బాటులో లేవని , వస్తువులు వచ్చాక మరమ్మత్తులు చేయిస్తాను అని సమాధానాన్ని దాటి వేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చేతి పంపు బాగు లేక నీళ్ళ కోసం



వేరే కాలనీకి వెళ్తున్నామని చాలా కష్టంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులు కురిసిన వర్షాలకు గ్రామం లో మురికి కాలువలు నిండి ఉన్నాయని రహదారి మరియు వీధులలో ఎక్కడ చెత్త అక్కడే ఉన్నదని,గ్రామ ప్రధాన రహదారి మరియు వీధులలో నీళ్ళు నిల్వ ఉండడం తో బయటకు వెళ్ళడానికి కూడా అవకాశం లేదని



, కాలనీల్లో విపరీతంగా దోమలు పెరిగి దోమల కాటుకు బలై తున్నామని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా గ్రామ కార్యదర్శి చేతి పంపును బాగు చేసి నీటి కష్టాలను గ్రామం లో ఉన్నా సమస్యలను వెంటనే తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సమాజ సేవకు గుర్తింపుగా 'పద్మ చక్ర' పురస్కారం అందజేత

- రవీంద్రభారతిలో మాజీ మంత్రి బాబూమోహన్ చేతులమీదుగా అవార్డు స్వీకరించిన బైంసా మండల వాసి

నిర్మల్ జిల్లా బైంసా(లోకేశ్వరం) ఆగస్టు 18(తెలంగాణ పత్రిక):

భైంసా మండలం లోని ఇలేగామ్ గ్రామానికి చెందిన ముతీర్ రెహమాన్ మాజీ మంత్రి సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా 'పద్మచక్ర' పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్ లో ఉంటూ ఎస్. ఎస్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో తన మిత్ర బృందం తో



కలిసి రక్తదాన శిబిరాలు నిర్వహించడంతో ఆపద సమయంలో పేద ప్రజలను ఆదుకుంటున్నారు. ఆయన చేస్తున్న సేవలకు గుర్తింపుగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతీలో జి సి ఎస్. వల్లూరి ఫౌండేషన్ ద్వారా అవార్డు ను అందుకున్నారు. ఈ అవార్డు ప్రధానోత్సవంలో మాజీ ఎమ్మెల్యే జి. సునీతతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముతీర్ రెహమాన్ ను అతని మిత్రులు అభినందించి సంతోషం వ్యక్తం చేశారు.

# యువత అందరి చూపు బిజెపి వైపు

-వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరరావు

-బిజెపిలో పలువురు చేరిక

తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి..

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న ప్రజా సంక్షేమ అభివృద్ధికి యువత ఆకర్షితులై బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరరావు అన్నారు.జిల్లా కేంద్రంలోని కంచుకోట కు చెందిన యువత మాజీ వార్డు సభ్యుడు చిప్ప చిట్టిబాబు ఆధ్వర్యంలో బిజెపి



పార్టీలో చేరారు.అరిగెల వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కేవలం బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు.పాకిస్తాన్ తో పాటు ఇతర దేశాలు భారతదేశ అభివృద్ధిని ఓర్వలేక కుట్రలు పన్నుతున్నాయని వాటిని తిప్పికొట్టే సత్తా ప్రధానమంత్రి మోడీకి ఉందని తెలిపారు.స్థానిక సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సంస్థకతంగా పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారిలో నాగ మణి,సురేష్,మహేష్, సాయి, కిరణ్, నాగేష్ తోపాటు 40 మంది యువత ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ గౌడ్, శ్రీకాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట ఆగస్టు 18 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను సోమవారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య మాట్లాడుతూ పీడిత



జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారు మొఘల్ సైన్యాన్ని సైతం ఎదిరించి నిలబడిన వీరుడు పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, , మాజీ వైస్ ప్రెసిడెంట్ అంతటి శ్రీనివాస్, బండారి రాజు, అంతటి శ్రీకాంత్, అంతటి సత్తయ్య, ముత్యం మల్లయ్య, కొయ్యడ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

-విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్



తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ ఆగస్టు 18:

బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.375 వ జయంతి సందర్భంగా పట్టణంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మొగలాయులపై పోరాడిన యోధులు ... మొగలయుల కాలంలో నిమ్న కులంలో పుట్టి గోల్కొండ కోటకు రాజు అయిన ఘనత మొట్టమొదట వారికే దక్కింది అని అన్నారు.ఛత్రపతి శివాజీ లాగా మన తెలంగాణలో మొగలాయులకు ఎదురు తిరిగిన వీరుడు పాపన్న గౌడ్ ఐనప్పటికీ చరిత్రలో వారికి అంతటి గుర్తింపు రాకపోవడం బాధాకరం అని అన్నారు.ఆ మహనీయుని ఘనతను భావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిది అని అన్నారు.అలాంటి మహా వీరుడి జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించడం చాలా గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

-పాపన్న గౌడ్ పోరాటస్ఫూర్తిని కొనియాడిన మాజీ మంత్రి జోగు రామన్న



తెలంగాణ ప్రతినిధి ఆదిలాబాద్ ఆగష్టు 18.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మరియు మాజీ మంత్రి జోగురామన్న, బీసీ సంఘాల ప్రతినిధులు, గౌడసంఘం నాయకులు మరియు గౌడ కులస్థులు పాల్గొన్నారు. పాపన్న గౌడ్ బీసీ కులాలన్నిటిని ఏకం చేసి గోల్కొండ కోట పై జండాను ఎగురావేసిన వీరుడని గుర్తు చేసుకున్నారు. పాపన్న గౌడ్ స్ఫూర్తి తో బీసీ ల హక్కులకోసం పోరాడాలి అని గౌడసంఘం నాయకులు పేర్కొన్నారు. వీరిలో నాయకులు రమేష్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, భీమేష్ గౌడ్, దినేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయి గౌడ్, చరణ్ గౌడ్, సంజీవ్ గౌడ్, సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సెలవులు ప్రకటించాలి

-తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ కొట్టూరి ప్రవీణ్ కుమార్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 18 :-

ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ కొట్టూరి ప్రవీణ్ కుమార్ఉమ్మడి జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులను కోరారు. పాఠశాలకు రాకపోకల సమయంలో విద్యార్థులు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వర్షాలు తగ్గేవరకు సెలవులు ప్రకటించాలని విన్నవించారు.ం

## వివాహ వేడుకలో పాల్గొన్న తాటి



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగష్టు 18 (తెలంగాణ పత్రిక)

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో లకావత్ కృష్ణ-రాంబాయి దంపతుల కుమార్తె పావని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసిన బిఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకర్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమం లో భీముడు నాయక్, చల్ల రమేష్, ఈనపనూరి రాంబాబు, రాము, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## రియల్ ఎస్టేట్ నూతన కార్యవర్గం ఎంపిక

-మిర్యాలగూడ అధ్యక్షులుగా తాళ్లపల్లి నర్సయ్య



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు18:

మిర్యాలగూడ డివిజన్ రియల్ ఎస్టేట్ నూతన కార్యవర్గం ఎంపిక.సోమవారం నందిపాడు టి.ఎన్.ఆర్ గార్డెన్ నందు నిర్వహించిన రియల్ ఎస్టేట్ కార్యక్రమంలో నూతన అధ్యక్షులుగా తాళ్లపల్లి నర్సయ్యను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ చేస్తున్న మీడియేటర్లందరూ ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకు రాగలరని వాటిని వెంటనే యూనియన్ తో మాట్లాడి సమస్యను పరిష్కారం అయ్యే విధంగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. డివిజన్ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న ప్రతి ఒక్కరు సంస్థలో సభ్యులుగా చేరాలని సూచించారు. నాకు బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ...యూనియన్ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా రియల్ ఎస్టేట్ యూనియన్ లో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు.నూతన కార్యవర్గంగా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగంపల్లి చిరంజీవి, ఉపాధ్యక్షులు నీలం అంజిబాబు,దేశి రామ్,ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శులు పసుపులేటి శ్రీనివాసరావు, పోగుల యాదయ్య.కోశాధికారులు మగ్రి ఆనంద్, పులి శ్రీనివాస్ ,మాధవరెడ్డి, విజయకుమార్ ,రామావత్ ,కోటేశ్వరరావు లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యుగంధర్,దశరాజు,జయరాజు ,డివికె సుబ్బారావు ,సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక ఆగస్టు 18 దండేపల్లి

దండేపల్లి మండల కేంద్రంలోని బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం గోల్కొండ నవాబును ఎదిరించి పోరాడి గోల్కొండ కోట పై బడుగుల జెండా ఎగుర వేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో మండల గౌడ సంఘం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి గౌడ సంఘం మండల అధ్యక్షుడు బండి రవి గౌడ్ పూల మాలలు వేసి నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల రవి గౌడ్, కోశాధికారి బోమ్మగోని రమేష్ గౌడ్,దండేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్ళ కుమారస్వామి గౌడ్,నర్సాపూర్ మాజీ సర్పంచ్ గాజుల లక్ష్మీ నారాయణ గౌడ్,నాయకులు పొన్నం చిన్నగౌడ్,బుర్ర పోషగౌడ్,పోడేటి శంకర్ గౌడ్,బిసగొని రామస్వామి గౌడ్,బుర్ర రవి గౌడ్,బైరవేని బాలయ్య గౌడ్ పాల్గొన్నారు.

## తొగర్రాయి గ్రామంలో ఘనంగా దహి హండి ఉట్టి కొట్టే ఉత్సవ సంబరాలు



కోదాడ : ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక )

కృష్ణాష్టమి పండుగ సందర్భంగా కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ అమర నాయిని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ బొడ్రాయి సెంటర్ నందు దహి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమం అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులు, పిల్లలు, పెద్దలు వయస్సు తో సంబంధం లేకుండా ఉత్సాహంగా పాల్గొని కృష్ణుని లీలలు గుర్తు చేసుకుంటూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. శ్రావణ మాసంలో వచ్చే కృష్ణాష్టమి పండుగకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. ముఖ్యంగా కృష్ణాష్టమి పండుగ రోజు చాలా ప్రాంతాలలో ఉట్లు ఏర్పాటు చేసి వాటిని కొడుతుంటారు. అసలు కృష్ణాష్టమికి ఓట్లు ఎందుకు కొడతారో చాలామందికి తెలియదు. ఇదో ధర్మ సందేహంగా ఉంటుంది. సాధారణంగా శ్రీకృష్ణుడు చిన్నతనంలో ఉండగా పలువురి ఇళ్లలోకి ప్రవేశించి పాలు, పెరుగు ఉట్టిలో పెట్టి అందకుండా పైన కట్టే వాళ్ళు అయితే కృష్ణుడు చాలా చిలిపిగా తన స్నేహితులను ఒంగోపెట్టి వాళ్ళ పైకి ఎక్కి ఉట్టిలోని పాలు పెరుగు దొంగతనం చేసి తినేవాడు. ఇప్పటి బాలలకు కృష్ణుడి అల్లరి గురించి తెలియజేసేందుకు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అమరబోయిన శ్రీను, అమరబోయిన నాగరాజు, అమరబోయిన మల్లికార్జున్, కన్నెబోయిన సింగరయ్య, కన్నెబోయిన వీరయ్య, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అర్చకులు లక్ష్మణాచార్యులు, యాదవుల కుల పెద్ద అమరబోయిన కుల పెద్దలు, పిల్లలు యువకులు మరియు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది

-భద్రాద్రి రాముని సాక్షిగా చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం...
-లక్ష మందితో జరగనున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవం..
-బెండలంపాడు గ్రామంలోసీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 27 ఇళ్ల గృహప్రవేశం..
-పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పేదలకు ఇళ్లు అందజేస్తున్న ప్రభుత్వం..
-ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 18 తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు మరియు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, మువ్వ విజయ్ బాబు, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయి తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ....

తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయింది అని అన్నారు. అయితే, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించి, మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల మంజూరుతో పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ శ్రావణ మాసం, 21వ తేదీన శుభ ముహూర్తంలో ముఖ్యమంత్రి స్వయంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు అని తెలిపారు. ఈ గ్రామంలో మొత్తం 312 ఇండ్లు మంజూరయ్యగా, వాటిలో 72 ఇండ్లు పూర్తి అయ్యాయి. అందులో 27 ఇండ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదగా గృహప్రవేశం జరగనుంది.

గతంలో ఏ పేదవాడికీ అందని ఇళ్లను ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి అర్హునికి అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 22,500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇళ్లలో, సుమారు 2.5 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. మిగిలిన ఇళ్లు కూడా ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా అర్హులైనవారికి ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. భద్రాద్రి రాముని సన్నిధిలో గతంలో ఈ పథకాన్ని ప్రారంభించాం. అదే భద్రాద్రి నేలపై ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరగడం ఒక చారిత్రక ఘట్టం అని తెలిపారు. జిల్లాలో జరిగే ఈ మహోత్సవానికి సుమారు ఒక లక్ష మంది ప్రజలు పాల్గొంటారని అంచనా. కాబట్టి, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని గొప్ప విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు. 20వ తేదీ మధ్యాహ్నం నుంచే ఇక్కడ ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తాను అని మంత్రి తెలిపారు . అధికారులు చిన్నచిన్న తప్పిదాలు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పేదవాడి కలలను నిజం చేసే ఈ గృహప్రవేశోత్సవాన్ని ఘనవిజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ మాట్లాడుతూ.

ఆగస్టు 21 మధ్యాహ్నం రెండు గంటలకు చంద్రుగొండకు ముఖ్యమంత్రి చేరుకుంటారని, 2:10 బెండలంపాడు చేరుకుని 2:20 కు లబ్ధిదారుల ఇళ్ల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని, ఒక్కో ఇంటి వద్ద 15 నిమిషాలపాటు లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2:50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 3:00 గంటల నుంచి ప్రజాసభలో పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. ఈ సందర్భంలో పోలీస్ బందోబస్తు, వీఐపీల ప్రోటోకాల్, ప్రజా రాకపోకల నియంత్రణ వంటి అంశాలపై ఎస్పీ వివరాలు తెలియజేశారు. రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ మొత్తం సమన్వయం చేపడతారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే సమీపంలోని 30 కిలోమీటర్ల పరిధిలోని మండలాల నుండి ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల (%ూూ+ం%) సభ్యుల రాకపోకలపై ప్రత్యేక మొబిలైజేషన్ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ప్రధాన శాఖలవారీగా తగిన ఏర్పాట్లు చేయాలని, బాధ్యతలు విభజించినట్లు కలెక్టర్ వివరించారు. రోడ్ల మరమ్మత్తులు, బురద తొలగింపు, పిచ్చి మొక్కల నివారణ, డోజర్ల వినియోగం, స్టోన్ డస్ట్ వేసే పనులు సమయానికి పూర్తిచేయాలని, వర్షాల వలన మళ్లీ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 19వ తేదీ సాయంత్రానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, లైటింగ్, తాగునీరు, పార్కింగ్, ప్రజా సౌకర్యాలు, డయాస్ ఏర్పాటు, మీడియా కోసం ప్రత్యేక వేదిక, బారికేడింగ్, భద్రత వంటి అంశాలన్నీ విభాగాలవారీగా సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున ఎక్సైజ్, సిపిఓ, పోలీసు అధికారులు సమగ్రంగా పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు.

అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ

మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా విచ్చేసి గృహప్రవేశాలలో భాగస్వాములు కావడం గిరిజనుల పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం అని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వలన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. అధికారులందరూ తమ విధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మంత్రి కలెక్టర్, ఎస్పీ మరియు శాసన సభ్యులతో కలిసి హెలిపాడ్ మరియు సభా ప్రాంగణం మరియు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీ ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబు,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైన్ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మేఘానికి చిల్లు పడినట్టు ఏకధాటిగా కుండపోత వర్షం

-రహదారిపై వ్యాపార సముదాయాల్లో, ప్రధాన వీధులలో మోకాళ్ళ వరకు చేరిన నీళ్ళు
-ఉక్కిరిబిక్కిరైన జనజీవనం

వాంకిడి ,ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలో వర్షాల కారణంగా వరద నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రధానంగా వాంకిడి మండల కేంద్రంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మేఘానికి చిల్లు పడినట్టు ఏకధాటిగా కురిసిన వర్షానికి జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు మరియు గ్రామ పంచాయితీ రోడ్డు పూర్తిగా జలమయం కావడంతో రోడ్లన్నీ చెరువులను తలపించాయి. రోడ్ల పై నీళ్ళు నిలిచిపోవడం అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితుల్లో రోడ్లు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా



ప్రధాన మార్కెట్ రోడ్డు వద్ద జాతీయ రహదారి నిర్మించిన డి.బి.ఎల్. గుత్తేదారుడు నిర్లక్ష్యం,ముందు చూపు లేకుండా ఇష్టమొచ్చినట్లు నిర్మించిన మురికి కాలువ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల ఈ దుస్థితి ఏర్పడిందని గ్రామస్తులు డి.బి.ఎల్ గుత్తేదారిని పై అగ్గి మీద గుగ్గిలం అవుతున్నారు. మరియు మండల కేంద్రంలోని ఇంద్ర నగర్ కే.బీ.నగర్ ,లక్ష్మీ నగర్, మండకర్ వాడ పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి ఇంట్లో మోకాల వరకు నీరు చేరడంతో ఇంట్లో నిత్యవసర వస్తువులు మొత్తం



వర్షానికి మొత్తం తడిసి పోయాయి అని, కూర్చోవడానికి కూడా సరిగా స్థలం లేదని, కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మండల రెవెన్యూ మరియు గ్రామ పంచాయతీ అధికారులు డి.బి.ఎల్ వారిపై ఒత్తిడి తెచ్చి, ఈ సమస్య కు శాశ్వత పరిష్కారం చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరో మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉండడంతో రోడ్లపై నిలిచిన నీళ్లను వెంటనే బయటకు వెళ్ళే విధముగా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసి , మరోసారి నీళ్లు నిలువ కాకుండా చూడాలని మండల కేంద్రంలోని ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలగ కుండా అధికారులను కోరుతున్నారు.

## గువ్వల బాలరాజు నోరు అదుపులో పెట్టుకో

రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 18 తెలంగాణ పత్రిక.

గువ్వల బాలరాజు, డాక్టర్ అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని బిఆరెస్ నాయకులు రాచమల్ల జయసింహ, చిన్నగండు రాజేందర్, రాచమల్ల గుంటి చరణ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గువ్వల బాలరాజు తన స్థాయిని మరిచి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పై పిచ్చి కూతలు కూస్తున్నాడని, ప్రవీణ్ కుమార్ లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తును బంగారు బాట గా మార్చి ఎంతో మంది డాక్టర్లు ఇంజినీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు



కాంట్రాక్టర్లుగా తయ్యారూ చేశారని చేశారని తెలిపారు. గువ్వల బాలరాజు జాతికి ఎం చేశారో చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కార్యకర్తలు ఏడుస్తూ పార్టీ మారొద్దని మోర పెట్టుకున్నా కార్యకర్తల అభిప్రాయాలకు విలువ ఇయ్యకుండా తన సొంత ప్రయోజనాల కోసం పార్టీ మరిన గువ్వల ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు.దగువ్వల మాటలు అదుపులో పెట్టుకుని తన మూలాలను గుర్తుపెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. జాతిని పార్టీని అడ్డం పెట్టుకుని ఎదిగిన గువ్వల ఇప్పుడు జాతిని పార్టీని వదిలి ఒంటరిగా మిగిలిపోయాడని అన్నారు.కేసీఆర్ పెట్టిన బిక్షతో రాజకీయాలలో లబ్ది పొంది ఇప్పుడు ఇలా మాట్లాడడం సరికాదని హెచ్చరించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది

-భద్రాద్రి రాముని సాక్షిగా చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం...
-లక్ష మందితో జరగనున్న ఇందిరమ్మ గృహప్రవేశ మహోత్సవం..
-బెండలంపాడు గ్రామంలోసీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 27 ఇళ్ల గృహప్రవేశం..
-పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పేదలకు ఇళ్లు అందజేస్తున్న ప్రభుత్వం..
-ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

తెలంగాణ పత్రిక ఆగస్టు 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో





చంద్రుగొండ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామంలో ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు , అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయి తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయింది అని అన్నారు. అయితే, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించి, మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల మంజూరుతో పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ శ్రావణ మాసం 21వ తేదీన శుభ ముహూర్తంలో ముఖ్యమంత్రి స్వయంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు అని తెలిపారు. ఈ గ్రామంలో మొత్తం 312 ఇండ్లు మంజూరయ్యాగా, వాటిలో 72 ఇండ్లు పూర్తి అయ్యాయి. అందులో 27 ఇండ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదగా గృహప్రవేశం జరగనుంది. గతంలో ఏ పేదవాడికీ అందని ఇళ్లను ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి అర్హునికి అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 22,500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇళ్లలో, సుమారు 2.5 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. మిగిలిన ఇళ్లు కూడా ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా అర్హులైనవారికి ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.భద్రాద్రి రాముని సన్నిధిలో గతంలో ఈ పథకాన్ని ప్రారంభించాం. ఈరోజు అదే భద్రాద్రి నేలపై ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరగడం ఒక చారిత్రక ఘట్టం అని తెలిపారు. జిల్లాలో జరిగే ఈ మహోత్సవానికి సుమారు ఒక లక్ష మంది ప్రజలు పాల్గొంటారని అంచనా. కాబట్టి, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని గొప్ప విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు. 20వ తేదీ మధ్యాహ్నం నుంచే ఇక్కడ ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తాను అని మంత్రి తెలిపారు . అధికారులు చిన్నచిన్న తప్పిదాలు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పేదవాడి కలలను నిజం చేసే ఈ గృహప్రవేశోత్సవాన్ని ఘనవిజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ... ఆగస్టు 21 మధ్యాహ్నం రెండు గంటలకు చంద్రుగొండకు ముఖ్యమంత్రి చేరుకుంటారని, 2:10 బెండలంపాడు చేరుకుని 2:20 కు లబ్ధిదారుల ఇళ్ల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని, ఒక్కో ఇంటి వద్ద 15 నిమిషాలపాటు లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2:50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 3:00 గంటల నుంచి ప్రజాసభలో పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. ఈ సందర్భంలో పోలీస్ బందోబస్తు, వీఐపీల ప్రోటోకాల్, ప్రజా రాకపోకల నియంత్రణ వంటి అంశాలపై ఎస్పీ వివరాలు తెలియజేశారు. రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ మొత్తం సమన్వయం చేపడతారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే సమీపంలోని 30 కిలోమీటర్ల పరిధిలోని మండలాల నుండి ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల రాకపోకలపై ప్రత్యేక మొబిలైజేషన్ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ప్రధాన శాఖలవారీగా తగిన ఏర్పాట్లు చేయాలని, బాధ్యతలు విభజించినట్లు కలెక్టర్ వివరించారు. రోడ్ల మరమ్మత్తులు, బురద తొలగింపు, పిచ్చి మొక్కల నివారణ, డోజర్ల వినియోగం, స్టోన్ డస్ట్ వేసే పనులు సమయానికి పూర్తిచేయాలని, వర్షాల వలన మళ్లీ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 19వ తేదీ సాయంత్రానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, లైటింగ్, తాగునీరు, పార్కింగ్, ప్రజా సౌకర్యాలు, డయాస్ ఏర్పాటు, మీడియా కోసం ప్రత్యేక వేదిక, బారికేడింగ్, భద్రత వంటి అంశాలన్నీ విభాగాలవారీగా సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున ఎక్సైజ్, సిపిఓ, పోలీసు అధికారులు సమగ్రంగా పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ... మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా విచ్చేసి గృహప్రవేశాలలో భాగస్వాములు కావడం గిరిజనుల పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం అని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వలన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. అధికారులందరూ తమ విధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మంత్రి కలెక్టర్, ఎస్పీ శాసన సభ్యులతో కలిసి హెలిపాడ్ మరియు సభా ప్రాంగణం మరియు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీ ఐ డి సి చైర్మన్ మొవ్వ విజయ్ బాబు,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైన్ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల ఆదరణ పథకం విద్యాచందన, ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల గుండెల్లో దడ పుట్టించిన మహావీరుడు

-బడుగు బలహీనవర్గాలకోసం రాజ్యాధికారాన్ని కాపాడిన ధీరుడు
-సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు శాశ్వతం : ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 18 తెలంగాణ పత్రిక.




రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు. జయంతి వేడుకల్లో పాల్గొన్న నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ – 'బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి తనకున్న కొద్దిపాటి సైన్యంతో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి, సామాన్య ప్రజలకు రాజ్యాధికారాన్ని అందించిన మహానుభావుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. ఆయనే భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి. పాపన్న గౌడ్ చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు యాదయ్య గౌడ్, శ్రీశైలం గౌడ్, వెంకటయ్య గౌడ్, నరసింహ గౌడ్, కుమార్ గౌడ్, సాత్విక్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

-చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన గౌడ సంఘం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 18:





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల గౌడ సంఘం అధ్యక్షులు చేరాల వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.375 వ జయంతి సందర్భంగా పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మొగలాయులపై పోరాడిన యోధులు ... మొగలయుల కాలంలో నిమ్న కులంలో పుట్టి గోల్కొండ కోటకు రాజు అయిన ఘనత మొట్టమొదట వారికే దక్కింది అని అన్నారు.ఛత్రపతి శివాజీ లాగా మన తెలంగాణలో మొగలాయులకు ఎదురు తిరిగిన వీరుడు పాపన్న గౌడ్ ఐనప్పటికీ చరిత్రలో వారికి అంతటి గుర్తింపు రాకపోవడం బాధాకరం అని అన్నారు.ఆ మహనీయుని ఘనతను భావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిది అని అన్నారు.అలాంటి మహా వీరుడి జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించడం చాలా గర్వంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో పాపగారి వెంకటస్వామి గౌడ్, బంగ్లా రాజు గౌడ్, బంగ్లా సుదర్శన్ గౌడ్, పాపగారి రాజు గౌడ్, నరేష్ గౌడ్, బిక్షపతి గౌడ్, లక్ష్మీపురం రాజు గౌడ్, సాయాబ గారి స్వామి గౌడ్, అంజా గౌడ్,అరవింద్ గౌడ్, గుర్రం నాగరాజుగౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, ఖుషిగుంపుల కిషన్ గౌడ్, నాగరాజు గౌడ్, శివ, రంజిత్ గౌడ్, ఉదయ్ గౌడ్, పాప గారి శ్రీనివాస్ గౌడ్,సురేష్ గౌడ్, నరేష్ గౌడ్, బంగ్లా నరేష్ గౌడ్, నవీన్ గౌడ్, రెడ్డి మల్ల రాజనర్సు, ఎగదండి స్వామి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు

## యంయస్ కళాశాలలో ఘనంగా నేతాజీ వర్ధంతి



కోదాడ : ఆగస్టు 18 ( తెలంగాణ పత్రిక )

కోదాడ లోని యం యస్ జూనియర్ కళాశాల లో నేతాజీ వర్ధంతి సందర్భంగా యం యస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి,సీఈఓ యస్ యస్ రావు లు పాల్గొని నేతాజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ. స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్ర పోషించిన మహోన్నత వ్యక్తి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు.అజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి దేశం కోసం అమరులైన నేతాజీ ఎల్లప్పుడూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారన్నారు.అలాంటి వ్యక్తులను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో యంయస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్,అధ్యాపకులు ఐనుద్దీన్, విజయ భాస్కర్,సునీత, గోపి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ గుండ్రప్ప శివాలయ పునర్నిర్మాణానికి విరాళం

-దాత.బద్దం సత్యనారాయణరెడ్డి, సతీమణి కవిత,

కొడిమ్యాల, ఆగస్ట్ 18: తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల మండల కేంద్రంలోని ఆలయం పునఃనిర్మాణ దశలో ఉన్న శ్రీ గుండ్రప్ప శివాలయ అభివృద్ధి కోసం స్థానికులు బద్దం సత్యనారాయణరెడ్డి, ఆయన సతీమణి కవిత, కూతురు జ్యోషిక రెడ్డి, కుమారుడు జయంత్ రెడ్డి రూ. 10,016/- ను సోమవారం ఆలయ కమిటీకి విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు దెందుకూరి భాస్కర్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు జక్కుల మల్లేశం శంకరాచారి, చెన్న దేవేందర్, జలంధర్ తదితరులు పాల్గొన్నారు. విరాళం అందించిన బద్దం సత్యనారాయణరెడ్డి కుటుంబానికి పరమశివుడి ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని కమిటీ అభిలషించింది.శివాలయ పునర్నిర్మాణానికి ఇంకా విరాళాలు అవసరమవుతున్నందున భక్తులు ధనరూపేగానీ, వస్తు రూపేగానీ ఆలయానికి సహకరించాలని కమిటీ కోరుతోంది. ఆసక్తి ఉన్న భక్తులు ఆలయ కమిటీని సంప్రదించవచ్చు.

## పాపన్న గౌడ్ ఆశయాలు బీఎస్పీతో సాధ్యం

-బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు



ఆగస్టు, 18(తెలంగాణ పత్రిక)

జోగులాంబ ఎర్రవల్లి సర్దార్ సర్వయి పాపన్న గౌడ్ ఆశయాలు బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు అన్నారు. సోమవారం ఎర్రవల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ధర్మవరం రాముడు ఏర్పాటు చేసిన పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంకు ఆయన హాజరైయ్యారు.ఈ సందర్బంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజన రాజ్యం నిర్మించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మణి కుమార్, శివన్న,వడ్డే కృష్ణ, గోపాల్,తిక్కయ్య, మద్దిలేటి ఇతరులు ఉన్నారు.

## చెరువులో చేప పిల్లలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

-మత్స్యకార సొసైటీ సభ్యుడుకూనబోయిన రఘు ముదిరాజ్

ఇల్లంతకుంట ఆగస్టు 18 తెలంగాణ పత్రిక



చేప పిల్లలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని మత్స్యకార సొసైటీ సభ్యులం తరపున మత్స్యకార సొసైటీ సభ్యుడు కూనబోయిన రఘు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 -2015 సంవత్సరంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మత్స్య కార్మికులకు ఉపాధి అభివృద్ధి కోసం ఔన్నోత్యాన్ని పెంపొందించి ముదిరాజు, బెస్త మత్స్య కార్మికులు ఉపాధిని నిలబెట్టడం కోసం ప్రతి ఏటా దాదాపు 100 కోట్ల చాప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందని.కానీ ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెరువులు కుంటలు వర్షాలతో నిండి ఉన్న చేప పిల్లల ఉత్పత్తి పంపిణీ చేయడానికి అవకాశం ఉన్న ఈ ప్రభుత్వం చొరవ చూపడం లేదని అన్నారు. ఇప్పటికైనా మత్స్య కార్మికుల ఉపాధిని దృష్టిలో పెట్టుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో 440 చెరువులకు 48 సొసైటీ సంఘాలు మరియు ఎగువ మానేరు, మధ్య మానేరు, అన్నపూర్ణ ప్రాజెక్టులు కలుపుకొని జలాశయాలలో పాటు అన్ని చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వాహనదారులు జాగ్రత్తలు పాటించగలరు ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ బాలచంద్రుడు

ఆగస్టు, 18గద్వాల్ (తెలంగాణ పత్రిక)




జోగులంబగద్వాల జిల్లా ప్రజలకు విజ్ఞప్తి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలు తో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాహనదారులు అందరూ ఈ కింది జాగ్రత్తలు పాటించ గలరు అని ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు తన ట్రాఫిక్ కార్యాలయం నుండి సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ1.ఇటీవల కురుస్తున్న భారీవర్షాలకు రోడ్డు కోతలకు గురై, దారి మధ్యలో అనుకోని గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మీరు మీ వాహనాలను నేమ్మదిగా నడపండి.2దూర ప్రయాణాలను వాయిదా వేయండి. 3) అత్యవసరమైతే తప్ప ప్రయాణం చేయకండి.4) ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించండి. 5)రాహదారులపై భారీ వాహనాలు అనగా లారీలు, ట్రక్కులు నిలుపవలిసి వచ్చినప్పుడు రోడ్డుకు ప్రక్కన విధిగా నిర్ణిత ప్రదేశంలో నిలిపి, పార్కింగ్ లైట్స్ వేయవలెను.6) ప్రయాణం మధ్యలో రోడ్లపై మీ ఇతర వాహనాలను నిలపాల్సి వచ్చినప్పుడు విధిగా మీ వాహన పార్కింగ్ లైట్స్ ఆన్ చేయండి. ప్రజలందరూ ఈ వర్షా కాలం లో జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని కోరుకుంటున్నాము.ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన గద్వాల ట్రాఫిక్ పోలీసులు మీకోసం 24 గంటలు అందుబాటులో ఉంటాము. వెంటనే పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 100కి ఫోన్ చేయగలరు మీ రక్షణ నే మా బాధ్యత అని ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు తెలియజేసారు.

# తుంగూర్ కండ్లపల్లి బ్రిడ్జ్ పరిశీలించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

బీర్పూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) ఆగస్టు 18



బీర్పూర్ మండలంలోని తుంగూర్ కండ్లపల్లి బ్రిడ్జ్ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరిశీలించారు .ఈ సందర్భంగా బ్రిడ్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులకు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమేష్ , సారంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంద్ర రాంచంద్ర రెడ్డి , సింగిల్ విండో చేర్మెన్ నవీన్ రావు , వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రావు మాజీ సర్పంచ్ జితేందర్ , ఆకుల రాజిరెడ్డి , ఏ.ఎం.సి డైరెక్టర్ జోగి రెడ్డి , శేఖర్ , మల్లారెడ్డి , రాజన్న తదితర నాయకులు పాల్గొన్నారుద.

## లింగన్నపేట పిహెచ్ సి లో క్షయ వ్యాధి అవగాహన





గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 18

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని పిహెచ్ సిలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ గంభీరావుపేట ఉప ఆరోగ్యకేంద్రలో నిర్వహించారు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇందులో షుగర్, క్యాన్సర్, బీపీ,దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువ గా ఉన్నాయని, క్షయ లక్షణాలు రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు, టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో 161 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 30 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. 26 మంది సింటమేటిక్ వాళ్ళని ఎక్స్రే రే కి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి రెఫర్ చేసామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్షయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో లో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి సిహెచ్ఓ రమేష్,టి.బి సూపర్వైజర్ (ఎస్ టి ఎస్) మహిపాల్, టిబి నోడల్ అమరావతి, ఎం ఎల్ హెచ్ పి శిల్ప, ఏన్ఎం లు విజయ, జ్యోతి, ప్రమీల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

-గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల ఏర్పాటు కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి

-జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 18 తెలంగాణ పత్రిక




కొత్తగూడెం : జిల్లాలో గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని,ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గణేష్ ఉత్సవ కమిటీలు పాటించవలసిన నియమ నిబంధనలు:

-గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే.

-ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

-నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి.

-గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ నకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.

-మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమాని మరియు సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.

-మండపాల కమిటీ వివరాలు,బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి.

-సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.

-మండపాల్లో మరియు శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదు.

-మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.

-భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించుకోవాలి.

-అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక మరియు నీటిని అందుబాటులో ఉంచుకోవాలి.

-గణేష్ మండపాల వద్ద మద్యంసేవించడం,పేకాట ఆడటం,అసభ్యకరమైన నృత్యాలు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధం.

-మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.

-అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు,వస్తువులు,వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకూడదని,ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా Dial 100 నంబర్ను సంప్రదించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సూచించారు.

# ఘనంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి జన్మదిన వేడుకలు

నర్సంపేట ఆగస్టు 18 తెలంగాణ పత్రిక





నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసిన టి పి సి సి మెంబర్ పెండెం. రామానంద్ .పట్టణ అధ్యక్షుడు బత్తిని. రాజేందర్ .ఈ సందర్భంగా టి పి సి సి మెంబర్ పెండెం. రామానంద్ మాట్లాడుతు నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మనందరి ప్రియతమ నాయకులు దొంతి మాధవ రెడ్డి ఆ దేవుని ఆశీస్సులతో ప్రజలందరి అభిమానాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు అదేవిధంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఎమ్మెల్యే నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గ%శీ% మరింత అభివృద్ధి చెందాలన్నారు ఈ యొక్క జన్మదిన వేడుకల్లో నర్సంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సంపేట సొసైటీ చైర్మన్. పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బల రమణ రెడ్డి . మాజి సర్పంచ్ చిలువేరు రజిని భారతి . మాజీ. కౌన్సిలర్. ఏలకంటి. విజయ్ . కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి. మురళి . వర్కింగ్ ప్రెసిడెంట్స్ మాదాసి. రవి . పంబి వంశీ కృష్ణ .కార్యదర్శులు గిరిగాని. రమేష్ . మోట%శీ%. రవి . నాంపెల్లి. వెంకటేశ్ గౌడ్ . ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్ . మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి. మధుకర్ . మహిళ కమిటీ పట్టణ అధ్యక్షురాలు ధోని. కీర్తన . సీనియర్ నాయకులు బాణాల. శ్రీనివాస్ .గండు. గిరిధర్ . న్యాడె%శీ%. నగేష్ . లక్కర్స్ రమేష్ . ఏడ్ల. ప్రతాపరెడ్డి . ఓర్సు. సాంబయ్య . మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లు . నూనె పద్మ . హసీనా . కాజాబీ . చిలువేరు. జోష్న . కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పాల. శ్రీకాంత్ . బొంత రంజిత్ . వేల్పుల కృష్ణ . దుసరి. కర్ణాకర్ . మెరుగు కిరణ్ . గద్ద సంజీవ మెడబోయిన కుమార్ . గద్ద అఖిల్ . ముత్యాల వీరస్వామి . సోషల్ మీడియా ఇన్చార్జ్ వరంగంటి విక్రమ్ సాయి తదితరులు పాల్గొన్నారు

# చెరువును తలపిస్తున్న సీసీ రహదారి





-నీరు నిలిచి దోమలతో ఇబ్బందులు

-పాఠశాల పక్కనే ఉండడంతో విద్యార్థులకు తిప్పలు

నంగునూరు, ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల మగ్దుంపూర్ గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాల సమీపంలో వద్ద రోడ్డుపై నిలిచిన వర్షం నీరు చెరువును తలపిస్తోంది. కొద్ది పాటి వానలకే నీరంతా సీసీ రహదారిపై నిలిచి రోజుల తరబడి నిల్వ ఉంటోంది. ప్రధాన రహదారి నుంచి గ్రామస్తులు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పక్కన నుంచి ఈ సీసీ రహదారిపై నుంచి వెళ్లాల్సి ఉంటుంది. ఈ సీసీ రహదారిపై పాఠశాల సమీపంలో వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల గ్రామంలోకి వెళ్లడానికి గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని విద్యార్థులు ప్రాథమిక పాఠశాలకు రావడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామం నుంచి ఉన్నత పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు కూడా ఈ సీసీ రహదారి దాటి వెళ్లాల్సి వస్తోంది. గ్రామస్థులు ఏదైనా పని మీద సిద్ధిపేట, నంగునూరు వెళ్ళడానికి వాహనాలు నిలిపే స్టేజి పాఠశాల పక్కనే ఉండడంతో నీరు నిలిచిన సీసీ రహదారి గుండా స్టేజి వద్దకు వెళ్లాల్సిందే. ఈ రహదారి దాటే క్రమంలో పలువురు జారీ పడుతున్నారు. ఈ రహదారిపై నుంచి నడిచి వెళ్లిన విద్యార్థులు బురద కాళ్ళతో పాఠశాలకు వెళ్లాల్సి వస్తోంది. కొద్దిపాటి వానలకే ఈ రహదారిపై నీటి నిలిచి నెలల తరబడి నిల్వ ఉంటున్నది. ఇక భారీ వానలు కురిస్తే పరిస్థితిని ఊహించుకోవచ్చు. నీరు రోజుల తరబడి నిల్వ ఉంటుండడంతో దోమలు పెరుగుతున్నాయి. దీనిని అనుకుని ప్రాథమిక పాఠశాల ఉండడంతో విద్యార్థులకు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. ఈ రహదారి వెంట ఉన్న కాలనీ వాసులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీని పక్కనే బస్సు స్టేజి ఉండడంతో బస్సులు, ఆటోల కోసం వేచి ఉండే ప్రయాణీకులు దోమలతో ఇబ్బందులు పడుతున్నారు.

**తక్కువ ఎత్తులో నిర్మించడంతో**

ప్రాథమిక పాఠశాల పక్క సందులో సీసీ రహదారిని ప్రధాన రహదారి కంటే తక్కువ ఎత్తులో నిర్మించారు. నిర్మించేటప్పుడు వరద నీరు ప్రవహించే విషయాన్ని పరిగణన లోకి తీసుకోలేదు. గ్రామంలోని వీధుల గుండా వచ్చే వర్షపు ఇక్కడకు చేరి నిల్వ ఉంటోంది. కనీసం ఇక్కడ నీరు నిల్వ ఉండకుండా బయటకు వెళ్ళేవిధంగా కనీస ఏర్పాట్లు చేయక పోవడంతో నీరు నిలుస్తోంది.

**ప్రాథమిక పాఠశాల ఆవరణలోకి చేరుతున్న నీరు**

వర్షం కురిసినప్పుడు నీరంతా చేరి నాలో ఉండడమే కాక ఎక్కువైన నీరు ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ పక్క నుండి పాఠశాల ఎవరణలోకి చేరుతోంది. పాఠశాల ఆవరణ రహదారి కంటే తక్కువ ఎత్తులో ఉండడంతో వాన కురిసినప్పుడల్లా నీరు ఆవరణలోకి వస్తోంది. ఆవరణలోకి వచ్చిన నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం ఉపాధ్యాయులకు కష్టంగా మారింది. ఆవరణలోకి వచ్చిన నీటిని బయటకు పంపేందుకు కార్యాలయ గద పక్కన ప్రహరీ గోడ పునాది వద్ద రంధ్రం చేసి పక్కనే ఉన్న మురికి కాల్వలోకి వెళ్ళేవిధంగా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టారు. అయినా వర్షం పడినప్పుడల్లా సీసీ రహదారిపై నుండి నీరు పాఠశాల ఆవరణలోకి వస్తుండడంతో ఆవరణ వరసగా మారుతోంది. ఇదే ఆవరణలో ప్రాథమిక పాఠశాలతోపాటు, అంగన్వాడీ కేంద్రం ఉంది. దీంతో విద్యార్థులు జారి పడే ప్రమాదం ఉందని ఇటు ఉపాధ్యాయులు, అటు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

**నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలి**

సీసీ రహదారి పల్లం కావడంతో వర్షపు నీరు నిల్వ ఉంటున్నదని ఈ రహదారి వెంట ఉన్న కాలనీ వాసులు అవేదన వ్యక్తం చేశారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ అధికారులకు, మండల పరిషత్ అధికారులకు విజ్ఞప్తి చేసినా తమ గోడు పట్టించుకునే నాధుడు కరవయ్యాడని తమ బాధను వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి పరిష్కారం చూపాలని వేడుకుంటున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలి

-ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించాలి.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 18




జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో 5 సంవత్సరాలలోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం అన్యాయనీ అన్నారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలి. విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు ఇవ్వాని అన్నారు.ఆరు సంవత్సరాల లోపు పిల్లలకందించే ఇంగ్లీష్ మీడియం విద్యకు వ్యతిరేకం కాదు. ప్రీ ప్రైమరీ, పిఎం శ్రీ విద్య పైన రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం సరైందిగా లేదు. ఇది ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకపోగా ప్రభుత్వంలో భాగమైన అతి ముఖ్యమైన ఆరు సంవత్సరాల లోపు పిల్లల మానసిక,శారీరక ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్న ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉంది. ఎందుకంటే ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు కావాల్సింది విద్య ఒక్కటే కాదు. విద్య కంటే కూడా పౌష్టికాహారం అత్యంత ముఖ్యమైనది. ఎందుకంటే 70 శాతం శారీరక, 90% మెదడు అభివృద్ధి ఈ వయసులోనే జరుగుతుంది. వయస్సును బట్టి కావాల్సిన క్యాలరీల శక్తి గల పౌష్టికాహారం అందించే లక్ష్యం కోసం 50 సంవత్సరాల క్రితం ఐసిడిఎస్ పుట్టింది.ఆరు సంవత్సరాల లోపు పిల్లల జీర్ణశక్తిని పరిగణలోకి తీసుకొని ఆహారాన్ని ఐసిడిఎస్ సప్లై చేస్తుంది. ఈ పౌష్టికాహారాన్ని నిర్లక్ష్యం చేస్తే ఆరు సంవత్సరాల లోపు పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల ఉండదు.ఎదుగుదల లేనప్పుడు ఇంగ్లీష్ మీడియం విద్యను నేర్చుకునే తెలివితేటలు కూడా ఈ పిల్లలకు రావు.పైగా శారీరక, మానసిక అభివృద్ధి జరగకపోతే జీవితాంతం శారీరక, మానసిక అంగవైకల్యంతో ఈ పిల్లలు బాధపడాల్సి వస్తుంది. ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలు తెలంగాణ భావితరాల అభివృద్ధికి ఆటంకంగా మారుతుంది. అదే సందర్భంలో ఇంగ్లీష్ మీడియం విద్య అనేది ఇప్పుడున్న సమాజం యొక్క పరిస్థితిలో చాలా అవసరమని మేము భావిస్తున్నాము.అలా అని ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేయటం దీనికి పరిష్కారం కాదు.అలా చేస్తే ఒక డిపార్టుమెంటు బలోపేతం కోసం మరొక డిపార్టుమెంటును నాశనం చేయడమే అవుతుంది. ప్రభుత్వ విద్య బలపడాలంటే ప్రైవేటు విద్యను నిర్వీర్యం చేయాలి.ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు. ప్రీ ప్రైమరీ పీఎంశ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించాలి. శారీరక,మానసిక ఎదుగుదల పర్యవేక్షణతో పాటు ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యను అందించడానికి కావాల్సిన విద్యార్హతతో పాటు అపారమైన అనుభవం అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స ఉంది.అయితే ఈ విద్యకు ఆటంకంగా ఉన్న ఐసిడిఎస్ కు సంబంధం లేని బిఎల్ఓ తదితర అదనపు పనులను వెంటనే రద్దు చేయాలి. విద్యా మరియు ఐసిడిఎస్ శాఖలకు ప్రభుత్వం నిధులు పెంచి అన్ని మౌలిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ, ప్రైవేటు విద్య రెండు సమానమనే విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంటుంది తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జగిత్యాల జిల్లా కో కన్వీనర్ చంద్రశేఖర్,అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎ.రజిత సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు,యూనియన్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల్ పోలీస్ గణేష్ మండపాల నిర్వహణలో భద్రతనియమ నిబంధనలు తప్పనిసరి

-భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం

-జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్

ఆగస్టు, 18 గద్వాల (తెలంగాణ పత్రిక)




జోగులాంబ గద్వాల జిల్లాలో గణేష్ మండపం నిర్వహణకు మండపాల నిర్వాహకులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని, ఈ సమాచారంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు.పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని,ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు

1.గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే.

2.ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

3.నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి.

4.గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.

5.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.

6.మండపాల కమిటీ వివరాలు, బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి.

7.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.

8.మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలు ఏర్పాటు చేయరాదు.

9.గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.

10.భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.

11.అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేయాలి.

12.గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధం.

13.విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీ వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.

14.అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదని, ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీసు అధికారులను లేదా డెల్.100 నంబర్ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయం, జోగులాంబ గద్వాల్ జిల్లా

## బేతిగల్ గ్రామంలో అధికారుల ఇంటింటి సర్వే







-విష జ్వరాలపై కథనాలపై కదిలిన అధికార యంత్రాంగం

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 18( తెలంగాణ పత్రిక)

వీణవంక మండలంలో బేతిగల్ గ్రామంలో జాండిస్ ( పచ్చ కామెర్లు ) వ్యాధి వ్యాప్తి చెందడంతో వణికిపోతున్న బేతిగల్ ప్రజలకు.. సోమవారం రోజున గ్రామంలో డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి గ్రామంలో పర్యటన చేశారు. గ్రామంలో వైరల్ ఫీవర్ జాండిస్ వచ్చినవారు వైద్య శిబిరానికి వారి రిపోర్టులతో హాజరై వారి యొక్క సమస్యలను చెప్పుకొని మందులు తీసుకున్నారు ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజలందరూ హాజరయ్యారు..గ్రామంలో వాటర్ ప్లాంట్ ని మేషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ని పరిశీలించారు. అలాగే గ్రామంలో నీటి పారుదల నీటిగా ఉండాలి అని అన్నారు.

గ్రామంలో డి ఎం హెచ్ ఓ వెంకటరమణ తనిఖీ...

బాధితుల వద్దకు వెళ్లి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ వర్షాకాలం అప్రవత్తంగా ఉండాలని నీరు కలుషితం కాకుండా.. వేడి వేడి ఆహారం తీసుకోవడం వేడి చేసిన నీరు వడపోసి త్రాగడం ఎట్లాంటి జబ్బులు రాకుండా ఉంటుంది.జాండిస్ కి నూనె పదార్థాలు కాకుండా తొందరగా జీర్ణమాయే పదార్థాలను తీసుకోవాలని అన్నారు. దాంతోపాటు డాక్టర్ ఇచ్చిన మందులు వారం రోజులపాటు వేసుకోవాలన్నారు..పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.. ఈ వర్షాకాలం టైములో మలేరియా డెంగ్యూ జ్వరాలు రాకుండా ఇంటి పరిసరాలు, కాల్వల్లో నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు

మిషన్ భగీరథ ఏ ఈ శ్రీనివాస్ మాట్లాడుతూ..

నీటి కాలుష్యత పై జాండీస్ వస్తున్నాయని రీజన్ తో బేతిగల్ గ్రామంలో నీటి నమూనా పరీక్షలకు, మిషన్ భగీరథ నీరు, గ్రామపంచాయతీ వాటర్ ప్లాంట్, ప్రైవేట్ ప్లాంట్, లోని నీరు తీసుకొని మంగళవారం రోజున నీటి నమూనా రిపోర్ట్ వస్తుంది గ్రామ ప్రజలకు నమూనా తెలియజేస్తామన్నారు..

హెల్త్ అధికారుల పర్యటన..

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో జాండిస్ వ్యాధి వ్యాప్తి చెందడం పై అధికారులు గ్రామం లో పర్యటించారు. వరంగల్ రీజినల్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీ అధికారి కృష్ణారావు గ్రామం లో పర్యటించారు. మంచి నీటి నమూనాలను తీసుకొన్నారు. ల్యాబ్ లో పరీక్షలు జరుపుతామని వెల్లడించారు. అదేవిధంగా జిల్లా వైద్యాధికారి వెంకట రమణ పర్యటించి బాధితుల వివరాలు సేకరించారు. వారం పాటు గ్రామం లో వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరా తీశారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

### అకాల వర్షాలకు కుంగిపోయిన కండ్లపెల్లి,తుంగూరు బ్రిడ్జిను సందర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్



బీర్పూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) ఆగస్టు 18

బీర్పూర్ మండలం తుంగురు కండ్లపెల్లి గ్రామంలో ఉన్న పెద్ద వాగు బ్రిడ్జి అకాల వర్షాలతో కుంగిపోగా ఈ రోజు జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ నాయకులతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి మరమ్మతులు ప్రారంభించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నేరేళ్ల సుమన్ గౌడ్ మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు నాయకులు లింగన్న రామన్న రామ చంద్రం కొమురవెల్లి శేఖర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## టీటీడబ్ల్యూఆర్ జేసీ హాస్టల్ లో మెడికల్ హెల్త్ క్యాంపు

-ఇచ్చోడ మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగస్టు 18 :-

ఆదిలాబాద్ జిల్లా లో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలం లోని స్థానిక టీటీడబ్ల్యూఆర్ జేసీ బాలుర హాస్టల్ లో సోమవారం రోజు నా మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో, అడిగామా బి గ్రామం లో యందు మెడికల్%ఊ%హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా అడిగామా,బి గ్రామంలో 1 డెంగ్యూ వ్యాధి రావడం జరిగింది.. వాళ్ళ ఇంట్లో వాళ్లకి ఆరోగ్య పరీక్షలు చేసి వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు జలుబు దగ్గు జ్వరములను గుర్తించి మందులు పంపిణీ చేయడం జరిగింది.మరియు రక్తపోటు (బీపీ) మధుమేహం(షుగర్) వ్యాధులను గుర్తించి మందులు ఇవ్వడం జరిగింది. గర్భిణీ స్త్రీలు సక్రమంగా మందులు వాడాలని చెప్పడం జరిగింది మరియు వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళ్ల,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో దోమల లార్వా లను గుర్తించి పారబోశారు అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా ,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రశాంత్ ఎమ్మెలప్వా, పీహెఎన్ రాజు భాయ్,ఉత్త0హెచ్స్) రాథోడ్ కైలాష్, సుభాష్ (హెల్త్ అసిస్టెంట్) వసంత్ సుభాష్ (బ్రీడింగ్, చక్కర్స్ మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 18



తెలంగాణ వీరత్వానికి,బహుజన రాజ్య స్థాపనకు,సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహా వీరుడు,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు గొల్లపల్లి రోడ్డు చౌరస్తా లో జయంతి వేడుకలో పాల్గొని పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మాజీ లైబ్రరీ ఛైర్మెన్ డా చంద్ర శేఖర్ గౌడ్,ఆల్పోర్స్ విద్యా సంస్థల ఛైర్మెన్,కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి,గౌడ సంఘం సభ్యులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) ఆగస్టు 18



శ్రావణ మాస సోమవారం సందర్భంగా సారంగాపూర్ మండలం పెంబట్ల శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తెలు రాజు సీనియర్ నాయకులు మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు నాయకులు బాధినేని వెంకటేష్, రవి, కొంగర లింగారెడ్డి, అత్తినేని నరేష్, వేణు ఆలయ సిబ్బంది రజినీకాంత్, ఉషాలు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ఇచ్చోడ పీహెచ్ ఆసుపత్రిని ను సందర్శించిన జిల్లా వైద్యాధికారి డా, నరేందర్ రాథోడ్



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ –ఆగష్టు 18 :–

అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇచ్చోడ మండలంలోని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో వరద నీరు ఎక్కువ చేరితే డెలివరీ అయిన పేషంట్లను లను వేరే పీహెచ్ లకు షిఫ్ట్ చేయాలని అలాగే ల్యాబోరెటరీ, ఫార్మసీ, ప్రస్తుతి వార్డులను పరిశీలించి గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలు సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా,కిరణ్ కుమార్ ఏంఓ, మాధురిమా ఏంఓ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాయికుంట రహదారిపై అలుముకున్న చెట్ల తొలగింపు

–కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ధర్మసోత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో

పెద్దగూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఆగష్టు 18. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం కేంద్రం పరిధిలోని, గాజుల గట్టు గ్రామంలో ని హరిచంద్ర తండా గ్రామ పంచాయతీ, వస్త్రం తండా నుండి గాజుల గట్టు వచ్చే రహదారి రాయికుంట కట్ట పై, ఇరువైపులా మూలమలుపుల వద్ద రహదారి పొడవున చెట్లు ఉండడంతో వాహనదారులకు యాక్సిడెంట్లు అయ్యే ప్రమాదం ఉన్నందున, కట్టకు ఇరువైపులా ఉన్న చెట్లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మసోత్ బాలు నాయక్, తమ సొంత ఖర్చులతో జెసిపి తో ఈరోజు కట్టకిరువైపున ఉన్న చెట్లను తొలగించి, రహదారిలోని ఆటంకాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధంజ్యా నాయక్, బాలు నాయక్, గణేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

–వీణవంక మండల అధ్యక్షులు తిప్పని సమ్మయ్య గౌడ్

వీణవంక ప్రతినిధి, ఆగష్టు 18( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంగణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన వేడుకలను వీణవంక మండల శాఖ అధ్యక్షులు తిప్పని సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో భాగంగా పెద్ద కేక్ కట్ చేసి, పేదలకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా రజాకార్లకు వ్యతిరేకంగా , గోల్కొండ కోటను కైవసం చేసుకుని, బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం చేసిన యోధుడని, ఆనాటి తెలంగాణ ఉద్యమంలో బడుగు బలహీన వర్గాల కోసం ఉద్యమం చేసిన గౌడ బిడ్డని, సర్వాయి పాపన్న ఆశయాలకు అనుగుణంగా, బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటాన్ని సాగిస్తామని, సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలు నెరవేరుస్తామని, పేద ప్రజల పక్షాన ఉద్యమకారుడుగా తను చేసిన పోరాటాలు గౌడ జాతికి గర్వకారణమని, అతని సేవలను గుర్తు చేసుకుంటూ, గొప్పతనాన్ని కీర్తించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిప్పని సమ్మయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి పైడిమల్ల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బుర్ర రాములు గౌడ్, గౌరవ అధ్యక్షులు పల్లె రాయమల్లు గౌడ్, బొంగోని రాజయ్య గౌడ్, నల్లగొని రాజారాం గౌడ్, చేపూరి మొగిలి, సతీష్, శ్రీనివాస్, రాజు, మొగిలి, సంపత్, శ్రీకాంత్, మహేష్ తదితరులు మండల గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.ు

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



దేవరుప్పుల, ఆగష్టు 18 (తెలంగాణ పత్రిక):

మండలం లోని సీతారాంపురం గ్రామంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి గౌడ కులస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్ పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బస్వ వెంకన్న,గౌడ కుల పెద్దలు బస్వ రమేష్, తోర్రునూరు వెంకటయ్య, జహంగీర్, రామచంద్రు, సోమన్న, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ప్యాచ్ లకు తారు,బీటు మినస్, కంకరకు బదులుగా మట్టివేస్తున్న అధికారులు

–వర్షం వస్తే చాలు ఎరుపు రంగులోకి వచ్చే విధంగా తీర్చిదిద్దిన ఆర్ అండ్ బి నయ రోడ్లు

ఆగస్టు, 18 (తెలంగాణ పత్రిక)



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంతో పాటు అనేక ప్రధాన మార్గాల గుండా ఆర్ అండ్ బి రోడ్ల తో పాటు పంచాయతీ రాజ్ కు సంబధించిన రోడ్లు కూడ పడవడం పరిపాటిగా మారింది. అందులో వర్షా కాలం కావడం చిన్నగా ఏర్పడ్డ గోతు లో వర్షపు నీరు చెరడం భారీ వాహనాలు వెళ్లడంతో గోతులు పెద్దగా ఎర్పడటం వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరగడం , వేగంగా వెళ్లే వాహనదారులు గోతులు పడి వెన్నుముక్క డిస్కులు దెబ్బతిని ఆసుపత్రి పాలవుతున్నవారు మారీ కొందరు, ఈ లాంటి సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల గురుంచి, వాహన దారుల గురించి ఎవరు కూడ పట్టించుకోవడం లేదు. రోడ్లు వేసే గుత్తెదారు రోడ్ల వేసిన మూడు సంవత్సరా ల లోపు డ్యామేజ్ అయితే రోడ్డు అతనే బాధ్యత వహించేలా ప్రభుత్వం నిభందనలు ఉన్న స్థానికంగా ఉండే అధికారులు, గుత్తెదారులు కుమ్మకై నిబంధనలను గాలికి వదలివెస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా పాడైన రోడ్లపై ఆర్ అండ్ బి అధికారులు ప్యాచ్ లకు వాడాల్సిన తారు , బీటుమీనస్ , కంకర కు బదులుగా గ్రామీణ రోడ్లపై వాడే మట్టినీ పట్టణ ప్రాంతాలలో ఉండే ప్రధాన రోడ్లపై ఉండే గోతులలో మట్టిని పోసి రోడ్లను పాడుచేస్తున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో వర్షపు నీరు రోడ్లపై ఆగడం దానికి తోడు భారీ గోతులో నిల్వవున్న మట్టినీళ్ళు ఎరుపు రంగులోకి మారీ వాహనదారుడి బండితో పాటు బట్టలు కూడా ఎరువు రంగులో కి మారీ కొత్త రకం రోడ్లతో బాటసార్లు , వాహన దారులు తీవ్ర ఇబ్బందు లకు గురి అవుతున్నారు .ఇలాంటి రోడ్లు ఒక్క గద్వాల పట్టణంలో దర్శనం ఇవ్వడం పట్ల మేధావులు ఇలాంటి రోడ్లు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయా గద్వాలలో ఒక్కటే కొత్త తరహాలో రోడ్లు ప్రయోగం జరుగుతుందా అంటూ చెవులు కొరుకొంటున్నారు. ఆర్ అండ్ బి అధికారులే గోతులలో మట్టిపోసి రోడ్లను ఎరుపు రంగులోకి వచ్చే విధంగా చేసి రోడ్ల ను కొత్త తరహాలో అభివృద్ధికీ మార్గదర్శకాలు చేస్తున్నారా రోడ్లను పాడు చేయడనికె ప్రయోగాలు చేస్తున్నారా అర్థం కాకా అయోమయ పరిస్థితు ల్లో గద్వాల ప్రజలు బిక్కమాకం వేసుకొని చూస్తున్నారు .ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి రోడ్ల అభివృద్ధికీ బాటలు వేయాలని వాహనదారులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## కొడిమ్యాలలో సర్దార్ సర్వాయి పాపన్న 375.వ.జయంతి వేడుకలు

కొడిమ్యాల, ఆగష్టు 18: తెలంగాణ పత్రిక.



జగిత్యాల జిల్లా కొడిమ్యాల పట్టణంలో స్థానిక అంగడి బజార్ చౌరస్తాలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న 375.వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక ప్రజలు, రాజకీయ నాయకులు, సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ,"సర్దార్ సర్వాయి పాపన్న తొలి తెలుగు బహుజన విప్లవ వీరుడు.ఆయన మూడు వందల యాభై ఏళ్ల క్రితమే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన మిత్రులతో సైన్యం ఏర్పాటు చేసి,అనేక కోటలపై యుద్ధాలు చేసి, చివరికి గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తి. ఆయన గౌడ జాతికి ముద్దుబిడ్డ" అని అన్నారు.అలాగే, సర్దార్ పాపన్న ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, బహుజన రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, మాజీ కేడిసిసి డైరెక్టర్ గుడి మల్లికార్జున్ రెడ్డి,ఐక్య సంఘం అధ్యక్షుడు అంకం రాజేశం, నాయకులు బింగి మనోజ్ కుమార్, కొత్తూరి స్వామి, నాగుల పరుశరాములు గౌడ్, గుర్రం రవి గౌడ్, కోడూరి శంకర్ గౌడ్, మొగిలి గౌడ్, గడ్డమీది గంగయ్య, కోలాపురం రమేష్, భోగ రాకేష్, కంచర్ల శ్రీనివాస్, ధూమాల నర్సయ్య, దుర్గయ్య, కొత్తూరు స్వామి. మల్లయ్య. నారాయణ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, ఆశయాలను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలి

–రాజకీయాల్లో కూడా ముందుకు సాగాలి

–మండల గౌడ సంఘం అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు,18)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, 375 వ జయంతి వేడుకలను మండల గౌడ సంఘం నాయకులతోపాటు పలువురు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.అనంతరం మండల గౌడ సంఘం అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్, మాట్లాడుతూ ఆనాటి పాలకుల అరాచకాలను అ ణిచి వేసేందుకు పుట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, అని అన్నారు .ఆయన ఏ ఒక్క కులం కోసం కాకుండా అందరి కోసం పాటు పడ్డారన్నారు. అన్ని వర్గాల వారు రాజ్యాధికారంలో భాగ స్వామ్యం కావాలని, ప్రజాస్వామిక స్ఫూర్తితో పోరాడడం గొప్ప విషయమని కొనియాడారు. బహుజనలందరూ వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాబోయే ఎన్నికల్లో సైతం సత్తా చాటాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగుల సాంబయ్య గౌడ్. బాలగోని గోపాల్ గౌడ్. కొండా కనకయ్య గౌడ్. బుర్ర గోపాల్ గౌడ్. మెరుపుల గంగాధర్ గౌడ్. నల్లగొండ వేణుగోపాల్ గౌడ్ ,బండారి మహేందర్ గౌడ్. పులి లక్ష్మణ్ గౌడ్. మెరుపుల అంజయ్య గౌడ్,ఎల్లయ్య గౌడ్. గడ్డం రాజుగౌడ్. బొంగాని దుర్గయ్య గౌడ్.బుర్ర శ్రీనివాస్ గౌడ్. బాలగోని ప్రశాంత్ గౌడ్. రాజు గౌడ్. రాహుల్ గౌడ్. బొజ్జ లచ్చయ్య. కన్నం సాగర్. పెగ్గర్ల శేఖర్. గంగిపల్లి ముని.పాల్గొన్నారు.

# హరీశ్ రావు సవాళ్లకు... దిగి వచ్చిన సర్కారు.

– కాళేశ్వరం ఎత్తిపోతలను ప్రారంభించిన నీటిపారుదల శాఖ అధికారులు

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఆగష్టు 18 (తెలంగాణ పత్రిక):




హరీష్ రావు సవాళ్లకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చిందనే చెప్పాలి. అన్నపూర్ణ, రంగనాయక సాగర్ రిజర్వాయర్లలోకి సోమవారం ఉదయం నీటి ఎత్తి పోతలను నీటి పారుదల శాఖ అధికారులు ప్రారంభించారు. గోదావరిలో ప్రవహించే వరద నీరు సముద్రంలో కలిసి పోతోందని, కాళేశ్వరం పంపులను ఆన్ చేసి రిజర్వాయర్లు నింపి తద్వారా చెరువులు కుంటలకు నీటిని విడుదల చేయాలని కోరుతూ వారం రోజుల క్రితం మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆదివారం సిద్ధిపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ కాళేశ్వరం పంపులను వెంటనే ఆన్ చేసి రిజర్వాయర్లను నింపడంతో పాటు... చెరువులు, కుంటల్లోకి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం కూలిందన్న కాంగ్రెస్ పార్టీ విష ప్రచారం నిజమేనని ప్రజలను నమ్మించడం కోసమే కాలేశ్వరం పంపులు రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆన్ చేయడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతు ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యమాయ్యాయని విరుచుకుపడ్డారు. వరద నీరంతా వృధాగా వెళు తున్నా సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కళ్ళకు గంతలు కట్టుకున్నట్టు చూస్తున్నారని విమర్శించారు. తాను రాజకీయాల కోసం ప్రభుత్వంపై విమర్శలు చేయడం లేదని.., రైతుల ప్రయోజనాల గూర్చి మాత్రమే మాట్లాడుతున్నట్లు హరీశ్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాళేశ్వరం పంపులను వెంటనే ఆన్ చేసి రిజర్వాయర్లను నింపి... తద్వారా చెరువులు, కుంటలను నింపకపోతే తామే లక్షలాదిమంది రైతులతో వెళ్లి పంపులను ఆన్ చేస్తామని సర్కార్ కు సవాల్ విసిరారు. హరీశ్ రావు వారం కిందట రాసిన లేఖ.. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంతో సర్కార్ లో కదలిక వచ్చింది. రైతుల కోసం మోటార్లు ఆన్ చేస్తామని హెచ్చరించారు. రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్లలోకి నీళ్లు విడుదల చేయకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని, గోదావరి నదిలో నీళ్లు సముద్రంలోకి వృధాగా వెళు తూ ఉంటే కాళేశ్వరం రిజర్వాయర్లను ఖాళీగా పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డికి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సవాళ్ళను విసరడం జరిగింది. వరుస హెచ్చరికలు, సవాళ్ళకు తలొగ్గిన ప్రభుత్వం అన్న పూర్ణ, రంగనాయక సాగర్ రిజర్వాయర్లలోకి సోమవారం ఉదయం నీటి పారుదల శాఖ అధికారులు నీటి ఎత్తిపోతలు ప్రారంభించారని బీఆర్ఎస్ నేతలు సంతోషం వ్యక్తం చేశారు. మొక్కుబడిగా కాకుండా రిజర్వాయర్లు పూర్తిగా నిండే వరకు నీటిని ఎత్తిపోయాలని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రభుత్వానికి సూచించారు. కాళేశ్వరం ప్రభుత్వం ప్రారంభించడంతో హరీశ్ రావుకు రైతాంగం కృతజ్ఞతలు తెలిపారు.

## మాకు అన్నం పెట్టే దిక్కు లేరు మమ్ముల ఆదుకోండి సారూ

–కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన వృద్ధ దంపతులు

–వృద్ధ తల్లిదండ్రులకు అన్నం పెట్టని కన్న వాళ్ళు

మోతె ,ఆగష్టు 18



సోమవారం కన్న తల్లిదండ్రులకు అన్నం పెట్ట నికొడుకులు కూతుర్ల పై జిల్లా కలెక్టర్ సి కు పిర్యాదు చేసిన అనంతరం బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని విభళ్ళా పురం గ్రామానికి చెందిన నిమ్మల లచ్చమ్మ వయస్సు 80 భర్త పెద లచ్చయ్య వయస్సు 90 లకు నలుగురు కుమారులు ఇద్దరు కూతుర్లు కు పెండ్లిలు చేయడం జరిగిందని నలుగురు కొడుకులకు ప్రతి ఒక్కరికి 6ఎకరాల వ్యవసాయ భూమి మూడు గుంటల ఇంటి స్థలం ఇవ్వటం జరిగిందని తెలిపారు గడిసిన 10 సంవత్సరాల నుండి మాకు ఎలాంటి భృతి కానీ బత్యం కానీ ఇవ్వడం లేదని రోగాలు వచ్చిన ఎవరు పట్టించు కోవడం లేదని వాపోతు తెలిపారు మాకు అన్నం పెట్టె నాధుడు కరువై నారాని లబదిబొ మంటూ చెప్పారు మాకు న్యాయం చేయాలని పలు మార్లు తహసీల్దార్ కు ఆర్డీఓ కు పిర్యాదు చేసిన నేటికీ పరిస్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇక నైన మాకు అన్నం పెట్టి మమ్ములను ఆకలితో అలమటించకుండా కాపాడాలని మాకు ఒక దారి చూపించి మమ్ములను ఆదుకోవాలని వేడుకుంటున్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రూపొందించినా ప్రతిఘటన పోరాట పందాను పూరోగ మింప చేద్దాం

**– సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్ర పార్టీ శ్రేణులకు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్న పిలుపు....**

**డోర్నకల్ ఆగస్టు 18(తెలంగాణ పత్రిక)**

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం, వరంగల్, జిల్లాల ఏరియా పరిధిలోని ముఖ్య కార్యకర్తల సదస్సు ఈ రోజున బయ్యారం మండల కేంద్రంలో కామ్రేడ్ బీ రాంసింగ్, కామ్రేడ్ ఎండి షరీఫుద్దీన్, గొగ్గేల పాపారావు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ముఖ్య వక్తగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ అశోకన్న పాల్గొని మాట్లాడుతూ.... కామ్రేడ్ చంద్రన్న పార్టీ నిర్మాణ సూత్రాలను ఉల్లంఘించి పార్టీ విచ్ఛిన్నకర చర్యలకు, వ్యక్తిగత నిర్ణయాలకు, విప్లవేతర పనులకు మారి, పార్టీ మనుగడకే ప్రమాదంగా మారాడు. పార్టీ కమిటీల ఫంక్షనింగ్ కు తగిన సమయం ఇవ్వలేని స్థితి ఏర్పడింది. అందుకే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడు అశోకన్న నాయకత్వంలో మూకుమ్మడిగా చంద్రన్న వర్గం కు రాజీనామా చేస్తున్నాము మేము సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గానే కొనసాగుతాం.. గత కొంతకాలంగా చంద్రన్న ఖమ్మం, వరంగల్, ఏరియా కమిటీ పరిధిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ కు, జిల్లా కార్యదర్శిలకు తెలియకుండా తిరుగుతూ పార్టీ విచ్ఛిన్నకర చర్యలకు పాల్పడుతూ ముఠా జనరల్ బాడీలు, ముఠా సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నాడు. పార్టీ నిర్మాణ సూత్రాలను పూర్తిగా చంద్రన్న ఉల్లంఘించాడు, పార్టీకి నేనే సుప్రీం, యావత్ పార్టీపై అథారిటీ నాదే అన్న విధంగా బహిరంగంగా తిరుగుతూ కమిటీలను, నాయకత్వాలను లెక్క చేయకపోవడం తన మాట వినని సభ్యులను పార్టీ కమిటీలనుండి సస్పెండ్ చేస్తూ వస్తున్నాడు. కంచే చేను మేసిన చందంగా కామ్రేడ్ పెద్ద చంద్రన్న వ్యవహార శైలి ఉంది. తనను విమర్శిస్తే కక్షపూరిత విధానాలకు పాల్పడుతూ పార్టీ మనుగడకే పెద్ద ప్రమాదకరంగా పెద్ద చంద్రన్న మారాడు. కనురెప్ప కంటి పాపను కాటేసిన చందంగా పెద్ద చంద్రన్న మారిపోవడంతో పార్టీ నాయకత్వం పార్టీ శ్రేణులు గ్రహించి చంద్రన్నను నిలవేయడం జరిగింది. అయినా చంద్రన్నలో ఎలాంటి మార్పు రాకపోవడంలో చంద్ర పుల్లారెడ్డి రూపొందించినా ప్రతిఘటన పోరాట పందాను పురోగమింప చేద్దాం అనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నాం. కామ్రేడ్ చంద్రన్న నిజమైన కార్యకర్తలను, నాయకులను వదిలేసి తన స్వలాభాల కోసం పార్టీకి నష్టం చేసిన వ్యక్తులతో స్నేహం చేస్తున్నాడు. కందగట్ల సురేందర్ ( కొత్తగూడెం) నైతికంగా దిగజారి పోయిన వ్యక్తిగా, పది పార్టీలు మారి వచ్చిన వ్యక్తిగా, పార్టీ పేరుతో ఆర్థిక వసుళ్ళ రాయుడుగా మారిన వ్యక్తిని పెద్ద చంద్రన్న సపోర్టు చేయడం ప్రోత్సహించడం, పార్టీ, ప్రజా సంఘాలలో కందగట్ల సురేందర్ కు ప్రమోషన్లు



ఇవ్వడం సరైనది కాదని విమర్శిస్తే విమర్శించిన వాళ్లపై కక్షపూరితంగా పెద్ద చంద్రన్న వ్యవహరించడం, ఇలాంటి వ్యక్తులను ఖమ్మం, వరంగల్, ఏరియాలోను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోను ఉండటం మూలంగా పెద్ద చంద్రన్న కార్యకర్తలు, నాయకులు దూరమవుతున్నారు. పెద్ద చంద్రన్నకు భజన చేసే వాళ్లను, పెద్ద చంద్రన్న పొగిడే వాళ్లను ఆకాశానికి ఎత్తుతాడు, కష్టపడే కార్యకర్తలను, నాయకులను దూరం పెడతాడు. కామ్రేడ్ అశోక్ కు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యులుగా, కేంద్ర కమిటీ సెంటర్ సభ్యుడుగా ఖమ్మం, వరంగల్ ఏరియా కమిటీ కార్యదర్శిగా పార్టీ మహాసభలలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కామ్రేడ్ అశోక్ కు 40 సంవత్సరాలు ఖమ్మం వరంగల్ ఏరియాలో రహస్యంగా దళంలో కొనసాగారు. ఒక ఆదివాసి నిరుపేద కుటుంబంలో జన్మించి అంచెలంచలుగా పార్టీలో ఎదిగి కామ్రేడ్ అశోక్ కు అన్ని వర్గాల ప్రజల హృదయాలు పొందిన వ్యక్తిగా నిలిచారు. పార్టీ అభివృద్ధి కోసం అహో రాత్రులు కష్టపడ్డారు. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి సైనికుడిగా కామ్రేడ్ అశోక్ పనిచేశారు. ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడంలో కామ్రేడ్ అశోక్ కు తోడ్పడ్డారు. ఖమ్మం వరంగల్ ఉద్యమ నిర్మాణం నిలబెట్టడంలో అశోక్ కృషి మరవలేనిది. కామ్రేడ్ అశోక్ లాంటి నాయకుడిని చంద్రన్న తన స్వలాభాల కోసం దూరం చేయడం అంటే చంద్రన్న పార్టీకి తీరని లోటుగా పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. తెలంగాణలో కామ్రేడ్ అశోక్ కుని చూసే పార్టీ శ్రేణులు పార్టీ తరపున నిలబడ్డారు తప్ప చంద్రన్నని చూసి కాదు. చంద్రన్న ఎవరో ఈ ప్రాంత ప్రజలకు పూర్తిగా తెలియదు. కామ్రేడ్ అశోకన్న ఆదివాసీలు, పేద ప్రజల తరపున 40 సంవత్సరాలపాటు రహస్య జీవితం గడిపారు. కనుకనే కామ్రేడ్ అశోకన్న వైపునే కార్యకర్తలు నాయకులు నిలబడ్డారు. పెద్ద చంద్రన్న ప్రతిఘటన పోరాట నిర్మాణంకు తన కృషి కంటే విప్లవేతర పనులకే ఎక్కువ సమయం కేటాయిస్తాడు. చంద్రన్న వర్గం పేరుతో విస్తారంగా ప్రచారం కావాలని తను కోరుకుంటాడు. అంటే వ్యక్తి పూజకు చంద్రన్న ప్రియారిటి ఇస్తాడు. కామ్రేడ్ పెద్ద చంద్రన్నకు విప్లవ సంస్థల ఐక్యత విషయంలో చిత్తశుద్ధి లేదు., భారతదేశంలో ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న విప్లవ కారుల మధ్య ఐక్యత అవసరం. గత ఆరు సంవత్సరాలుగా 4 విప్లవ సంస్థల మధ్యన ఐక్యత చర్చలు కొనసాగుతున్నాయి కామ్రేడ్ ముక్తార్ పాషా బ్రతికి ఉన్న కాలం నుండి తన చొరవతో విప్లవకారుల ఐక్యత చర్చలు కొనసాగాయి అనేక విషయాలు ఐక్యత చర్చల విషయంలో ఎందుకు వచ్చాయి అయినా అన్నిటిని పక్కనపెట్టి ప్రజల సమస్యల పరిష్కారం కోసం, రాజ్యం విప్లవ కారులపై కొనసాగిస్తున్న హింసను ఎదుర్కోవడం కోసం ఈ దేశంలో నూతన సమ సమాజం రావడం కోసం విప్లవకారుల మధ్యన ఐక్యత అవసరం అనే అంశంపై ఐక్యత చర్చలు జరుగుతున్నాయి. కానీ ఈ ఐక్యత చర్చలు సజావుగా సాగకుండా, ముందుకు వెళ్లకుండా అవసరం లేని విషయాలను కామ్రేడ్ చంద్రన్న ముందుకు తీసుకొచ్చి విప్లవ కారుల ఐక్యత చర్చలు విఫలం చెందే విధంగా, అనేక ఆటంకాలు కలిగిస్తూ వస్తున్నాడు. కామ్రేడ్ చంద్రన్న విప్లవ సంస్థల మధ్య ఐక్యత విషయంలో వ్యవహరిస్తున్న తీరును గమనిస్తే తనకు ఏమాత్రం కూడా చిత్తశుద్ధి లేదు అనేది ప్రజలకు అర్థమవుతుంది. విప్లవ సంస్థల మధ్య ఐక్యత చర్చల విషయంలో పార్టీని, ప్రజలను మభ్యపెట్టుకుంటూ, మోసం చేయకుంటూ కామ్రేడ్ చంద్రన్న వస్తున్నాడు.

**విప్లవ సంస్థల ఐక్యతకు మేము అనుకూలం**

ప్రస్తుతం దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మరియు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై విప్లవ సంస్థలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉంది. కనుక విప్లవ సంస్థలు ఒక తాటిపై వచ్చి ఐక్యమై ప్రభుత్వం కొనసాగిస్తున్న రాజ్యంసకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆ వైపుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా తన వంతు కృషి చేస్తుందని కామ్రేడ్ అశోకన్న ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బానోతు ఊక్లా, ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పోలూరి శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా నాయకులు కామ్రేడ్ %వాఖ% మదార్, కామ్రేడ్ %=వీ% కోటమ్మ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు గొగ్గేల పాపారావు లు మాట్లాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజా సంఘాల, రాష్ట్ర, జిల్లా, మండలాల నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, కనుమంత రెడ్డి, భాస్కర్ రెడ్డి, పూనెం చిన్న లింగయ్య, కొందుమూరి వెంకన్న, వంగూరు వెంకన్న, నర్సిరెడ్డి, జిన్న కవిత, జవాజి బాలయ్య, జార్పుల రాంసింగ్, సుంకర బుజ్జయ్య, నారాయణ , శివనాయకు, జ్యోతి, ప్రశాంతి, శ్రీదేవి, రామచంద్రు, గణేష్, రాజేష్, పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, అరుణోదయ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుకు పోటెత్తిన వరద

**–నిండుకుండలా మారడంతో 34 గేట్లు ఎత్తి ఎత్తి నీటి విడుదల**

**నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 18, (తెలంగాణ పత్రిక)**

ఉత్తర తెలంగాణ వరప్రదాయిని శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తుతోంది.. 1,25,400 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ప్రాజెక్టుకు వస్తోంది.. 34 గేట్లు ఎత్తి గోదావరిలోకి 1,51,867 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.. పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులు 80.5 టీఎంసీల సామర్థ్యం కాగా ప్రస్తుతం 1089.2 అడుగులు అంటే ఇప్పుడు 74.129 టీఎంసీలకు చేరుకుంది.. ఇటు వరద గేట్ల తో పాటు ఎస్కేప్ గేట్ల ద్వారా 3300 క్యూసెక్కుల నీటిని కాకతీయ కెనాల్ ద్వారా 4700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా గోదావరి బేసిన్ లో వరుస వర్షాలతో వరద పెరిగింది.. ప్రాజెక్టు నీటి మట్టం గరిష్ట స్థాయికి చేరుకోవడంతో నీటి విడుదల ప్రారంభించారు.. ఉదయం తొలుత 9



వరద గేట్లు ఎత్తి 25,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రవాహం పెరగడంతో తరవాత 16 గేట్ల ద్వారా 50,000 క్యూసెక్కుల నీటిని నదిలోకి వదిలారు.. సాయంత్రానికి 34 గేట్ల కు పెంచారు.. ప్రస్తుతానికి వరద భారీగా వస్తుంది.. లక్షా 25 వేల క్యూసెక్కుల మేర ఇన్ ఫ్లో కనిపిస్తోంది.. దీంతో ఒక్కసారిగా ప్రాజెక్టు నీటి మట్టం కూడా గణనీయంగా పెరిగింది.. గత కొన్నాళ్లుగా వర్షాలు లేక ప్రాజెక్టు వెల వెల బోయింది.. ఇప్పుడు 10 రోజుల్లోనే ప్రాజెక్టులో భారీగా నీటి నిల్వ పెరగడంతో ఉత్తర తెలంగాణలోని అన్నదాతల్లో ఆనందం వ్యక్తం అవుతోంది..



శ్రీరామ్ రాం సాగర్ ప్రాజెక్టు కింద ఉమ్మడి నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లాల్లో తొమ్మిది లక్షల ఎకరాలకు పైగా పంటలు సాగవుతాయి.. ప్రాజెక్టుకు వాస్తవానికి ఆగస్టు సెప్టెంబర్ లలోనే వరదలు భారీగా వస్తాయి.. ఆనవాయితీగా ఈసారి కూడా ఇప్పుడు అల్పపీడనం పుణ్యమాని ఆగస్టు రెండో వారంలో ప్రాజెక్టు నిండుకుండలా మారింది... అన్నదాతల్లో ఆశలు నింపింది..

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**–చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పెంట్లం గౌడ సంఘం**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 18 తెలంగాణ పత్రిక**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. 375వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జెండా ఎగరవేశారు అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మొగలాయులపై పోరాడిన యోధులు ... మొగలయుల కాలంలో నిమ్న కులంలో పుట్టి గోల్కొండ కోటకు రాజు అయిన ఘనత మొట్టమొదట వారికే దక్కింది అని



అన్నారు. ఛత్రపతి శివాజీ లాగా మన తెలంగాణలో మొగలాయులకు ఎదురు తిరిగిన వీరుడు పాపన్న గౌడ్ ఐనప్పటికీ చరిత్రలో వారికి అంతటి గుర్తింపు రాకపోవడం బాధాకరం అని అన్నారు.ఆ మహనీయుని ఘనతను భావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిది అని అన్నారు.అలాంటి మహా వీరుడి జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించడం చాలా గర్వంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో మాందాస్ ఎల్లయ్య, భూపతి నరసింహారావు, భూపతి శ్రీను, చెవుగొని సత్యనారాయణ, భూపతి సత్యం, రాచకొండ శ్రీను, బొమ్మగోని ఎల్లయ్య, రాచకొండ పిచ్చయ్య, నర్సింగ్ సుధాకర్, రాచకొండ శ్రీనివాస్, నర్సింగ్ కృష్ణ, రాచకొండ వెంకటేశ్వరరావు, రాచకొండ గోవర్ధన్, గుండు రాములు, తుమ్మల లక్ష్మయ్య, చెనుగొని బిచ్చమయ్య, తుమ్మల నాగేశ్వరావు, ఈదూరి మధుసూదన్ రావు, కంచు రామకృష్ణ, మడివి నాగేంద్రబాబు, చిన్నం మల్లేష్, మాందాసు గోపి, యంగలి సైదులు, చేనుగొని ఎల్లయ్య, ఈదూరి దేవి బాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చార్జింగ్ బైకుల కొనుగోళ్లు

**ఇల్లంతకుంట ఆగస్టు 18 తెలంగాణ పత్రిక**



ఇల్లంతకుంట మండలంలో ఎక్కువ మంది చార్జింగ్ బైకుల కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారు. చార్జింగ్ బైకుల రేట్లు తక్కువ ఉండడం వల్లన చిరు వ్యాపారులు, రైతులు కొనడానికి ఇష్టపడుతున్నారు. పెట్రోల్ ధరలు అదేవిధంగా ఇతర బైకు ధరలు లక్ష పైన ఉండడంతో చార్జింగ్ బైకులు తక్కువ ధరకు రావడంతో చార్జింగ్ బైక్ లు కొనడానికి ఇష్టపడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చార్జింగ్ బైకులపై సబ్సిడీ ఇవ్వాలని. చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయాలని సంబంధించిన వస్తువులు అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

# మానవత్వం చాటుకున్న రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నరసయ్య

**–బాధిత కుటుంబానికి 2000 రూపాయల ఆర్థిక సహాయం..**



**వీణవంక ప్రతినిధి, ఆగస్టు 18( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పూరెళ్ళ రమ అనారోగ్యం తో మరణించగా, విషయం తెలిసిన వెంటనే రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటాహుటిన వెళ్లి మృతిపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం నిమిత్తం మృతురాలి కుమారులు వెంకటేష్,సాగర్ లకు 2000 రూపాయలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంలో మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య వెంట గట్టు సమ్మయ్య,గట్టు కుమార్, ఉయ్యాలరాజు,కాటుకొజ్వల సంపత్, ఎల్బాక సతీష్, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# సర్దార్ పాపన్న గౌడ్ 375 వజయంతి వేడుకల్లో పాల్గొన్న జంపన ప్రతాప్



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్18తెలంగాణ పత్రిక :**

మొగల్ చక్రవర్తుల నిరంకుశ పాలన. జామిందారులు,జాగిర్ దారులు, భూస్వాములు,దేశముఖ్ ల దోపిడీని ఎదిరించి అణగారిన వర్గల హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ అన్ని బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పేర్కొన్నారు.న్యూ బోయిన్ పల్లి జయనగర్ చౌరస్తాలో బోయినపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వజయంతి కార్యక్రమంలో జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి అయన చేసిన సేవలు గుర్తు చేసారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ సబ్బండవర్గల మీద జరుగుతున్న దౌర్జన్యాలకు ఎదురోడ్డి గేరిల్లా సైన్యం ఏర్పాటు చేసి మొగలుల సామ్రాజ్యం దండేత్తి గోల్కొండ కోట ను ముట్టడించిన ధీరుడు అన్ని అన్నారు.ఆయన పోరాట పటిమను,ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని జంపన ప్రతాప్ అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు, బండి శ్రీనివాస్,సాయిబాబా యాదవ్,కరణ్ సింగ్,యాదగిరి యాదవ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు..

# ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

**–బోథ్ సీఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐ శ్రీ సాయి**

**తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ –ఆగష్టు 18 :-**




ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లో ఉద్యోగాల పేరుతో పలువురుని మోసం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్ఐ శ్రీ సాయి తో కలిసి నిందితుడి వివరాలు సోమవారం వెల్లడించారు. బోథ్ మండలంలోని సంపత్ నాయక్ తండా, టివిటి, పార్డి (బి) గ్రామాల్లోని యువకులను ఉద్యోగాల పేరుతో నమ్మించి రాథోడ్ సంజువ్ దగ్గర నుండి 1,50,000 వేలు, రాథోడ్ బాపురావు నుండి 1,20,000 వేలు, మచ్చేందర్, జంగు, గణేష్, బాలు, అను నలుగురు వ్యక్తుల నుంచి 70 వేలు తీసుకున్నాడు. ఇలా మొత్తం కలిపి 5,50,000 వేలు తీసుకొని వీరిని మోసం చేశాడన్నాడు. వీరంతా కలిసి మావిడాల సతీష్ పైన ఫిర్యాదు చేయడంతో బోథ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశామన్నారు. మావిడాల సతీష్ ను సోమవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి



రాయికల్ ఆగష్టు 18(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో సోమవారం రోజున గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి 375వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు మరి పెల్లి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ. తెలంగాణ వీరత్వానికి, బహుజన రాజ్య స్థాపనకు, సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వీరుడు, ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా అన్ని వర్గాలను పాపన్న గౌడ్ ఏకం చేశారని అన్నారు. అనంతరం అందరికీ స్వీట్లు అందజేశారు.. ఈ కార్యక్రమంలో మండల గౌడ అధ్యక్షులు ఉత్కం సాయ గౌడ్,నాయకులు సామాల్ల వేణు,కాటిపెల్లి గంగారెడ్డి, కొమ్ముల ఆదిరెడ్డి, కొప్పెల మహిపతి రెడ్డి, కాదర్ల చంద్రశేఖర్, కొల్లూరి వేణు, కోడిపెల్లిస్వామి రెడ్డి, గౌడ సీనియర్ నాయకులు, కోశాధికారి అనుపురం రమేష్ గౌడ్, గౌడ సంఘ సభ్యులు, కౌండిన్య యూత్ కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జయంతి వేడుకలు



చిన్న శంకరంపేట . ఆగస్ట్.17 (తెలంగాణ పత్రిక)

చిన్నశంకరంపేట మండల పరిధిలోని సూరారం గ్రామంలో సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుడి వద్ద నిర్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి 375 వ జయంతి జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు భూమిగారి దుర్గా గౌడ్, మాట్లాడుతూ. ఆనాటి పాలకుల అరాచకాలను అనిచివేసేందుకు పుట్టిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన ఏ ఒక్క కులం కోసం కాకుండా అందరి కోసం పాటుపడ్డాడు అన్నారు . ఈ కార్యక్రమంలో శంబుని రాజ్ కుమార్.మాజీ సర్పంచ్ నీరజ పవన్ గౌడ్, గ్రామపంచాయతీ సెక్రటరీ నాంపల్లి ,కిషన్ గౌడ్, సిద్ధా గౌడ్ ,కృష్ణ గౌడ్, నరసింహులు గౌడ్, ముత్యాల గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విలేకరుల కష్టాన్ని గుర్తించండి

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 18(తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ ఆవేదన తెలంగాణ రాష్ట్రంలో వేలాది విలేకరులు జీతాన్ని ఆశించకుండా జీవితాలను పడంగా పెట్టి అన్యాయాన్ని ప్రశ్నించే గొంతుగా రాతతో సమాధానం చెబుతూ రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేస్తూ మంచి చెడ్డ ప్రజల వరకు చేరవేస్తూ ఎల్లప్పుడు ప్రజాసేవ చేస్తున్న జర్నలిస్టులకు గుర్తించండి ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం విలేకరులకు ఇంటి నిర్మాణ స్థలాలను కేటాయించాలి మరియు జర్నలిస్టుల పిల్లలకు విద్య వైద్యరంగంలో 50% రాయితీ కల్పించాలి అలాగే అక్కడక్కడ విలేకరులపై దాడులు జరుగుతున్నాయి కాబట్టి చట్టపరమైన రక్షణ కల్పించాలి జహీరాబాద్ నియోజకవర్గం గత ప్రభుత్వం విలేకరులకు డబల్ బెడ్ రూమ్ మంజూరు చేస్తామని చెప్పింది అలాగే ఈ ప్రభుత్వం కూడా డబల్ బెడ్ రూములు కేటాయించాలి జహీరాబాద్ లో 60 డబల్ బెడ్ రూమ్ లో ఉన్నాయని విలేకరుల కేటాయించాలని ఇళ్ల స్థలాలు తప్పకుండా కేటాయించాలని ప్రభుత్వాన్ని మరియు అధికారులను విజ్ఞప్తి చేశారు.

## మార్వాడి గో బ్యాక్ నినాదాన్ని సామాజిక ఉద్యమకారుడు గుడికందుల రమేశ్ తీవ్రంగా ఖండించారు.

మందమర్రి టౌన్ ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక)



మందమర్రిలో ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.. దేశ పౌరులందరికీ ఏ ప్రాతంలోనైన వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. గో బ్యాక్ నినాదం వెనుక ఎదో కుట్ర ఉంటుదని, కాబట్టి ప్రజలు, యువకులు, విద్యార్థులు భాగస్వాములై నష్టపోవద్దని సూచించారు. తెలుగాణ ప్రాంతం గంగా, య మున, తెహజీబ్ కు ప్రతీక అన్నారు. ఇక్కడ కులం, మతం, ప్రాంతం అనే వైరుధ్యాలు, వైషమ్యాలు లేవన్నారు. ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకొని ఆదిరించిన గొప్ప సరస్కతి, చరిత్ర కలిగిన నేల తెలంగాణ అన్నారు.

# అర్హులైన లబ్ధిదారులందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 18(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ మండలం శేఖపూర్ గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం అర్హులందరికీ రేషన్ కార్డులు పంపిణీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానానికి లోబడి నిలబెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. బలహీన వర్గాలకు ఏ స్కీమ్ వచ్చిన దానికి బేస్ రేషన్ కార్డు అవసరం ఉంటుందని ఇందిరమ్మ ఇండ్లు గాని గృహానికి ఉచిత కరెంటు గాని రాజీవ్ యువ శక్తి గాని సబ్సిడీ గ్యాస్ గాని ప్రతి ఒక్క దానికి అర్హులు తెల్ల రేషన్ కార్డు దారులే అని అన్నారు గత ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి ఒక్క రేషన్ కార్డు కూడా బీదలకు ఇవ్వలేదన్నారు. రేషన్ కార్డుదారులందరికీ ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం అందిస్తుందన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఇచ్చిన దొడ్డు బియ్యం తినేవారు కాదని అమ్ముకునేవారని అలా రీసైకిల్ అయి అదే



బియ్యం మళ్లీమళ్లీ వచ్చి పోయేదని కానీ ఇప్పుడు సన్న బియ్యం ప్రతి ఒక్క లబ్ధిదారుడు దాన్ని తింటున్నారని అన్నారు. ప్రజలకు అవసరమయ్యే బియ్యాన్ని పండించేందుకు రైతులకు క్వింటాలకు 500 బోనస్ ఇస్తున్నందున రైతులు కూడా చాలా సంతోషంగా ఉన్నారన్నారు మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం 200 యూనిట్ల వరకు పేదలకు కరెంట్ రైతులకు రుణమాఫీ అదేవిధంగా సంవత్సరానికి ఎకరాకు 12 వేల రూపాయలు రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం ఇస్తుందన్నారు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు రైతులకు వ్యవసాయానికి ఉచిత కరెంటును ఇచ్చిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారు బీదవాళ్ల ఇండ్లకు 200 యూనిట్ల ఉచిత కరెంటును ఇస్తుందన్నారు ఇంకా మూడున్నర సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని మిగతా సంక్షేమ పథకాలన్నీ కూడా ఇట్టి కాలంలో పూర్తి చేస్తుందని అన్నారు రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు కార్యక్రమంలో మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ అక్బర్ హుస్సేన్ సి డి సి డైరెక్టర్ జి మల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ఇమాం పటేల్ మాజీ ఎంపిటిసి ఎస్ నరసింహులు మాజీ సర్పంచ్ ప్రతినిధి చెన్నారెడ్డి పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ నాయకులు చేస్మోదిన్ ఆరిఫుద్దీన్ షేక్ అలీ కుర్షిద్ బయ్ నారాయణ గౌడ్ సైపుద్దీన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# మా ఇల్ల పట్టాలు ఇప్పించండి పైడిగుమ్మల్ గ్రామస్థులు ఆవేదన

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 18(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ నియోజకవర్గం పైడిగుమ్మల్ గ్రామం లో సంచలనం రేపుతున్న వ్యవహారం ఆ గ్రామస్థులు–ముపై ఏళ్ల నుండి పట్ట సర్టిఫికెట్ తన వద్దే పెట్టుకున్న మాజీ సర్పంచ్ -ఎవరైనా ఏదైనా చేసుకోండి అంటున్న వైనంతన సన్నీ హిత వర్గాలకు ఇళ్ల ఖాళీ స్థలాలు కేటాయించి స్థానిక సంస్థ ఎన్నీకలో ఓటు బ్యాంకు పెంచుకునే వైనం మాట్లాడుతూ అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన ఇల్ల స్థలాలు పట్టా పేపర్ స్ మాజీ సర్పంచ్ వద్దే ఉంచుకొని తన ఇష్ట రాజ్యాంగ వ్యాహరిస్తున్నారు గ్రామానికి సంభందించిన కాటిలో స్థలం సర్వే నెంబర్ 5,6,7 గల మొత్తం 2.11గుంటల ప్రభుత్వం భూమి అప్పటి ప్రభుత్వం (కాంగ్రెస్ )30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించింది. అయితే అప్పుడున్న సర్పంచ్ మా గ్రామ సర్పంచ్ చే కదా అని నమ్మి తమ సర్టిఫికెట్ స్ ఖాళీ స్థలాలు మ్యాప్



అప్పగించారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు మంజురు అవ్వడం తో తమ సర్టిఫికెట్ ఇల్ల స్థలాలు కేటాయించాలని అప్పటి గ్రామ సర్పంచ్ బి.మొల్లయ్య అడుగగా వారు వారి అనుచరులకు ఆ స్థలాలను కేటాయించి స్థానిక సంస్థ ఎన్నికల్లో ఓటు బ్యాంకు పెంచుకొనే ఆలోచన తో నిజమైన లబ్బిదారుల కు బెదిరింపుల కు పాల్పడుతున్నాడు గడిచిన సంవత్సరం కిందట ఇంటి స్థలం కలిగిన లబ్ధిదారులు వద్ద రూపాయలు 1000 చొప్పున ఒక్కరి వద్ద వసూలు చేసి, మీ స్థలాలను మీకు పంచుతాను అని వారికి తో చెప్పి డబ్బులు వసూలు చేసాడు ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు మంజురు అవ్వడం తో ఇల్ల స్థలం కలిగిన మాజీ సర్పంచ్ ను అడుగగా నేను పంచను అని అంటున్నాడు దీనిని దృష్టిలో పెట్టుకొని వెంటనే గ్రామ పెద్దలు యువకులు సంబంధిత మండల అధికారికి వినతి పత్రం అందజేసి,ఎవరూ స్థలాలను వారికి కేటాయించాలని కోరరు తహసీల్దార్ స్పందించి వెంటనే ఆ స్థలాల పై ఎన్కెవ్వరి చేయించి నిజమైన అర్హులకు కేటాయిస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో పైడిగుమ్మల్ మాజీ ఎంపీటీసీ జ్ఞనరత్నం , అంబెద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చీమల.ప్రశాంత్, తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం గ్రామ కార్యదర్శి కాడి కరుణాకర్ గ్రామ యువకులు ప్రేమ సంపత్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మోహన్ చీమల ప్రేమ్ కుమార్ రమేష్ అనిల్ నాగేష్ దానమ్మ అంతమ్మ రుతమ్మ తదితరులు పాల్గొన్నారు

# భద్రత లేని హెచ్.పీ గ్యాస్ పాయింట్

-ప్రమాదాల నివారణ బాధ్యత లేని కంపెనీ
-కనీస సౌకర్యాలను చూపని ఏజెన్సీ
-యూనిఫామ్ సైతం ధరించని కంపెనీ సిబ్బంది
-సఖి పాయింట్ తో సక్కపెట్టుకుంటున్న దళారి వ్యవస్థ

అశ్వరావుపేట ఆగస్టు 18 తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని హెచ్.పీ గ్యాస్ కస్టమర్లకు భద్రత లేదని తెలుస్తుంది. గ్యాస్ బండ వల్ల ప్రమాదాలు సంభవిస్తే స్పందించే నాధుడు లేని పరిస్థితి కనిపిస్తుంది. కనీస సౌకర్యాలను సైతం ఏజెన్సీ పట్టణంలో ఏర్పాట్లు చేయకపోగా కొందరు దళారు వ్యవస్థగా ఏర్పడి సఖీ పాయింట్ తో పక్క పెట్టుకునే పనిలో పడ్డారు. హెచ్.పీ గ్యాస్ సిబ్బందికి తమ కంపెనీ సంబంధించిన డెలివరీ బాయ్స్ అంటూ గుర్తించే విధానం కూడా లేకుండా పోతుంది. ప్రజల వద్ద నుండి నిలువు దోపిడీ మాత్రం తప్పడం లేదు. దీనికి కారణం పట్టణానికి చెందిన కొందరు బడా బాబులు సారపాక లోని ఏజెన్సీ తో ఒప్పందాన్ని కుదుర్చుకొని ఎటువంటి భద్రతా లేకుండా గ్యాస్ బండలు సరఫరా చేస్తూ అధిక మొత్తంలో పేదోడు నడ్డి విరుస్తున్నారని తేటతెల్లమవుతుంది కంపెనీ నిబంధనలను సైతం తుంగలో తొక్కి అధిక మొత్తంలో దొండుకున్నందుకు సిద్ధపడటం కస్టమర్లకు శాపంగా మారింది ఇటువంటి విధానాన్ని కొందరు ఖాతాదారులు వేరే కంపెనీ వైపు మగ్గుచూపుతున్నారంటే హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ ఏమాత్రంలో దండుకుంటున్నారో వారు విధానాన్ని చూస్తేనే అర్థమవుతుంది. ఇదిలా ఉండగా కంపెనీ డిస్ట్రిబ్యూటర్ కు అశ్వారావుపేట సుమారు 70 కిలోమీటర్లు ఉండటం స్థానికంగా ప్రమాదం సంభవిస్తే కనీసం స్పందించే పరిస్థితి కూడా ఉండదని అంతేకాకుండా సారపాక నుండి పేట రావటానికి గంటల తరబడితోందని స్థానికంగా ఉన్న కొందరు దళారులు మాత్రం మాకెందుకులే! మేము ఏజెన్సీ తీసుకోలేదులే! మాకు పనేంటి అంటూ చేతులు దులుపుకునే పరిస్థితి కనిపిస్తుంది దీనికి కారణం అశ్వారావుపేట పట్టణంలోని దళారులు ఏజెన్సీ భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టడమే ప్రధానంసంగా మారింది. దీంతో కంపెనీ సైతం కస్టమర్ల భద్రత పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదని గ్యాస్ బండ లీకేజీ లో వంటి నివారణ సైతం పట్టించుకునే నాథుడు లేకుండా పోతున్నాడని




కస్ట్యూమర్లు వాదన! ఇది ఎలా ఉండగా గ్యాస్ కంపెనీ ఆన్లైన్ లో కేవలం 892 చెల్లించే విధంగా ఏజెన్సీ పనిచేస్తుంది. అదే కంపెనీ ఒక సిలిండర్ కు డెలివరీ బాయ్ కి 30 రూపాయలు చెల్లించటం తో పాటు 20 కిలోమీటర్ల వరకు ఉచితంగానే రవాణా కల్పిస్తూ భద్రతను కూడా కల్పిస్తుంది. కానీ అశ్వారావుపేటలో దళారి వ్యవస్థ మాత్రం వీటితోపాటు ఘనంగా వడ్డిస్తూ వసూళ్లకు పాల్పడుతూ భద్రతను గాలికి వదిలేస్తున్నారు. ఉన్నత స్థాయి అధికారులు స్పందించి హెచ్.పీ గ్యాస్ సిబ్బంది గుర్తింపు మరియు కస్ట్యూమర్లకు భద్రతను కల్పించే విధంగా ప్రభుత్వ శాఖ సైతం పనిచేయాలని దళారి వ్యవస్థను నిర్మూలించే విధంగా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని అశ్వారావుపేట పట్టణం వాసులు కోరుకుంటున్నారు

## గోదావరిలో మునిగిన ఉమా మహేశ్వలాయం

-ఉమ్మెడ వద్ద పెరిగిన ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్

నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 18, (తెలంగాణ పత్రిక)



నిజామాబాద్ జిల్లాలో వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు నందిపేట్ మండలంలోని ఉమ్మెడ గ్రామ శివారులో ఉన్న ఉమామహేశ్వర ఆలయం నీట మునిగింది.. గోదావరి ఉధృతి కారణంగా శివాలయం గంగమ్మ ఒడిలోకి వెళ్లి పోయింది. ఎస్సారెస్పీలోకి భారీగా నీరు చేరడంతో ఉమ్మెడ బ్రిడ్జి వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో ఉమ్మెడ బ్రిడ్జి వద్ద గోదావరి నది ఒడ్డున ఉన్న ప్రముఖ ఉమా మహేశ్వర ఆలయం మునిగింది. గోపురాలు మాత్రమే కనిపిస్తున్నాయి.. తిరిగి మళ్ళీ నీళ్ళు తగ్గాక పవిత్రమైన శివరాత్రి రోజున ఆలయం భక్తులకు దర్శనమిస్తుంది. ఈ ఆలయం ప్రత్యేకత చాలా అద్భుతం వర్షాకాలం నీట మునిగి తిరిగి శివరాత్రి రోజు దర్శనమివ్వడం జరుగుతుంది. ఎంతో వైభవంగా శివరాత్రి రోజున గ్రామస్థులు శివుని కళ్యాణం జరుపుతారు. చుట్టూ పక్కల గ్రామాలు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వాసులు కూడా వచ్చి దర్శనం చేసుకుంటారు..

## వర్షానికి కూలిన ఇండ్లను పరిశీలిస్తున్న తహసిల్దార్ ఎంపీడీవో



చిన్నశంకరంపేట. ఆగస్టు.18 (తెలంగాణ పత్రిక )

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో చెరువులో కుంటలు నిండాయి.సోమవారం మండలంలోని స్పెషల్ ఆఫీసర్ వెంకటయ్య ఎంపీడీవో దామోదర్ గ్రామపంచాయతీ సెక్రటరీలతో చెరువుల వద్దకు వెళ్లి పరిశీలించారు వర్షపు నీటితో చెరువులు కుంటలు నిండి నిండుకుండలా మారాయి. దీంతో చెరువులో నీరు అలుగులు పారుతున్నాయి. సూరారం ధర్పల్లి, జంగారాయి గ్రామంలో పర్యటించారు. గ్రామాలలో వర్షానికి కూలిన ఇండ్లను తాసిల్దార్ మాలతి, ఎంపీడీవో దామోదర్, ఈవో ప్రదీప్, నాంచారి తో పాటు తదితరులున్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## శ్రీ సర్దార్, సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవం పురస్కరించుకొని నూతన విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ /టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆవిష్కరించారు

సంగారెడ్డి జిల్లా ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..





తెలంగాణలో సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి, దామోదర రాజనర్సింహ.అనంతరం విగ్రహానికి పూలమాల వేసి జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సర్దార్ పాపన్న గారి పోరాటాలు, త్యాగాలు, వెనుకబడిన వర్గాల గౌరవాన్ని కాపాడటమే కాకుండా సామాజిక మానవత్వానికి మార్గదర్శకుడు అయ్యాడని అన్నారు. గౌరవాన్ని కాపాడటమే కాకుండా రాష్ట్రస్థాయి వేడుకలకు జరపడం గర్వకారణం అని పేర్కొన్నారు. అన్యాయాన్ని ఎదిరించి ఎందుకు సర్వాయి పాపన్న గౌడ్ కనబరిచిన పోరాట తెగువ ఎంతో ప్రశంసనీయమైందని కొనియాడారు పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో అక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు అనంతరం నిర్వహించిన వేడుకల్లో వక్తలు మాట్లాడారు. ఆ రోజుల్లో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న ఓ సాధారణ వ్యక్తులకు వృత్తిపై పాపన్న విధించడానికి వ్యతిరేకిస్తూ అసమాన ధైర్య సహోదరులతో పోరాటం చేయడం ప్రతి ఒక్కరి ఆదర్శనీయమని సర్వే పాపన్న తెగువను కొనియాడారు. నాటి మొగల్ రాజుల దౌర్జన్యాలను ఎండగడుతూ వేలాది మందితో సైన్యాన్ని సమీకరించుకుని పనుల వ్యవస్థలేని గొప్ప పరిపాలనను పాపన్న గౌడ్ అందించారని కొనియాడారు. గోల్కొండ కోటను సైతం పాలించడం సర్వాయి పాపన్న ధైర్య సాహసాలను చాటుతుందన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ మార్గదర్శకత్వం ఎంతో అనుచరణమని అన్నారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, తెలంగాణ ఐ ఐ సి చైర్ పర్సన్నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, గౌడ సంఘం సభ్యులు నక్క నాగరాజు గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు జంగా గౌడ్ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభువు గౌడ్, జిల్లా గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు గౌడ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, జనరల్ సెక్రెటరీ రమేష్ గౌడ్, కళ్ళు గీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభు గౌడ్, బీసీ సంఘం అధ్యక్షులు నరేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి డాక్టర్ స్వామి గౌడ్, మల్ల గౌడ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సురేందర్ గౌడ్, కుల సంఘం నాయకులు మల్లికార్జున్ పాటిల్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ స్వామి, బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి కూడా వేణుగోపాల్, యువజన సంఘాల అధ్యక్షులు నామాల నాగేష్, రజక సంఘం అధ్యక్షులు కంకు రాజేశ్వర్, వీరశైవ లింగాయత్ ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ, బీసీ సంఘం నాయకులు సాయిలు, కుమ్మరి శాలివాహన అధ్యక్షులు బీసీ సంఘాల నాయకులు గౌడ సంఘాల ప్రతినిధులు గీత వృత్తిదారులు పాల్గొన్నారు.

# కోడిమ్యాల ఉల్లె పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి విరాళం

**-దాత బద్దం సత్యనారాయణ రెడ్డి, కవిత,**

కొడిమ్యాల, ఆగస్టు 18: తెలంగాణ పత్రిక.



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో పునర్నిర్మాణ దశలో ఉన్న ఉల్లె పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి స్థానిక భక్తులు ముందుకొస్తున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన బద్దం సత్యనారాయణ రెడ్డి, ఆయన సతీమణి కవిత, కూతురు జ్యోషిక రెడ్డి, కుమారుడు జయంత్ రెడ్డి సోమవారం రోజు ఆలయ అభివృద్ధి కోసం రూ.5,016 విరాళాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు రాచకొండ చంద్రమోహన్‌కు సభ్యుల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు బద్దం సత్యనారాయణ రెడ్డి, కవిత,కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్న తరుణంలో ఇంకా విరాళాలు అవసరమవుతున్న నేపథ్యంలో, భక్తులు ధన రూపేగానీ, వస్తు రూపేగానీ ఆలయానికి తోడ్పాటునందించాలని ఆలయ నిర్మాణ కమిటీ వారు తెలిపారు.ఆసక్తి కలిగినవారు ఆలయ కమిటీని సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రాచకొండ చంద్రమోహన్, సభ్యులు జక్కుల మల్లేశం శంకరాచారి, పెన్నా మహేష్, జలంధర్, చెన్న దేవేందర్, ఐట్ల రమేష్, కాయిత రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రధాన అర్చకుడు దెందుకూరి భాస్కర్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పిఆర్టియు ఆధ్వర్యంలో ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**-ఇందిరా పార్క్ వద్ద ధర్నా ను విజయవంతం చేయాలి-మునగాల రామిరెడ్డి**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 18:



మిర్యాలగూడ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు సెప్టెంబర్ 1 ఒకటి న ఇందిరాపార్క్ దగ్గర నిర్వహించబోవు సి.పి.ఎస్ ధర్నా పోస్టర్ను ఆవిష్కరించిన మిర్యాలగూడ పి.ఆర్.టి.యు సంఘం. ఈ సందర్భంగా అర్బన్ శాఖ అధ్యక్షులు మునగాల రామిరెడ్డి మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమును రద్దు చేయాలని పిఆర్టియు టి.ఎస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మండల స్థాయిలో గోడపత్రికను ఆవిష్కరించడం జరిగినది రాష్ట్ర ప్రభుత్వము మేనిఫెస్టోలో సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ అమలు చేస్తామని హామీ ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర గడిచిన ఇప్పటివరకు దానిమీద ఎటువంటి చర్య తీసుకోలేదని వెంటనే పెన్షన్ అమలు చేయాలని పిఆర్టియు టి ఎస్ ధర్నా నిర్వహించబోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు పాతూరి యాదగిరి రెడ్డి మిర్యాలగూడ అర్బన్ , మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చింత మధు, అనుముల సైదిరెడ్డి ,రమేష్ ,మండల విద్యాధికారి బాలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగ్యా నాయక్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి, రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు సుదర్శన్ రెడ్డి ,ఫిరోజ్ ,మచ్చ రఘు ,కృష్ణ ,నాగ లత, కలమ్మ, హబీబా, జయంతి, అరుణ, సీతారాములు ,గులాం అహ్మద్, పురుషోత్తం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బోరిగామలో వికసించిన బ్రహ్మ కమల పుష్పలు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగస్టు 18 :-



ఇచ్చోడ మండలం లోని బొరిగామ గ్రామం నికి చెందిన ఉపాధ్యాయుడి ఆదివారం రోజునా ఇంట్లో బ్రహ్మ కమలం వికసించింది. ఇది చాలా అరుదైన సంఘటన ఎందుకంటే ఈ పువ్వు సాధారణంగా హిమాలయ ప్రాంతాలలో పెరుగుతుంది. అయితే, బోథ్ నియోజకవర్గం లోని ఇచ్చోడా మండలం లోని బొరిగామ ఉపాధ్యాయుడు నాంపల్లి కాంతయ్య దంపతుల ఇంటి పెరట్లో ఆదివారం రాత్రి ఈ పువ్వు వికసించింది. ఈ అరుదైన దృశ్యాన్ని చూసిన కుటుంబ సభ్యులు, స్థానికులు గ్రామస్తులు ఆశ్చర్యపోయారు, ఆనందాన్ని వ్యక్తం చేశారు... కాంతయ్య సతీమణి లక్ష్మి మాట్లాడుతూ....బ్రహ్మ కమలం పువ్వు గురించి కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పారు.అరుదైన పువ్వు: బ్రహ్మ కమలం చాలా అరుదుగా పూసే పువ్వు, ఇది ఎక్కువగా హిమాలయ పర్వత ప్రాంతాలలో పెరుగుతుంది. రాత్రి పూట వికసించడం: ఈ పువ్వు రాత్రి సమయంలో వికసిస్తుంది, అలాగే ఉదయానికి వాడిపోతుంది. బ్రహ్మ కమలానికి హిందూ మతంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఇది శివుడికి ప్రీతికరమైన పుష్పంగా భావిస్తారు. విశేష ఆకర్షణ: ఈ పువ్వు దాని అందం మరియు సువాసనతో పాటు అరుదైన వికసించే సమయం కారణంగా ప్రజలను ఆకర్షిస్తుంది. ఈ అరుదైన పుష్పాన్ని చూడడానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు వస్తున్నారు...

## ఆపదలో చేయూత... సీఎం సహాయనిధి

**-నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 18:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ వాసులు ఎన్. సంజీవ్ కుమార్ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఎం ఎన్ జే ఇన్ స్టిట్యూషన్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్తోమత లేదని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 5,00,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 5,00,000/- ఐదు లక్షల రూపాయలు %జవీ=ఖీ - ూూజ% మంజూరి పత్రాలను ఎన్. సంజీవ్ కుమార్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, రజాక్, సమీర్ ఖాన్, అమీర్, షఫీ, శంకర్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో ఘనంగా పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక):-



ఇబ్రహీంపట్నంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను సోమవారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గ కేంద్రంలో గౌడ కులస్తులు భారీ ర్యాలీ నిర్వహించి,చెరువు కట్టపైనున్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు.పీడిత జనుల కోసం,బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారు.నిరంకుశ పాలనకు ఎదురొడ్డి,అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమన్నారు.సామాజిక,రాజకీయ సమానత కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని భావితరాలకు అందించాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు,గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపం ఏర్పాటుకు ముందస్తు సమాచారం తప్పనిసరి

**-కోహీర్ సబ్-ఇన్స్పెక్టర్ నరేష్**

జహీరాబాద్ ప్రతినిధి ఆగస్టు18(తెలంగాణ పత్రిక)




జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన గణేష్ విగ్రహాలు పెట్టె ప్రతి ఒక నిర్వాహకులకు సోమవారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో కోహీర్ సబ్ -ఇన్స్పెక్టర్ నరేష్ ఒక ప్రకటనలో తెలిపిన ప్రకారం వివిధ గ్రామాలకు చెందిన చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక గణేష్ మండప నిర్వాహకులకు పోలీస్ వెబ్ సైట్ లో లింక్ పై మీ యొక్క గణేష్ మండపం వివరాలు అన్ని దిగువనా తెలిపిన లింక్ లో నమోదు చేసుకొని ఒక సెట్ జిరాక్స్ పోలీస్ స్టేషన్ లో ఇవ్వగలరు మీరు సరైన సమాచారం ఇచ్చినచో ఇట్టి మండపలకు పోలీస్ వారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సారైనా భద్రత ఏర్పాట్లు చేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరూ సకాలంలో పూర్తి సమాచారం ఇచ్చి సహకరించగలరు అని ఎస్ఐ నరేష్ తెలిపారు.

# ధరావత్ తండలో గుడుంబా పట్టివేత

**-సారా బట్టి బెల్లం పానకం ధ్వంసం**

దేవరుప్పుల, ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక):



మండలంలోని ధరావత్ తండకు చెందిన ధరావత్ శాంతి ఇంట్లో సోమవారం దేవరుప్పుల పోలీసులు 5 లీటర్ల సారాయిని పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ భావి వద్ద నిల్వ ఉంచిన 250 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేశారు. శాంతి పై కేసు నమోదు చేసి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్టు దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సారా బట్టీలు పెట్టినా, సారాయి తయారుచేసినా, విక్రయించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్ యాకేష్, ప్రవీణ్, నరేష్ పాల్గొన్నారు

# మార్వాడి షాపులను తనిఖీ చెయ్యాలి

**-అభ్యుదయ యూత్ అధ్యక్షులు తోటపల్లి నాగరాజు -**

**-నకిలీ వస్తువులు అమ్ముతూ జీఎస్టీ లేని జీరో బిల్లులు ఇస్తున్నారంటూ సిటిఓ కార్యాలయంలో కంప్లైంట్ -**



కోదాడ : ఆగస్టు 18 ( తెలంగాణ పత్రిక )

కోదాడ పట్టణంలో ఉన్న మార్వాడి షాప్ లను తనిఖీ చేయాలంటూ కోదాడ పట్టణానికి చెందిన అభ్యుదయ యూత్ అధ్యక్షులు తోటపల్లి నాగరాజు కంప్లైంట్ లెటర్ ను ఏసిటిఓ సైదమ్మ కు అందజేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు తోటపల్లి నాగరాజు మాట్లాడుతూ.ఈనెల 16వ తారీఖున కూరగాయల మార్కెట్ వెనుక మహదేవ్ బ్యాంగిల్స్ షాప్ నందు తమ కుటుంబ సభ్యులతో దుస్తులు కొనుగోలు చేశామని అవి ఇంటికెళ్లి చూసుకొనగా నాణ్యత లేకుండా ఉన్నాయని తిరిగి షాప్ యజమానికి ఇవ్వగా అతను నిరాకరించాడని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే తమకు ఎటువంటి జిఎస్టి లేకుండా షాపు యొక్క జీరో బిల్లుని తమకు అంటగట్టాడంటూ ఈ సందర్భంగా తెలిపారు. కోదాడ పట్టణ వ్యాప్తంగా ఉన్న వివిధ మార్వాడి మరియు రాజస్థాన్ షాపుల నందు తనిఖీ చేసి నకిలీ వస్తువులను గుర్తించాలని అలాగే జీరో బిల్లులను ప్రజల అంటగడుతున్న వారిపై చర్యలు కూడా తీసుకోవాలంటూ. ఈ సందర్భంగా అభ్యుదయ యూత్ అధ్యక్షులు నాగరాజు తెలిపారు.

# రుద్రారం పాఠశాల కు వాటర్ ప్యూరిఫైయర్ బహూకరణ

చిన్నశంకరంపేట ఆగస్టు.18 (తెలంగాణ పత్రిక)




చిన్నశంకరంపేట మండలంలోని ప్రాథమిక పాఠశాల రుద్రారం లో చదువుచున్న విద్యార్థిని విద్యార్థులకు మంచి చదువుతోపాటు మంచి ఆరోగ్యంగా ఉండాలంటే మంచి నీరు కూడా చాలా అవసరమని గ్రహించి వాటర్ ప్యూరిఫైయర్ ను శ్రీ క్యాసారం బాలరాజ్, శ్రీ ఆకుల నవీన్ కుమార్, మండల పరిధిలోని.రుద్రారం పాఠశాలకు బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సత్యనారాయణ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి యువకుల కృషి అభినందనీయమన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## గాజులరామారం లో చర్చి వార్షికోత్సవ వేడుకలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 18:
గాజులరామారం డివిజన్ పరిధిలోని జిన్నారం కాలనీలో చర్చి వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రావుల శేషగిరి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటానని, అన్ని మతాల వారికీ అండగా ఉంటూ సహకరిస్తానని తెలిపారు. స్థానిక క్రైస్తవ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.దఈ కార్యక్రమంలో రమాదేవి, పాస్టర్స్ ప్రసాద్, ఇజ్రాయిల్, సబితా, సత్తిరాజు తదితర నాయకులు హాజరై ప్రార్థనలు నిర్వహించారు.

## సీఎం సహాయనిది నిరుపేదలకు వరం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 18:
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అరోగ్య పరిస్థితి బాగోలేక ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆసిం బేగం, నునవత్ఈ శంకర్ , నునవత్ లక్ష్మణ్ నాయక్ గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నవారికి తన నివాసం వద్ద లక్ష యాభైవేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయిన ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ-హైదరాబాద్ నేషనల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్

హైదరాబాద్,ఆగస్ట్18:
విజయవాడ-హైదరాబాద్ నేషనల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. వీకెండ్ ముగియడంతో ప్రజలు తిరిగి పట్నం బాట పట్టారు. ఈ క్రమంలో ఏపీ నుంచి వేల సంఖ్యలో వాహనాలు హైదరాబాద్ వైపు వస్తుండడంతో విజయవాడ- హైదరాబాద్ హైవేపై, టోల్ఎ÷-లాజాల వద్ద వాహనాల రద్దీ పెరిగింది. చిట్యాల మండలం పెద్దకాపర్తి దగ్గర ÷-లఫైఓవర్ పనులు జరుగుతుండటంతో పెద్దకాపర్తి నుంచి చిట్యాల వరకు వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో టోల్ఎ÷-లాజాల వద్ద మరిన్నీ బూత్‌లను ఓపెన్ చేశారు. హైవే పై భారీగా వాహనాల రద్దీ నెలకొనడంతో ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనాలు ముందుకు కదలలేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇందులోనే వర్షం కురుస్తుండటంతో వారి తిప్పలు మరింత ఎక్కువయ్యాయి.

## భారీ వర్షాలు కురిసే ఛాన్స్

హైదరాబాద్,ఆగస్ట్18 :
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరిస్తుంది. ప్రయాణాలు మానుకోవాలని, లేని పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది. భారీ వర్షాల కారణంగా రోడ్లు, బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్లు జలమయం అవుతున్నాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి.

# ఆలయ అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

-కొత్త పాలకవర్గానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హితవు

ఇల్లంతకుంట ఆగస్టు 18 తెలంగాణ పత్రిక
ఇల్లంతకుంట మండలం అంతగిరి గ్రామంలోని శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయ అభివృద్దే లక్ష్యంగా కొత్త పాలకవర్గం కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. సోమవారం మండలంలోని అంతగిరి శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయ నూతన చైర్మన్ గా కోలపురి అంతగిరి, సభ్యులుగా గొట్టపర్తి ముత్యం, చెన్ని పోచవ్వ, కుంబం ముత్తయ్య, మిరిదొడ్డి శంకరయ్య, ఎల్కపల్లి మల్లయ్య, పల్లె తిరుపతిరెడ్డిల ప్రమాణస్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కొత్త పాలవర్గం ఆలయ అభివృద్ధి, భక్తులకు సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎంతో మహిమగల ఈ ఆలయానికి చుట్టుపక్కల మండలాలను భక్తులు ఇక్కడి వస్తుంటారని, భక్తులు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యానికి గురికాకుండా వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఆలయం ఇప్పటికే అభివృద్ధి చెందాల్సి ఉండేదని, అయితే ఈ ప్రాంతం ముంపునకు గురికావడం,





ఆలయానికి కమిటీ లేకపోవడం వంటి కారణాలతో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఆలయ అభివృద్ధికి ఎవరేమీ చేయకున్నా ప్రభుత్వం మాత్రం అండగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పాలకవర్గ సభ్యులంతా సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధి, వసతుల కల్పనకు అవసరమైన నిధుల సమీకరణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రిని కలిసి నివేదిస్తామని, జిల్లాస్థాయిలో కలెక్టర్ సహాయాన్ని కోరతామని ఆయన పేర్కొన్నారు. ఆలయ చైర్మన్ ,సభ్యులు భక్తులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ ఆలయ అభివృద్ధి తోడ్పడతారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభిలషిస్తూ నూతన పాలకవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

పూర్ణకుంభంతో స్వాగతం ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలతోపాటు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మారుతీరావు, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎలగందుల ప్రసాద్, పసుల వెంకటి, జువ్వాడి మన్మోహన్, ఆనంద్ రెడ్డి, జ్యోతి, విజయలక్ష్మి, తీగల పుష్పలత, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని డీజే లపై పోలీసుల ఉక్కుపాదం

- డీజే లు పెడితే కేసులు నమోదు చేస్తాం
- అన్ని రాజకీయ పార్టీలు, యువకులు పోలీసులకు సహకరించాలి
- ఉన్నత అధికారుల ఆదేశాలు కఠినంగా అమలు చేస్తాం

-ఎస్సై చలికంటి నరేష్

(తెలంగాణ పత్రిక)ఆగస్ట్ 18 గరిడేపల్లి:
మండలంలో అనుమతులు లేకుండా డీ జే లు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డీజే లు నిర్వహణలో ఉన్నతాధికారులు కఠినమైన ఆదేశాలను జారీ చేశారని తెలిపారు. ఆదివారం రాత్రి 10 గంటల 30 నిమిషాల సమయంలో మండలంలోని సర్వారం గ్రామంలో గంగమ్మ జాతర సందర్భంగా అనుమతులు లేకుండా డీజే నిర్వహిస్తున్న విషయంపై 100కు డయల్ చేసి ఫిర్యాదు చేశారని తెలిపారు. వెంటనే సర్వారం గ్రామానికి చేరుకొని డీజే నిర్వాహకులు షేక్ మౌలాలి పై కేసు నమోదు చేసి డీజే కు ఉపయోగించిన ట్రాక్టర్ ని కూడా సీజ్ చేసినట్లు తెలిపారు. రానున్న వినాయక చవితి పండుగను దృష్టిలో పెట్టుకుని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, యువకులు స్వచ్ఛంద సంస్థలు పోలీసులకు సహకరించాలని కోరారు. అనుమతులు లేకుండా డీజే లు నిర్వహించిన సమయంలో సంబంధిత గ్రామాలకు చెందిన వ్యక్తులు ద్వారా ఫిర్యాదులు అందుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు డీజీలను రద్దు చేశారని, అయినా కొంతమంది నిర్లక్ష్యంతో అవగాహన రాహిత్యంతో చిన్న చిన్న పండుగలకు, వేడుకలకు డీజే లను వినియోగిస్తున్నారని తెలిపారు. వ్యక్తిగత వేడుకలకు, దేవాలయాలకు సంబంధించిన వేడుకలకు ఎటువంటి అనుమతులు లేకుండా డీజే లు పెట్టవద్దని ఆయన సూచించారు. డీజే ల విషయంలో ఉన్న అధికారుల ఆదేశాల మేరకు రాజీ పడే ప్రసక్తి లేదని ఎట్టి పరిస్థితుల్లో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డీజే ల విషయంలో ప్రభుత్వం, ఉన్నత అధికారులు సీరియస్ గా వ్యవహరిస్తున్నట్లు ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పార్టీల నాయకులు, యువజన సంఘాలు, దేవాలయ కమిటీలు, చైర్మన్లు పరిస్థితిని అర్థం చేసుకొని అనుమతులు లేకుండా డీజే లు పెట్టేందుకు అవకాశం కల్పించవద్దని ఆయన కోరారు. మండలంలోని సర్వారం గ్రామంలో రాత్రి అనుమతులు లేకుండా డీజే పెట్టడంతో నిర్వాహకులపై కేసులు నమోదు చేసిన విషయాన్ని మండలంలోని



అందరూ గుర్తించాలని దీనిని దృష్టిలో పెట్టుకొని ఎవరు అనుమతులు లేకుండా డిజి పెట్టవద్దని ఆయన కోరారు. డీజే నిర్వహించే వారిపై కేసు నమోదు చేయడమే కాకుండా, దానికి ఉపయోగించిన వాహనాన్ని సీజ్ చేస్తామని, ఎవరు కూడా డీజే వినియోగించేందుకు వాహనాలు పెట్టవద్దని ఆయన వివరించారు. రాబోయే వినాయక చవితి పండుగను కూడా డీజే లు వినియోగించకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలందరూ జరుపుకొని భగవంతుడి ఆశీస్సులు పొందాలని కోరారు.

# ప్రజలను చైతన్య పరచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



-సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహఏర్పాటు కు భూమిపూజ చేసిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి...





సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్18తెలంగాణ పత్రిక :
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా హైదరాబాద్ బోట్స్ క్లబ్ పక్కన గల ఖాళీ స్థలంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు కు భూమిపూజ చేసి శంకుస్థాపన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వరరావు,వాకిటి శ్రీహరి,జూపల్లి కృష్ణారావు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్,అదనపు సిపి విక్రమ్ సింగ్ మాన్,జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి,బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడే బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్,గత ప్రభుత్వం ఖిలాషాపూర్ కోటను మైనింగ్ పేరుతో చరిత్రను కాలగర్భంలో కలిపేందుకు కుట్ర చేసింది.ఆనాడు కోటపైకి వెళ్లి చూసి కోటను కాపాడి చారిత్రక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామనిచెప్పాం.విద్య ఒక్కటే బహుజనుల తలరాతలు మారుస్తుంది. మీరంతా ఉన్నత చదువులు చదివి రాజ్యాధికారం సాధించాలి,బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమాజం బాగుపడుతుంది.విగ్రహాలు వర్ధంతులు, జయంతుల కోసం కాదు,వారి స్ఫూర్తిని రగిలించిందుకే అందుకే రాష్ట్రానికి గుండెకాయ లాంటి సచివాలయం సమీపంలో పాపన్న విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం అన్ని రేవంత్ రెడ్డి తెలియజేశారు..

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న పిఆర్టిఎస్ తలపెట్టిన మహాధర్నా కార్యక్రమం పోస్టర్ విడుదల

సంగారెడ్డి జిల్లా రైకోడ్ మండలం తెలంగాణ పత్రిక ఆగస్టు 18
జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పిఆర్టియు నాయకులు ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. మండల శాఖ అధ్యక్షులు యాదవులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సిపిఎస్ వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతుంది కాబట్టి ఓ పి ఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర్సింహులు గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖైరతల్లి మండల కార్యదర్శి పాండురంగ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# బహుజనుల సంక్షేమం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**

ఆగస్టు 18: తెలంగాణ పత్రిక.





బహుజనుల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిఅన్నారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కదిరవన్ పలని,డి ఆర్ఓ ఈ.వెంకటాచారి లతో కలిసి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బహుజనుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడని,రాజ్యాధికారం కోసం ప్రజలను చైతన్య పరచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. కుల, మత, వర్ణ విభేదాలు లేని సమాజం కోసం పోరాడేందుకు సొంత సైన్యాన్ని సిద్ధం చేసుకుని బహుజన రాజ్య స్థాపన చేశాడని తెలిపారు. సామాజిక న్యాయం కోసం,దోపిడీ వ్యవస్థ నిర్మూలన కోసం అలాగే బహుజన ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. మహానుభావులను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.భావితరాలకు తెలిసే విధంగా మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికం గానిర్వహించడం సంతోషదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు..

# రామప్ప, లక్నవరంను అభివృద్ధి చేస్తాం

**-ములుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి.**

**-మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాఫర్:





రామప్ప, లక్నవరంను అభివృద్ధి చేస్తూ, రాష్ట్రంలోనే ములుగు ప్రాంతాన్ని ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు మండలం ఇంచెర్ల గ్రామములో 37 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఎకో ఎత్నిక్ విలేజ్, డెవలప్మెంట్ వర్క్స్ ఫౌండేషన్ స్టోన్ ను రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నానని, వివిధ ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక ప్రాంతాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యూనిస్కో గుర్తింపు పొందిన రామప్ప, లక్నవరం, మేడారం సమ్మక్క సారలమ్మ, బోగత జలపాతం, బ్లాక్ బెర్రీ, దట్టమైన అటవీ ప్రాంతాలలో పర్యాటకులను ఆకర్షించే విధంగా ఇప్పటికే పలు రకాల పనులను పూర్తి చేయడం జరిగిందని, మిగతా పనులను త్వరతగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జాతీయ రహదారికి సమీపంలో చేతివృత్తుల వారు వారి వృత్తి పనులను చేసుకొని అమ్మ కానికి వీలుగా 37 కోట్ల రూపాయలతో పర్యాటక స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడంతో పాటు హ్యాపీ థియేటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రామప్పలో 13 కోట్ల రూపాయలతో ఐల్యాండ్ పనులను చేపట్టడం జరుగుతుందని, ములుగు జిల్లాలో పర్యటక హబ్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని అన్నారు. లక్నవరంలో మరో రెండు ఐలాండ్ పనులను చేపట్టడమే కాకుండా పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి అదనపు నిధులను తీసుకురావడం జరిగిందని అన్నారు. సంవత్సరం జనవరి మాసంలో జరగనున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని మేడారం ప్రాంతంలో భక్తుల సౌకర్యం కోసం శ్వాశత పనులు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్ల రూపాయలను కేటాయించిందని, వాటికి సంబంధించిన పనులను త్వరలోనే చేపట్టడం జరుగుతుందని అన్నారు. మేడారం జాతరలోని జంపన్న వాగు పై భక్తులకు అనుకూలంగా ఐదు కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలోనే ములుగు ప్రాంతాన్ని అభివృద్ధిలో పర్యాటక ప్రాంతంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి సీతక్క ములుగు ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్రం నుండి నిధులు తీసుకురావడమే కాకుండా కేంద్రం నుండి నిధులను తీసుకువచ్చి కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో ములుగు జిల్లాలు పూర్తిస్థాయిలో పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ అధికారి శివాజీ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పక్కదారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలి

**కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లతో వీ.సీలో మంత్రి తుమ్మల, సీ.ఎస్ ఆదేశాలు**

నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక)





వ్యవసాయ అవసరాల కోసం కేటాయిస్తున్న యూరియా ఎరువులను పక్కదారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్, సంచాలకులు గోపి తదితరులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఆయా జిల్లాలలో అందుబాటులో ఉన్న యూరియా ఎరువుల నిల్వలు, పంపిణీ తీరుతెన్నులను సమీక్షిస్తూ, కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ, ఇతర శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించుకుని, ఎక్కడ కూడా యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని మంత్రి తుమ్మల సూచించారు. ముందస్తుగానే రుతుపవనాలు ప్రవేశించి సమృద్ధిగా వర్షాలు కురుస్తుండడం వల్ల పత్తి, వరి, మొక్కజొన్న తదితర అన్ని రకాల పంటలను రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏకకాలంలో సాగు చేస్తున్నారని అన్నారు. దీంతో గత సంవత్సరంతో పోలిస్తే, ఈ సీజన్ లో ఇదే సమయానికి ఇప్పటికే లక్ష మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలను ఎక్కువ మొత్తంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. అయితే, అనేక కారణాల వల్ల కేంద్రం నుండి రాష్ట్ర అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు రాష్ట్రానికి రావడం లేదని, కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఇంకనూ రావాల్సి ఉందని మంత్రి వివరించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అందుబాటులో ఉన్న ఎరువులను, ప్రత్యేకించి యూరియా నిల్వలను సజావుగా పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు హితవు పలికారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ప్రతి జిల్లాలోని ఆయా మండలాల వారీగా సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను నిరంతరం పరిశీలన చేస్తూ, అవసరం ఉన్న ప్రాంతాలకు సర్దుబాటు చేయాలని సూచించారు. ఎక్కడ కూడా యూరియా స్టాక్ లేదు అనే అభద్రతా భావం రైతుల్లో నెలకొనకుండా, వారి అవసరాలకు సరిపడా యూరియాను అందించేలా అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. ఎరువుల స్టాక్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ, వారిలో నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు. యూరియా అక్రమ రవాణా జరగకుండా, వ్యవసాయేతర అవసరాలకు వినియోగించకుండా కోళ్ల ఫారాలు, పేపర్ మిల్లులు, ఆయా పరిశ్రమలలో తనిఖీలు జరపాలని ఆదేశించారు. పొరుగు రాష్ట్రాలకు ఆనుకుని ఉన్న సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేకంగా చెక్ పోస్ట్ లను నెలకొల్పి, యూరియా ఎరువులు దారి మళ్ళకుండా చూడాలన్నారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో పోలీసు శాఖ కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. అదే సమయంలో యూరియాను అవసరానికి మించి వినియోగించకుండా, ఒకేసారి ఏకమొత్తంలో యూరియా కొనుగోలు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.

**యూరియా ఎరువులు జిల్లా సరిహద్దులు దాటకూడదులి : కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**

నిజామాబాద్ జిల్లాలో ఎక్కడ కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచడం జరిగిందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు లు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యతో కలిసి కలెక్టర్ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని సహకార సంఘాలలో ఎరువుల నిల్వలు అందుబాటులో ఉండేలా అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఒక్క ఎరువు బస్తా కూడా అక్రమంగా జిల్లా సరిహద్దులు దాటి వెళ్ళకుండా గట్టి నిఘా కొనసాగించాలని అన్నారు. సొసైటీలలో ఎరువుల స్టాక్ ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రైవేట్ విక్రయ కేంద్రాలను కూడా మండల వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా తనిఖీ చేసేలా చూడాలన్నారు. ఎక్కడైనా ఎరువుల విక్రయాల్లో అవకతవకలకు పాల్పడడం, బ్లాక్ మార్కెట్ కు తరలించడం, నిర్ణీత ధర కంటే ఎక్కువ ధరకు విక్రయాలు జరపడం, ఎరువులను పక్కదారి పట్టించడం వంటివి గుర్తిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుత ఖరీఫ్ తో పాటు వచ్చే రబీ సీజన్ లో కూడా ఎరువుల కొరత నెలకొనకుండా ఇప్పటినుండే ప్రణాళికాబద్దంగా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, జిల్లా వ్యవసాయ అధికారి జె.గోవిందు, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సురేష్ కుమార్, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగుబాయి, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు..

## పలు దశదినకర్మలకు హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కొమ్మాలు నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 18. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ఉపేందర్ తల్లి మండల కొమరమ్మ దశదినకర్మకు, అదేవిధంగా కేసముద్రం మండలం రడం వెంకన్న తల్లి రణం రామ తార ల దశదినకర్మలకు హాజరై, వారిరువురి చిత్రపటాలకు పూలతో నివాళులు అర్పించిన, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండి. రసూల్, మాజీ వార్డ్ మెంబర్ మండల సుధాకర్, మండల కాంగ్రెస్ నాయకుడు మండల శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు షాజహాన్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

కొడిమ్యాల, ఆగస్టు 18: తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల పట్టణానికి చెందిన గుర్రం నరసయ్య తల్లి భూమక్క, రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన నా రెడ్డి పద్మాకర్ రెడ్డి తల్లి వరలక్ష్మి, గుడిసె నరసయ్య తల్లి దేవమ్మ ఇటీవల మరణించగా, మృతుల కుటుంబాలను చొప్పదండి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ సోమవారం పరామర్శించారు.మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చిన ఆయన, మృతుల మరణానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.రవిశంకర్‌తో పాటు మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, మండల నాయకులు కూడా ఈ పరామర్శలో పాల్గొన్నారు..

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు



కొడకండ్ల ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక)ద

నిజాం నవాబుకు వ్యతిరేకంగా బహుజన సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించడం కోసం పోరాడి గోలుకొండ కోటను ఏలిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజు 375 జయంతి వేడుకలను మండలకేంద్రంతో పాటు, ఏడునూతులలో మండలంలోని ప్రతీ ఊరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌడ ఐక్య సాధన సమితి ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి వెంకన్న గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామన్య కుటుంబంలో పుట్టినా అప్పటి నైజాం పాలనలో జారుతున్న అరాచకాలను సహించలేక మంగలి, కుమ్మరి, ముదిరాజ్, చాకలి, యాదవ్, దుదేకుల, బహుజన సామాజిక కులాలతో కలిసి మొగలు చక్రవర్తి లను గడగడలాడించి 25 కోటలను నిర్మించి గోల్కొండను ఏలిన మహనీయుడనీ ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కొడకండ్లలో గౌడ సంఘం అధ్యక్షుడు దేశగాని శ్రీశైలం గౌడ్, దళిత రత్న అందెశయాకయ్య, జక్కుల ప్రభాకర్, దూలం సతీష్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు దేశగాని నాగరాజు, గిరగాని క్రాంతి కుమార్ గౌడ్, ఎఫ్ ఎస్సిఎస్ డైరెక్టర్ తండా రమేష్ గౌడ్, ఏడునూతుల గ్రామంలో బహుజన సామాజిక కులాల నాయకులు ఎలికట్టె శ్రీను గౌడ్ , దేశగాని సైదులు, పెద్దవెంకన్న, ఎలికట్టె సోమన్న, ఎలికట్టె కిషన్, కుదురుపాక యాదయ్య,చెన్నె బోయిన వెంకన్న యాదవ్, మద్దెబోయిన నర్సయ్య యాదవ్, బోల్ల రాఘవులు, మురారీశెట్టి అంజయ్య, కలీమ్, రామవరం గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షుడు బొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్, ఉపాధ్యాక్షుడు గిరగాని యాకన్న గౌడ్ ,గిరగాని శివమూర్తి,బాల్నె చిన్న కొంరయ్య, బొమ్మ గాని కొంరయ్య, పూజారి కుమార్,నర్సింగపురలో పనస శ్రీనివాస్,నూనెముంతల సోమనర్సయ్య, కప్పల శ్రీనివాస్ , రంగు బిక్షం తదితరులు పాల్గొన్నారు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. గురిజాల గోపి.

మణుగూరు ఆగస్టు 18, తెలంగాణ పత్రిక.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి, రానున్న రెండు, మూడు రోజుల్లో కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వరదల సమయంలో వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయకూడదని, చేపల వేటకు వెళ్లవద్దని, పిల్లలు%-%పెద్దలు అత్యవసరం అయితే తప్ప, బయటకు రావొద్దని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.అలాగే వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు విస్తరించే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు తమ ఇంటి పరిసరాల వైపు చెత్తాచెదారం మురుగునీరు లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అలాగే మండల ప్రజలు అధికారులకు పూర్తి సహకారం అందించాలని గురజాల గోపి కోరారు..

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడులు,ఏడుగురు అరెస్ట్.

-1360/- రూపాయలు,రెండు ద్విచక్ర వాహనాలు,08 మొబైల్ ఫోన్స్, కార్డ్స్ స్వాధీనం.

-వేములవాడ రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ .

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 18)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మనువాడ గ్రామంలో కొంతమంది ఒక ఇంట్లో డబ్బులు పందెం పెట్టుకుని రహస్యంగా పేకాట ఆడుతున్నారు అనే పక్కా సమాచారం మేరకు ఆదివారం రోజున రాత్రి సమయంలో పేకాట స్థావరం పై దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 1360/-రూపాయల నగదు,08 మొబైల్ ఫోన్స్,రెండు ద్విచక్ర వాహనలు, ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేయడం జరిగిందని సి.ఐ తెలిపారు. పేకాట ఆడుతున్న వారి వివరాలు దోర్నాల తిరుపతి,తండ్రి రఘుపతి,మున్నూరు కాపు, రాముడి వేణు, తండ్రి రాజయ్య, మున్నూరు కాపు, దొరగల లక్ష్మణ్, తండ్రి ఎల్లయ్య, యాదవ, కట్ట గోవర్ధన్ గౌడ్,తండ్రి శ్రీనివాస్ గౌడ్, బందల హరీష్, తండ్రి రామస్వామి,మాల, బాతిని సంపత్, తండ్రి సత్తయ్య, ముదిరాజ్,ల్యాగల శ్రీకాంత్, తండ్రి కనకయ్య,మాదిగ, ఈ య్యక్తులు మనువాడ గ్రామానికి చెందిన వారు ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.... సులభ సంపాదనకు అలవాటుపడి కొంతమంది ఈ విధంగా చెడు వ్యసనాలకు అలవాటు పడి చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతు ఆభరణాలు, వాహనాలను తాకట్టు పెడుతూ కుటుంబాలను సర్వనాశనం చేసుకుంటున్న,వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నిత్యం పోలీస్ ల ఆధ్వర్యంలో పేకాట స్థావరాలపై నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిరహిస్తామని ఎవరైన, గ్యాంబ్లింగ్, బెట్టింగులకు కానీ, పేకాట వంటి జూదాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు. మీ ప్రాంతంలో ఇటువంటివి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నవని తెలిస్తే వెంటనే సంబంధిత పోలీస్ వారికి లేదా డయల్100 కి సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది సి.ఐ శ్రీనివాస్ అన్నారు.

## పెరుమాళ్ళ కృష్ణమూర్తికి పితృవియోగం

-లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం

తెలంగాణ పత్రిక ఆగష్టు 18 ఖమ్మం / వైరా



వైరా సాకేత్ కృష్ణ హాస్పిటల్ చైర్మన్ లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి తండ్రి పెరుమాళ్ళ అనంతరాములు (91)సోమవారం ఉదయం తన స్వగృహంలో కన్నుమూశారు. కుటుంబ సభ్యులు అనుమతితో ఖమ్మం నేత్రనిధికి వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానానికి ముందుకు వచ్చి అందించారు పెరుమాళ్ళఅనంత రాములు మృతి పట్ల ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు లగడపాటి ప్రభాకర్ రావు ఉంద్రు శ్యాంబాబు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు పెనుగొండ ఉపేందర్ రావు మిట్టపల్లి వెంకటరమణ చింతలపూడి వెంకటేశ్వరరావు చింతోజు నాగేశ్వరరావు కొల్లా రాంబాబు రంగా సత్యనారాయణ కొమిరిశెట్టి శ్రీధర్ గజ్జల కృష్ణమూర్తి మిట్టపల్లి నాగేశ్వరరావు మిట్టపల్లి సత్యంబాబు కాటేపల్లి రామకృష్ణ మిట్టపల్లి పల్లి శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల రంగారావు కట్ల నాగరాజు తదితరులు నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## ఉత్తమ అధికారులకు జర్నలిస్టులు సన్మానం

ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 18:





స్వాతంత్ర దినోత్సవం రోజు న ఏన్కూరు మండలం నుంచి ఉత్తమ పురస్కారాలు అందుకున్న పలువురు అధికారులను సోమవారం జర్నలిస్టులు సన్మానించారు. ఎస్సై రఫీ, తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఏవో నరసింహారావు, సూపరింటెండెంట్ తుమ్మలపల్లి కృష్ణ, ఏపీఓ సూరయ్య కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ జుజ్జురి కృష్ణమాచారి, జర్నలిస్టులు ఎలుగోటి అశోక్ రెడ్డి, బానోతు గోపికృష్ణ, బాల బత్తుల శివకుమార్, చెరుకు రాంబాబు, గుగులోత్ బావ్ సింగ్, ఎమ్మెస్ గోపాలరావు, ఇస్లావత్ నరసింహారావు, మోడేపల్లి గోపికృష్ణ,జె సుందర్రావు, ఫోటోగ్రాఫర్ బజారు సాయి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-తాహసిల్దార్ రమేష్

మల్లాపూర్ ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక)



మల్లాపూర్ మండలంలోని అధిక వర్షాల కారణంగా గోదావరి పరివాహక ప్రాంతాలలో తహశీల్దార్ జి. రమేష్ పర్యటించి సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు, ఎగువ నుండి ఎస్ ఆర్ ఎస్ పి గేట్లు ఎత్తివేసినందున గోదావరి పరివాహక ప్రాంతాలలోని గ్రామాల ప్రజలు, మత్స్య కారులు మరియు పశువుల కాపరులు ఎవరు కూడా గోదావరి నది తీర ప్రాంతాలకు వెళ్లకూడదని తెలిపారు. ఇ కార్యక్రమములో గిర్దావర్, మల్లాపూర్ పంచాయతి కార్యదర్శి, వాల్గొండ పాల్గొన్నారు.

# క్రెచ్ కేంద్రం లో పిల్లల సంరక్షణ

-పల్నా పథకం ద్వారా జిల్లాలో 25 డే-కేర్/క్రెచ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు

-మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

క్రెచ్ కేంద్రాలు పిల్లల సంరక్షణ సేవలను అందించేందుకు, పగటిపూట తమ పిల్లలను చూసుకోలేని తల్లిదండ్రులు ఇట్టి కేంద్రాలను ఉపయోగించుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.సోమవారం ములుగు మండలం జగన్నపేట గ్రామంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి అంగన్వాడి మరియు డే కేర్ కేంద్రం



ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అంచనా 15 లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, సరైన క్రెచ్ కేంద్రాలు లేకపోవడం తో తరచుగా, మహిళలు బయటకు వెళ్లి పని చేయడానికి ఇబ్బందిగా మారిపోయిందని, తమ పిల్లలకు సరైన పిల్లల సంరక్షణ మరియు రక్షణ కల్పించడంలో పనిచేసే తల్లులు ఎదుర్కొంటున్న ఈ ఇబ్బందులను పరిష్కరించడానికి, పల్నా పథకం ద్వారా డే-కేర్/క్రష్ కేంద్రాలు ఉపయోగపడుతాయని తెలిపారు. 7 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు సురక్షితమైన వాతావరణంలో నాణ్యమైన క్రెచ్ సౌకర్యాలను అందించబడుతాయని పోషకాహార%శీ%, పిల్లల ఆరోగ్యం, పెరుగుదల పర్యవేక్షణ వంటి సేవలు డే-కేర్/క్రెచ్ కేంద్రాలు అందిస్తాయని తెలిపారు. ములుగు జిల్లా లో ములుగు, తాడ్వాయి, ఏటూరునాగారం వెంకటాపురం (04) ఐ సి డి ఎస్ ప్రోజెక్టుల పరిధిలో పల్నా పథకం ద్వారా 25 డే-కేర్/క్రెచ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, తల్లి తండ్రులు ఈ కేంద్రాలను ఉపయోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జాయింట్ డైరెక్టర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ హైదరాబాద్ వినోద్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా సంక్షేమ అధికారి టి. రవి, తెలంగాణ స్టేట్ లీడర్ మొబైల్ క్రెచ్ మాణికప్ప, ప్రోగ్రాం ఆఫీసర్ మొబైల్ క్రెచ్, రాంప్రసాద్, సీడీపీఓ ములుగు కె.శిరీష, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్, అంగన్వాడీ టీచర్స్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్పూర్తిదాయకం

-మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ప్రజల కోసం సమాజం కోసం ఉమ్మడి హక్కుల కోసం పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్ లాంటి వారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్



సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం జరుగుతుందని, చాలా సంతోషకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ మహనీయుల జీవిత చరిత్రను వారి త్యాగాలను గుర్తుంచుకోవాలని మర్చిపోతే మాత్రం మానవ మనుగడకు భవిష్యత్తు కష్టతరం అవుతుందని , “ నాకోసం పనిచేస్తే నాలోనే ఉండిపోతావు – జనం కోసం పనిచేస్తే జనంలో ఉండిపోతావ్ “అని అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ ప్రాంతంలోని ఖిలాషాపూర్ అనే గ్రామంలో జన్మించారని పశువుల కాపరిగా ఉంటూ రాజుల సైన్యాలను వారి ఆగడాలను ఎదిరించి, అరికట్టి ఉమ్మడి హక్కుల కోసం పోరాడారని , అన్యాయాలను ఎదిరించిన ఆయన జీవిత చరిత్ర మనకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో గౌడ్ అన్నలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కరించడం కొరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించేటట్లు చూస్తానని పేర్కొన్నారు.మహనీయుల విగ్రహాలను త్వరలో ఏర్పాటు చేయుటకు, బీసీ భవన్ ఏర్పాటు చర్యలు తీసుకుంటాంప్రభుత్వం బి.సి. రిజర్వేషన్ 42 శాతం అమలు కు కట్టుబడి ఉందని , బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలనీ ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులకు కాటమయ్య 100 రక్షక కవచాలను మంత్రి అందచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఎక్సైజ్ సి ఐ సుధీర్ కుమార్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఇంచార్జీ సర్దార్ సింగ్, బి.సి. కులస్థులు, బి.సి. సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో భారీ వర్షాలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

రాష్ట్రంలో భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో మరియు ములుగు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో మరియు గోదావరి పరివాహక ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లాఎస్పీ డాక్టర్ శబరిష్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్సఫర్స్ తాకవద్దని, గ్రామాలలో చేపల



వేటకు ఎవరు వెళ్ళవద్దని మరియు అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయట రావద్దని, వరద ప్రవాహల వద్ద బందోబస్త్ ఉన్న పోలీస్ సిబ్బంది సూచనలు పాటించి పోలీసు వారికిసహకరించాలని సూచించారు. అదే విధంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని వాగులు, చెరువులు,కుంటల యొక్క పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని, ముంపు ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు, ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన వాటిని ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని, ముంపు ప్రాంతాల ప్రజలకు తక్షిణ సహాయం కోసం లిరాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు లిజిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. అని తెలియచేశారు. విపత్కర పరిస్థితులు ఎదురైతే ప్రజలు పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని,100 ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగాతెలియజేశారు.

## సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి... అదనం కలెక్టర్ మాధురి

-ఘనంగా 375 జయంతి వేడుకలు

సంగారెడ్డి ఆగష్టు 18 తెలంగాణ పత్రిక, న్యూస్ ప్రతినిధి.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని వక్తులు పలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన జయంతోత్సవ కార్యక్రమం లో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, డిఆర్ఓ పద్మజ రాణి, తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆగనం కలెక్టర్ మాధురి మాట్లాడుతూ పోరాట యోధుడు పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అన్యాయాన్ని ఎదిరించి ఎందుకు సర్వాయి పాపన్న గౌడ్ కనబరిచిన పోరాట ఇవ్వవా ఎంతో ప్రశంసనీయమైందని కొనియాడారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో అక్కుల సాధన కృషి చేయాలని పిలుపునిచ్చారు అనంతరం నిర్వహించిన వేడుకల్లో వృక్తులు మాట్లాడుతూ రాచరిక వ్యవస్థ కొనసాగుతున్న ఆ రోజుల్లో కుల వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న ఓ సాధారణ వ్యక్తులకు కులవృత్తి పన్ను విధించడానికి వ్యతిరేకిస్తూ అసామా నా ధైర్య సాహసాలతో పోరాటం చేయడం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని సర్వాయి పాపన్న తెగును కొనియాడారు. నాటి మొగల్ రాజుల దౌర్జన్యాలను, ఎండగడుతూ వేలాది



మందితో సైన్యాన్ని సమీకరించుకుని పన్నుల వ్యవస్థ లేని గొప్ప పరిపాలనను పాపన్న గౌడ్ అందించారని కొనియాడారు. గోల్కొండ కోటను సైతం పాలించడం సర్వాయి పాపన్న ధైర్య సాహసాలను చాటుకుందన్నారు సర్వాయి పాపన్న గౌడ్ మార్గదర్శకత్వంలో ఎంతో అనుసరణీయమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, గౌడ సంఘం సభ్యులు నక్క నాగరాజుగౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు జంగా గౌడ్, జిల్లా కమిటీ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుగోడు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు గౌడ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, జనరల్ సెక్రెటరీ రమేష్ గౌడ్, కళ్ళు గీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభు గౌడ్, బీసీ సంఘం అధ్యక్షులు నరేష్ గౌడ్, వినయ్ గౌడ్, డాక్టర్ రాజు గౌడ్, మనోహర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి డాక్టర్ స్వామి గౌడ్, మల్ల గౌడ్ శ్రీనివాస్ గౌడ్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సురేందర్ గౌడ్, కుల సంఘం నాయకులు మల్లికార్జున పార్టీలు బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు, రాజేశ్వర్ స్వామి బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి, కూన వేణుగోపాల్ యువజన సంఘాల అధ్యక్షులు, నమాల నగేష్ రజక సంఘం అధ్యక్షులు, కుంక రాజేశ్వర్ వీర శైవ లింగాయత్ ప్రధాన కార్యదర్శి, గోకుల్ కృష్ణ బీసీ సంఘం నాయకులు, బి సాయిలు కుమ్మరి శాలివాహన అధ్యక్షులు బీసీ సంఘాల నాయకులు గౌడ సంఘాల ప్రతినిధులు గీతా వృత్తిదారులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# అయోధ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి

**- వెంట హాజరైన ఎమ్మెల్యేలు, పాయ వెంకటేశ్వర్లు, తెల్ల వెంకటరావు.**

**మణుగూరు ఆగష్టు 18, తెలంగాణ పత్రిక.**

సూర్యాపేటలో గత 12 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గత ఉమ్మడి ఖమ్మం జిల్లా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కామ్రేడ్ బుల్లోజు అయోధ్య చారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి ఆదివారం రాత్రి స్వయంగా రామానుజవరం వెళ్లి అక్కడ వారిని పరామర్శించారు. ముందుగాబ్ అయోధ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి ఆవేదనతో మాట్లాడుతూ మంచి మిత్రుడు, ఆప్తున్నీ కోల్పోవడం బాధాకరం, మిత్రుడు అయోధ్య గడిచిన 20 సంవత్సరాల్లో నాకు ఆప్త మిత్రుడు అని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలకు



తాను కట్టుబడి ఉన్న నాయకుడని , పార్టీలు వేరేనా ఈ ప్రాంత ప్రజల కోసం అనేక పర్యాయాలు పదవిలో ఉన్న, లేకున్నా నన్ను కలవడం నేను మర్చిపోలేని గుర్తులని అన్నారు. మంచి శ్రేయోభిలాషిని కోల్పోవడం బాధగా ఉందని అన్నారు. మనిషి పుట్టుక, మరనం సర్వసాధారణం, మనిషి యొక్క గొప్పతనం సమాజంలో మిగిలి ఉంటాయని పేర్కొన్నారు. మంచి మంచి కార్యక్రమాలు చేసే వ్యక్తుల్లో అయోధ్య చారి ఒక్కరు, అయోధ్య మరణం ఈ ప్రాంత పేద ప్రజలకు తీరని లోటు అని అన్నారు.వారి కుటుంబ సభ్యులకు , నా వ్యక్తిగతంగా, రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ,అయోధ్య తో కొనసాగిన వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి ఆత్మ శాంతి చేకూరాలని, అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంత్రి వెంట వచ్చిన ఎమ్మెల్యేలు, నాయకులు. పాయ వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు. ముvvా విజయ్ బాబు, డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరు బ్రహ్మయ్ అయోధ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చు

**- నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్**

**నంగునూరు, ఆగస్టు 18(తెలంగాణ పత్రిక):**

పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగూనూర్ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా నంగూనూరు గ్రామ శాఖ గౌడ సంఘం అధ్యక్షుడు జాగీరు ఎల్లగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోల రమేష్ గౌడ్ మాట్లాడుతూ పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడన్నారు. గొప్ప బహుజన విప్లవకారుడు కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350 ఏండ్ల కిందనే కృషి చేసిన బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని చెప్పారు. ఆధిపత్య అగ్రకుల పాలకులు... బహుజనులను అణగదొక్కుతున్న 17వ శతాబ్దంలోనే స్వీయ సైన్యంతో దక్కన్‌పై బహుజనుల సంక్షేమ బాధ్యత తీసుకొన్న తొలి బహుజన రాజ్య స్థాపకుడన్నారు. నాడు గోల్కొండను స్వాధీనం చేసుకొని సాటిలేని యుద్ధ నైపుణ్యాలతో బహుజనుల కులవృత్తులను ఏకం చేసిన గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని కొనియాడారు.



ఈ కార్యక్రమంలో కోల మహేందర్ గౌడ్, కోలశ్రీధర్ గౌడ్, కోల ఉమాకర్ గౌడ్, బూరుగు నర్సిములు గౌడ్, కోల యాదగిరి గౌడ్, ఖాతా నర్సిములు గౌడ్, ముష్మీర్ పరశురాములు గౌడ్ గోనేపల్లి సిద్దేశ్వర్ గౌడ్, గోనేపల్లి శివగౌడ్, కోల సతీష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, వంశీ, రాము కోల కనకయ్య గౌడ్ బుర్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న.గౌడ్. జయంతి వేడుకలు

**తెలంగాణ పత్రిక హుస్నాబాద్.018**

హుస్నాబాద్..పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి కార్యక్రమం హుస్నాబాద్ పట్టణ గాంధీ చౌరస్తాలో బా కల్లుగీతా కార్మిక సంఘం, వివిధ పార్టీల నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. సామాన్య, మధ్యతరగతి గౌడ కుటుంబంలో పుట్టిన సర్దార్ సర్వాయి పాపన్న అప్పుడున్న మొగలాయి సామ్రాజ్యా అక్రమాలను, అన్యాయాలను చూసి నేను చనిపోయిన మంచిదే ఈ వ్యవస్థ మీద పోరాటం చేయాలనే పట్టుదలతో 12 మంది సైనికులతో పోరాటం ప్రారంభించి 12,000 సైనికులను తయారు చేసుకుని చివరికి గోల్కొండ కోటను జయించి ఆరు నెలలు పరిపాలించన చరిత్ర చూశాం. ఆయన పరిపాలనలో సామాన్య,మధ్యతరగతి ప్రజల సంక్షేమం కొరకు అప్పుడున్న పీడిత పన్నుల వ్యవస్థను రద్దు చేయడం



జరిగింది. ఎంతో గొప్ప పోరాట పటిమ చూసిన అప్పుడున్న బ్రిటిష్ అధికారులు ఆయన వాడిన వస్తువులు, ఆయన విగ్రహం, చరిత్రను లండన్ మ్యూజియంలో ఇప్పటికీ భద్రపరిచి నారు అంటే గొప్ప వీరుడని గుర్తించినారని అర్థం చేసుకోవాలి. కొంతమంది అగ్రవర్ణ రాజులు కావాలనే ఆయన చరిత్రను తప్పుదోవ పట్టించే విధంగా ప్రచారం చేసిన వ్యవస్థ ఉన్నది. ఇప్పటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ధైర్యంగా ముందుకు వెళితే కఠినమైన సమస్యలను పరిష్కరించుకునే శక్తి వస్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గారు హుస్నాబాద్ పట్టణంలో గౌడ కమ్యూనిటీ హాల్, హుస్నాబాద్ నియోజకవర్గంలో చనిపోయినగీతా కార్మికుల కుటుంబాలకు తక్షణ సహాయం కింద పది లక్షల రూపాయలు, వికలాంగులైన వారికి ఆర్థిక సహాయం తదితర సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరడం జరుగుతుంది. కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, గట్టు మల్లేశం గౌడ్, పూదరి రామస్వామి గౌడ్, తాళ్లపల్లి రాజయ్య గౌడ్, బండి శంకర్ గౌడ్, పెద్ద రవీందర్ గౌడ్, బత్తిని శ్రీకాంత్ గౌడ్, పూదరి రాజయ్య గౌడ్, నాయకులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి, బి ఎస్ పి పార్టీ నాయకులు ఎనుగందుల శంకర్ , ఎండి ఆయుబ్,సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిర్వాహకులు నియమ నిబంధనలను పాటించాలి

**-గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల ఏర్పాటు కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి**

**-గణేష్ మండపాల ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్నందు ధరఖాస్తు చేసుకోవాలి.**

**మణుగూరు ఆగష్టు 18, తెలంగాణ పత్రిక.**

సోమవారం మణుగూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఉత్సవ కమిటీ సభ్యుల సమావేశంలో డిఎస్పి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని,ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని కోరారు.పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గణేష్ ఉత్సవ కమిటీలు పాటించవలసిన నియమ నిబంధనలు.గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే.



ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి.గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ నకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. అలాగే మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమాని మరియు సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.మండపాల కమిటీ వివరాలు,బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి అని సూచించారు. అదేవిధంగా సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని కోరారు. మండపాల్లో మరియు శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదని మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించుకోవాలి, అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక మరియు నీటిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గణేష్ మండపాల వద్ద మద్యంసేవించడం,పేకాట ఆడటం,అసభ్యకరమైన నృత్యాలు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధం అని అన్నారు.మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారని, అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు,వస్తువులు,వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకూడదని,ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా 100 నంబర్ను సంప్రదించాలని ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ నాగబాబు, ఎస్సై రంజిత్. సూచించారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

**మామడ మండల రిపోర్టర్ ఆగస్టు 18 ( తెలంగాణ పత్రిక )**

మామడ మండలంలోని కమల్కోట్ గ్రామానికి పక్కనే ఉన్న గోదావరి నదిని ఆదివారం రోజున నిర్మల్ జిల్ల అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ మండల అధికారులతో కలిసి అక్కడ సందర్శించారు అనంతరం వారు మాట్లాడుతూ పోచంపాడు డ్యాం నుండి గోదావరి నదిలోకి నీరు విడుదల చేసినందున గోదావరి నది పక్కన ఉన్న గ్రామాలు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు అదేవిధంగా పశువుల కాపరులు మత్స్యకారులు గోదావరి వైపు వెళ్లకూడదని హెచ్చరించారు దాంతోపాటుగా లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షితమైన ప్రదేశానికి వెళ్లాలని కోరారు



# ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ.**



**నర్సంపేట ఆగస్టు 18 తెలంగాణ పత్రిక**

నర్సంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి జన్మదిన వేడుకలు దుగ్గొండి మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి.మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో దుగ్గొండి మండల పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి తో పాటు,మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి తో పాటు దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ మాట్లాడుతూ నర్సంపేట అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తూ, పేదల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న జననాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో దుగ్గొండి మాజీ సర్పంచ్ లు ఎర్రల్ల బాబు,నర్సంపేట ఏఎంసి డైరెక్టర్ హింగే రామ రావు,ఇంగోలి రాజేశ్వర్ రావు, క్లస్టర్ ఇంచార్జ్ లు చెన్నూరు కిరణ్ రెడ్డి,ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రాము,మాజీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఇంద్రదేవ్,ఆవుల నరసింహ రెడ్డి,బ్లాక్ యూత్ నాయకులు ద్యాగం శివాజీ,కూరతోట సురేష్,మండల కార్యదర్శి అమ్మ రోహిత్,జెంగిలి రవి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవి వర్మ,కోరే రాజేష్, బొమ్మినేని భరత్ రెడ్డి, బండారి ప్రకాష్,అల్లాపురం ప్రదీప్,ఇజ్జగిరి నరేష్ తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే గ్రీవెన్స్ డే లక్ష్యం

**-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్**

**తెలంగాణ పత్రిక, నల్లగొండ ఆగస్టు 18:**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 38 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి జన్మదిన వేడుకలు



**నల్లబెల్లి ఆగస్టు 18 తెలంగాణ పత్రిక**

నల్లబెల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసిన మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి.ఈ సందర్భంగా చిట్యాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మనందరి ప్రియతమ నాయకులు దొంతి మాధవ రెడ్డి ఆ దేవుని ఆశీస్సులతో ప్రజలందరి అభిమానాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఎమ్మెల్యే నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గ.0 మరింత అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చార్ల శివారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతిరావు, మండల ఉపాధ్యక్షులు కొమరారెడ్డి, మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఏడాకుల సంపత్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య బౌసింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుటుంబ రఘుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండి అశోక్, మాజీ సొసైటీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్, వేముల సంపత్ రెడ్డి, అజ్మీర తిరుపతి, వెంగల్ దాస్ రమేష్, శ్రీపతి సుమన్, జంగిల్ మోహన్, ఎరుకలి నరేష్, సంకోజు మధుసూదన చారి, పైడి, సిద్ధ సంతోష్, మందడి శ్రీనివాస్ రెడ్డి, మండల్ నాయకులు ద్యాగల కృష్ణ, తేజావత్ సమ్మయ్య, యాకయ్య, జనపతి రెడ్డి, భూక్య భాస్కర్, నాగరాజు, నరేష్, పోల్ దాసరి శ్రీనివాస్, బోళ్ల రాము, శ్రీకాంత్, మాసంపల్లి ప్రభాకరు, కన్నెబోయిన సురేష్, గాజు బిక్షపతి, దండు కర్ణాకర్, నరేష్, సుధాకర్, హరీష్, కిషన్, లక్ష్మణ్, చోటు, తదితరులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కోర్కల్ రేణుక ఎల్లమ్మ, పెద్దమ్మ తల్లి దేవాలయాలలో చోరీ..

-బంగారం, వెండి ఆభరణాలు అపహరణ..

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 18( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామంలో తేదీ: 17/08/2025 రోజున రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గ్రామం శివారులో గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, దాని దగ్గరలో గల పెద్దమ్మ తల్లి గుడిలో మొత్తం రెండున్నర తులాల బంగారం 59 తులాల వెండి ఆభరణములుదొంగలించారని, అదే గ్రామానికి చెందిన పూదరి కృష్ణ ఫిర్యాదు చేయగా,ఎస్ఐ ఆవుల తిరుపతి, కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు.

## ప్రభుత్వ పాఠశాలలో అట్టహాసంగా కృత్యమేళా

నల్లబెల్లి ఆగస్టు 18 తెలంగాణ పత్రిక



నల్లబెల్లి మండలంలో సోమవారం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులచే కృత్యమేళా ను నిర్వహించారు. ఈ కృత్యమేళాకు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించేందుకు వీలుగా టిఎల్ఎం తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. మేరకు నల్లబెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కృత్య మేళాకు నల్లబెల్లి మండల ఎంఈఓ అనురాధ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు బోధనలోని సామర్థ్యాలను అర్థవంతంగా వివరించేందుకు ఈ టిఎల్ఎం లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలకు అనుగుణంగా టి.ఎల్.ఎమ్ లను ఉపయోగించి వారి నుండి ఆశించిన అభ్యసన సామర్థ్యాలను రాబట్టేందుకు ఇవి ఎంతగానో ఉపయోగంగా ఉంటాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఆయా పాఠశాలల నుంచి టి.ఎల్.ఎమ్ లను తయారుచేసి తీసుకొచ్చిన ఉపాధ్యాయులు వాటిని ఏ విధంగా ఉపయోగించాలో వివరిస్తూ ప్రదర్శించారు. మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల నుంచి వచ్చిన టిఎల్ఎం లలో పది బెస్ట్ టి.ఎల్.ఎమ్ లను ఎంపిక చేసి జిల్లా స్థాయి కృత్య మేళాకు పంపించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంఈఓ అనురాధ తెలిపారు. ఈ కృత్య మేళలో నల్లబెల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసంత, మేడపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఆయా పాఠశాలల నుంచి సబ్జెక్టుకు ఒకరు చొప్పున ఉపాధ్యాయులు, ఎంఆర్పి సిబ్బంది, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 18 తెలంగాణ పత్రిక

అన్నపురెడ్డిపల్లి : తెలంగాణ ధీరత్వానికి, ప్రతీక, బడుగు వర్గాల, ఆత్మగౌరవ పతాక, సామాజిక- రాజకీయ సమానత్వమే, మూల సూత్రంగా, గోల్కొండ ను ఏలిన, తొలి బహుజన చక్రవర్తి, శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గారి 375 వ జయంతి సందర్భంగా,, అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని, గౌడ సంఘం, మరియు, గ్రామస్తులు, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కటింగ్ చేయడం జరిగింది,,, వారిని తలుచుకుంటూ వారికి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిల్లపల్లి వెంకటేశ్వర్లు, గుణగంటి శ్యామ్ కుమార్, వడ్డెబోయిన, చెన్నారావు,యాసరపు వెంకటేశ్వర్లు, పరస రాఘవులు, పానుగంటి రాఘవులు, పంది రామకృష్ణ, గాజుల రాంబాబు, మారగాని రవి, పెద్ద గౌండ్ల సతీష్, పామర్తి నరసింహారావు, గుండు నాగు, సింగ్ శ్రీను, చిట్టిబొమ్మల నరసింహారావు, (బాబు ) వంగల వేణు, గంధం పుల్లారావు, పంది గోపి, పానుగంటి శివ, మల్లెల సత్యం, తదితరులు పాల్గొన్నారు...

## యోగలో ప్రతిభ కనబర్చిన పల్లె సురేష్ ని సన్మానించిన

– మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

తెలంగాణ పత్రిక .హుస్నాబాద్.018



,(హుస్నాబాద్ భార్గవాపురం అసెంబ్లీ నియోజకవర్గం / కోహెడ మండలం) కోహెడ మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన పల్లె సురేష్ అనే యువకుడు చిన్నప్పుడు చదువుకొని పరిస్థితులు బాగా లేక వలస జీవిగా విదేశాలకు వెళ్లి తిరిగి గ్రామానికి వచ్చిన తర్వాత ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా బాగుండాలంటే యోగ చేస్తేనే బాగుంటదని తన పట్టుదలతో యోగ నేర్చుకొని సిద్దిపేట పట్టణంలో యోగశాలలో చాలా మంది శిష్యులకు నేర్పడం జరిగింది. ఇతని పట్టుదల నేర్పరి చూసి సేవా సంస్థలు రాజకీయ నాయకులు చాలా మంది సంస్థ ప్రతినిధులచే ప్రశంసలు పొందారు. పల్లె సురేష్ ప్రశంస పత్రాలు అవార్డులు ఎన్నో అందుకోవడం జరిగింది. యోగలో ప్రతిభ కనబర్చిన సురేష్ ని ఈరోజు మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ప్రత్యేకంగా పిలిచి సన్మానం చేసి అభినందించడం జరిగింది.తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయిలో 6వ,సీనియర్ యోగాసన స్పోర్ట్స్ చాంపియన్షిప్ లో భాగంగా ఈనెల ఆరవ తేదీన అదిలాబాదు జిల్లాలోని గోల్డ్ మెడల్ తీసుకోవడం జరిగింది. వచ్చేనెల 11వ, తారీఖున ఛత్తీస్గఢ్ నందు నేషనల్ లో సెలెక్ట్ కావడం జరిగింది. నేషనల్ లో కూడా గోల్డ్ మెడల్ కొడతానని పల్లె సురేష్ ఆశభావం వ్యక్తం చేశారు.

# పర్యావరణ వినాయక చవితి జరుపుకోండి

-నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పిలుపు

నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక)



నిజామాబాద్ జిల్లా వాసులు పర్యావరణ వినాయక చవితిని జరుపుకోవాలని పోలీసు కమిషనర్ సాయి చైతన్య పిలుపునిచ్చారు.. సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకుని ఐక్యత చాటాలని సూచించారు. వినాయక చవితి ఉత్సవాలను నిర్విఘ్నంగా జరుపుకోవడంలో ఉత్సవ కమిటీలు, యువజన సంఘాలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ నెల 27న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని అన్ని గణేష్ మండపములకు సెక్యూరిటీ ఇవ్వడానికి పాయింట్ బుక్ ఏర్పాటు కోసం సమాచారం ఇవ్వాలని తెలిపారు.. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలోని అన్ని గ్రామాలలోని ఆయా వీధులలో గణపతిని ప్రతిష్టించుకునే సంఘాల వారు కాలనీల వారు ఆన్ లైన్ ద్వారా సమాచారం అందించాలనీ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని విగ్రహ తయారీదారులందరు సేంద్రీయ పెయింట్లు వాడాలనీ సూచించారు. మండపాల నిర్వాహకులు అగ్ని ప్రమాదం సంభవిస్తే ముందస్తు భద్రతా ఏర్పాట్లు, వర్షం వచ్చినప్పుడు తీసుకోవల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. మండపాల నిర్వాహకులు కొంతమంది స్వచ్ఛంద సేవకులు 24 గంటల పాటు మండళ్ల వద్ద అందుబాటులో ఉండేలా చూసుకోవాలనీ సూచించారు..

# ఘనంగా ఝాన్సీరెడ్డి జన్మదిన వేడుకలు

కొడకండ్ల ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక)ం





టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి జన్మదినం వేడుకలను మండల మరియు పట్టణ కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో అభిమానుల మధ్య సోమవారం భారీ స్థాయిలో వేడుకలు నిర్వహించారు. కోలాటాలు, టపాసులతో వందలాది అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని, కేక్ కట్ చేసి ఆమె జన్మదినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఝాన్సిరెడ్డికి బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం వందలాది మంది ప్రజలకు అన్నప్రసాదం వితరణ చేయడంతో బస్టాండ్ సెంటర్ పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఝాన్సిరెడ్డి ఎల్లప్పుడూ ప్రజలపక్షాన నిలుస్తూ, కష్టసుఖాల్లో తోడుగా ఉంటారన్నారు. పార్టీ కార్యకర్తలకు ఆమె స్ఫూర్తిదాయకమని , ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె పోరాటం మరువలేనిదన్నారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్,పట్టణ అధ్యక్షుడు మసురం రవీందర్, మండలపార్టీ మహిళా అధ్యక్షురాలు అందె శ్రీవర్ణ, ఏఎంసీ చైర్మన్ అండాలు, వైస్ చైర్మన్ ఈరంటి సాయికృష్ణ,నాయకులు ధర్మారం భిక్షపతి, పసునూరి మధుసూదన్, అందె యాకయ్య, రమేష్, పనస శ్రీనివాస్, రంగయ్య, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

# కొత్తపేట గ్రామంలోని ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

మంచిర్యాల జిల్లా, ఆర్సి తుడుం జితేందర్, "తెలంగాణ పత్రిక" ఆగస్టు 18:





జన్నారం మండలం కేంద్రంలోని కొత్తపేట గ్రామంలోని తీజ్ పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు.బంజారా,లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది. 'తీజ్ పండుగ' తీజ్ అనగా గోదుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణమాసములో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు.ఆచారాలు:తీజ్ పండుగలో,మహిళలు ఉపవాసం ఉంటారు,శివపార్వతుల విగ్రహాలకు పూజలు చేస్తారు.పాటలు పాడుతారు, నృత్యాలు చేస్తారు.కొత్త బట్టలు ధరించి, నెక్లెస్ లు,గాజులు ఇతర ఆభరణాలు అలంకరించుకుంటారు.రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన లంబాడీల ఆరిద్యదైవం సేవల మహారాజని, తీజ్ పండుగ రోజున పూజించుకుంటారు. తీజ్ పండుగ రోజున సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన లంబాడీల డిమాండ్ ప్రభుత్వానికి కోరనైనది. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయించి గిరిజనులకు న్యాయం చేయాలని లంబాడీలు ప్రభుత్వం కోరనైనది. ఇది శివుడు మరియు పార్వతి దేవిల మధ్య ప్రేమ మరియు బంధాన్ని సూచిస్తుంది. తీజ్ పండుగలో, మహిళలు ఉపవాసం ఉండి, ప్రార్థనలు చేస్తారు. తమ భర్తల ఆరోగ్యం,దీర్ఘాయువు కోసం కోరుకుంటారు. ఈ పండుగను సాధారణంగా శ్రావణ మాసంలో జరుపుకుంటారు. తీజ్ పండుగ యొక్క కొన్ని ముఖ్యమైన అంశాలు: ఆధ్యాత్మిక ప్రాముఖ్యత: తీజ్ పండుగ శివుడు మరియు పార్వతి దేవిల పునః కలయికను గుర్తుచేస్తుంది. పార్వతి దేవి శివుడిని తన భర్తగా పొందడానికి ఎన్నో కఠిన నియమాలు పాటించిందని, చివరకు ఆమె కోరిక నెరవేరిందని నమ్ముతారు. అందుకే, ఈ పండుగ మహిళలు భక్తితో, ఉపవాసాలతో జరుపుకుంటారు. సాంస్కృతిక ప్రాముఖ్యత: తీజ్ పండుగ మహిళల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుంది.ఈ పండుగ సందర్భంగా,మహిళలు ఒకరికొకరు కలిసి భోజనం చేస్తారు,పాటలు పాడుతారు,నృత్యాలు చేస్తారు. వేడుకలు: తీజ్ పండుగను చాలా ఉత్సాహంగా జరుపుకుంటారు.ఈ పండుగను సాధారణంగా నృత్యాలు, పాటలు, ఆటలు మరియు ఇతర వినోద కార్యక్రమాలతో జరుపుకుంటారు. ఆహారపు అలవాట్లు: తీజ్ పండుగలో,మహిళలు ఉపవాసం ఉంటారు,కానీ ఉపవాస సమయంలో,వారు పండ్లు, పాలు మరియు ఇతర తేలికపాటి ఆహార పదార్థాలను తీసుకోవచ్చు. తీజ్ పండుగ అనేది కేవలం ఒక మతపరమైన పండుగ మాత్రమే కాదు, ఇది మహిళల బలం, భక్తి మరియు ప్రేమ యొక్క పండుగ కూడా.ఇది మహిళల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుంది మరియు వారి కుటుంబాలకు ఆనందాన్ని తెస్తుంది.ఈ కార్యక్రమంలో తీజ్ ఉత్సవ కార్యక్రమాలు చేసిన యువతులు,కొత్తపేట తాజా మాజీ సర్పంచ్ మాలోత్ ప్రేమ్ సింగ్,బిఆర్ఎస్ మండల యువ నాయకులు పవార్ దినేష్ నాయక్,రాథోడ్ జైవంత్ రావు, కాశీరాం,పవార్ తిరుపతి,జాదవ్ రాజేష్,రాథోడ్ గోపి,అనిల్,గోపాల్,నరేష్, తండా వాసులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు...

# జెఎన్‌టీయూహెచ్ యూసిఇజెలో ఒరియెంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహణ

కొడిమ్యాల, ఆగస్ట్ 18: తెలంగాణ పత్రిక.





కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామం కొండగట్టు సమీపంలో ఉన్న జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జెఎన్‌టీయూహెచ్), యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, జగిత్యాల (యూసిఇజె) లో 2025–26 విద్యాసంవత్సరానికి బి.టెక్ కోర్సుల్లో కొత్తగా చేరిన విద్యార్థులకు స్వాగతం తెలిపే ఉద్దేశంతో ఒరియెంటేషన్ కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా జెఎన్‌టీయూహెచ్ గౌరవనీయ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో జెఎన్‌టీయూహెచ్ వజ్రోత్సవ వేడుకలు త్వరలో జరగనున్నాయి. అన్ని అనుబంధ కళాశాలల విద్యార్థుల కోసం ప్రత్యేకమైన ప్లేస్‌మెంట్ వేదికను ఏర్పాటు చేయనున్నాం," అని పేర్కొన్నారు. అంతేకాక, "అమెరికాలో 2026 నాటికి ఉద్యోగ అవకాశాలు తగ్గే అవకాశం ఉన్నందున విద్యార్థులు అంతర్జాతీయ పోటీకి సిద్ధమవ్వాలి" అని సూచించారు.ప్రస్తుతం కంపెనీలు టెక్నికల్ రిపోర్టుల రాయడంలో నైపుణ్యాన్ని, బలమైన కమ్యూనికేషన్‌ను కోరుకుంటున్నాయని వివరించారు.బి.టెక్ నాలుగేళ్లతో విద్య ముగియదని, జీవితాంతం నేర్చుకునే ధోరణి అవసరమని తెలిపారు.క్యాంపస్ సి ఆర్ సి. చైర్మన్ ప్రొఫెసర్ శ్రీపాద సురేష్ మాట్లాడుతూ, "ఈ ఒరియెంటేషన్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పాఠ్యక్రమం, నిబంధనలు, క్యాంపస్ సదుపాయాలు, అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిచయం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం" అని వివరించారు.ప్రిన్సిపాల్ డా. ఎస్. విశ్వనాథ రాజు అధ్యక్ష ప్రసంగంలో మాట్లాడుతూ, "సాంకేతిక విజ్ఞానం ఒక సముద్రం వంటిది. విద్యార్థులు సి ఎస్ ఈ. శాఖలో చేరకపోయినా చింతించాల్సిన అవసరం లేదు. దేశానికి అన్ని శాఖల ఇంజినీర్లు అవసరం. విద్యార్థులు ఎన్ పి టి ఇ ఎల్.కోర్సులు, హాకథాన్‌లు, ఇంటర్న్‌షిప్‌లు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లలో చురుకుగా పాల్గొనాలి," అని పేర్కొన్నారు. అలాగే, క్రమశిక్షణ, కష్టపడి పని చేయడం, మైనర్ డిగ్రీ చేసే అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. హాజరు శాతాన్ని పెంచుకోవాలని, నిరంతర అభివృద్ధికి విద్యార్థులు కృషి చేయాలని చెప్పారు.వైస్ ప్రిన్సిపల్ డా. కె. శ్రీనివాస్ మాట్లాడుతూ, "జెఎన్‌టీయూహెచ్ యూసిఇజె అనేది గురుకుల సమానంగా భావించవచ్చు. ఇక్కడ క్రమశిక్షణ మరియు నిబద్ధతకు ప్రాధాన్యం ఉంటుంది. అన్ని అనుబంధ కళాశాలలలో పాఠ్యక్రమం ఒకే విధంగా ఉండటం వలన విద్యార్థుల భవిష్యత్తు వారి కృషిపై ఆధారపడి ఉంటుంది" అని వివరించారు.ఈ కార్యక్రమానికి విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.–డా. ఎస్. విశ్వనాథ రాజు, ప్రిన్సిపాల్, జెఎన్‌టీయూహెచ్ యూసిఇజె

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కొత్తపేటలో ఘనంగా తీజ్ పండగ వేడుకలు

జన్నారం బోజనపు సురేందర్ ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక)

జన్నారం మండలంలోని కొత్తపేట గ్రామం తండాలో తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు.తీజ్ అంటే గోదుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణమాసములో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు.తీజ్ పండుగ రోజున సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన లంబాడీలు ప్రభుత్వాన్ని కోరారు.తీజ్ పండుగలో మహిళలు ఉపవాసం ఉండి,ప్రార్థనలు చేస్తారు.ఈ పండుగను సాధారణంగా శ్రావణ మాసంలో జరుపుకుంటారు. తీజ్ పండుగ శివుడు మరియు పార్వతి దేవిల పునః



కలయికను గుర్తుచేస్తుంది. పార్వతి దేవి శివుడిని తన భర్తగా పొందడానికి ఎన్నో కఠిన నియమాలు పాటించిందని, చివరకు ఆమె కోరిక నెరవేరిందని నమ్ముతారు. అందుకే, ఈ పండుగ మహిళలు భక్తితో, ఉపవాసాలతో జరుపుకుంటారు. తీజ్ పండుగలో,మహిళలు ఉపవాసం ఉంటారు,శివపార్వతుల విగ్రహాలకు పూజలు చేస్తారు.పాటలు పాడుతారు, నృత్యాలు చేస్తారు.కొత్త బట్టలు ధరించి, నెక్లెస్ లు,గాజులు ఇతర ఆభరణాలు అలంకరించుకుంటారు. తీజ్ పండుగలో,మహిళలు ఉపవాసం ఉంటారు,కానీ ఉపవాస సమయంలో,వారు పండ్లు, పాలు మరియు ఇతర తేలికపాటి ఆహార పదార్థాలను తీసుకుంటారు. తీజ్ పండుగ మహిళల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుంది.ఈ పండుగ సందర్భంగా,మహిళలు అందరు కలిసి భోజనం చేస్తారు.తీజ్ పండుగను చాలా ఉత్సాహంగా జరుపుకుంటారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయనకి ఘన నివాళులర్పించిన ద అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్

సంగారెడ్డి ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డిలో కలెక్టర్ ఆఫీసు ముందు నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయనకి ఘన నివాళు లర్పించిన అంబేద్కర్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, మరియు దళిత సంఘాల జిల్లా అధ్యక్షులు యాదగిరి, మరియు ఎంబిసి కులాల జిల్లా అధ్యక్షులు రామ్ జోషి హనుమంతు, మరియు దళితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, దళిత నాయకుడు అయినటువంటి సర్దార్ పాపన్నను 375 జయంతి సందర్భంగా కొండపూర్ జగన్ గారు మాట్లాడారు సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాటాల స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు పాపన్న గౌడ్ జయంతి వేడుకలు వెనుకబడిన తరగతుల సంక్షేమ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. ఎక్కడో ఒకచోట పోరాట యోధుడు సర్వాయి పాపన్న లాగా ఉంటారని అలాంటి వారిని ఏర్పాటు చేసుకోవడం మన తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా వెనకబడిన తరగతుల సంక్షేమానికి కృషి చేసినటువంటి పాపన్న గౌడ్ చిత్రపటాన్ని ఆవిష్కరించి ,గవర్నమెంట్ తరఫున తెలంగాణ వ్యాప్తంగా సర్వాయి పాపన్న స్ఫూర్తిని కొనియాడడం గర్వకారణంగా ఉందని ఆయన తెలిపారు. పోరాట యోధులను ఎప్పుడూ మర్చిపోరాదని వారు ఎక్కడ ఉన్నా మనము పోరాడే మనస్తత్వం మనలో ఉండాలని ఆయన తెలిపారు.



## గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

**గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల ఏర్పాటు కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి**

**ఎస్ఐ సి హెచ్ చంద్రశేఖర్**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 18 తెలంగాణ పత్రిక

అన్నపురెడ్డిపల్లి : మండలంలో గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని,ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని ఎస్సై సిహెచ్ చంద్రశేఖర్ తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గణేష్ ఉత్సవ కమిటీలు పాటించవలసిన నియమ నిబంధనలు:



- గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే.
- ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.
- నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి.
- గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ నకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.
- మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమాని మరియు సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.
- మండపాల కమిటీ వివరాలు,బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి.
- సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.
- మండపాల్లో మరియు శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదు.
- మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.
- భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించుకోవాలి.
- అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక మరియు నీటిని అందుబాటులో ఉంచుకోవాలి.
- గణేష్ మండపాల వద్ద మద్యంసేవించడం,పేకాట ఆడటం,అసభ్యకరమైన నృత్యాలు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధం.
- మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.

?? అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు,వస్తువులు,వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకూడదని,ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా Dial 100 నంబర్ను సంప్రదించాలని ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ సూచించారు.

# పైసల కోసం ప్రాణాలు తీస్తున్న ప్రైవేటు హాస్పిటల్స్

**-నిద్రపోతున్న అధికార యంత్రాంగం**

**- విచ్చలవిడిగా రెచ్చిపోతున్న ప్రైవేటు ఆసుపత్రులు**

**- జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపమేనా**

కామారెడ్డి టౌన్, ఆగస్ట్ 18 ( తెలంగాణ పత్రిక)

కామారెడ్డి పట్టణ కేంద్రంలో ప్రైవేటు ఆసుపత్రుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది జిల్లా వైద్యాధికారులు సరియైన పర్యవేక్షణ లేకపోవడంతో వారికి నచ్చిన విధంగా ఆసుపత్రులు నడిపిస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఇటువంటి ఘటనే ఈరోజు జరిగింది. దేవునిపల్లి కి చెందిన ఎల్లయ్య (55) ఆరోగ్యం బాగో లేకపోవడంతో కొడుకులు వారిని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొని వచ్చారు ఆసుపత్రి డాక్టర్లు సరైన దిశా నిర్దేశం చేయకుండా సరైన ట్రీట్మెంట్ చేయకపోవడంతో తన కొడుకు ఆరా తీయగా డబ్బులు కట్టాలని డిమాండ్




చేయడం జరిగింది అని డబ్బులు తీసుకొస్తానని మీరు ట్రీట్మెంట్ మొదలు పెట్టండి అని చెప్పి డబ్బుల సర్దుబాటు కోసం కొడుకు వెళ్ళాడు. అనంతరం ఆసుపత్రి వారు ట్రీట్మెంట్ అందజేయకుండా పేషెంట్ ని గవర్నమెంట్ హాస్పిటల్ కి రిఫర్ చేయడం జరిగింది ఇక్కడ ట్రీట్మెంట్ ఆలస్యం అవుతుండడంతో మృతుడి బంధువులు గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించే



లోపే అతను చనిపోవడం జరిగింది. కేవలం డబ్బుల కోసం ట్రీట్మెంట్ ఆపడం వల్లనే తన తండ్రి చనిపోయాడని మృతుని యొక్క కొడుకు సాయిలు ఆరోపించారు డబ్బుల కోసం వెళ్లానని తీసుకు వస్తానని చెప్పిన ట్రీట్మెంట్ చేయకుండా తన తండ్రి చావుకు ఆసుపత్రి యాజమాన్యం బాధ్యత వహించాలని ఆరోపించాడు. ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే తన తండ్రి చనిపోయాడు కాబట్టి దీనికి బాధ్యత వాళ్లే వహించాలని కోరాడు.

## కరీంనగర్ ప్రధాన రహదారిపై శునకాల స్వైర్యవిహారం..

**-శునకాల గుంపును చూసి జంకుతున్న జనం..**

వీణవంక ప్రతినిది, ఆగస్టు 18( తెలంగాణ పత్రిక)



వీణవంక మండల కేంద్రంలో సోమవారం ఒకవైపు వర్షం కురుస్తున్న, మరోవైపు శునకాలకు గుంపు కరీంనగర్ ప్రధాన రహదారిపై అడ్డుగా నిలవడంతో పాదాచారులు భయభ్రాంతులకు గురయ్యారు.గ్రామాలలో శునకాలు విపరీతంగా పెరిగిపోయి, మనుషులపై, జంతువులపై, ఎక్కువగా పిల్లలపై దాడులు చేసిన సంఘటనలు కోకోలలుగా ఉన్నాయి. ప్రస్తుతం శునకాలు సంగమం అయ్యే సమయం కావున ఆడ శు నకం వెంబడి,మగ శునకాలు అధిక సంఖ్యలో వెంటపడుతూ, సాధారణ జనజీవాన్ని, ప్రయాణికుల్ని, వాహనదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో రాబిస్ వ్యాధులు అధిక సంఖ్యలో ప్రబలుతుంటే, కుక్కల గుంపు చూస్తే గ్రామాల ప్రజలు జంకుతున్నారు. రాబిస్ వ్యాధి వర్షాకాలంలో శునకాలతో త్వరగా వ్యాప్తి చెందుతుందని,శునకాలు గుంపు గుంపులుగా రోడ్లపైనే, తిరగడం, నిద్రించడం మానవులకు, జంతువులకు ప్రమాదకరంగా మారిందని, సామాజిక కార్యకర్తలు మాట్లాడుతూ.. గ్రామాల్లో అధికంగా పెరిగిన శునకాలను పట్టుకొని,శునకాల నియంత్రణ చేపట్టాలని,బ్లూ క్రాస్ సంస్థలకు శునకాలను అప్పజెప్పాలని, లేదంటే రాబోయే కాలంలో మానవులలో రేబిస్ వ్యాధి అధిక తీవ్రతను చూపుతూ, ప్రాణాంతకంగా మారబోతుందని, తీవ్ర ఆవేదనను వ్యక్త పరుస్తున్నారు.

## అట్టహాసంగా ఉపాధ్యాయులచే కృత్యమేళా



నర్సంపేట ఆగస్టు 18 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల లోని మూడు కాంప్లెక్స్ పాఠశాలల నుండి మండల స్థాయి ఉపాధ్యాయులచే కృత్యమేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి 95 మంది టీఎల్ఎంలు పాల్గొనడం జరిగింది ఈ టిఎల్ఎంలు ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ప్రాథమిక పాఠశాలల నుండి తెలుగులో దుగ్గొండి నాచినపల్లి గణితంలో స్వామి రావు పల్లి లక్ష్మీపూర్ తిమ్మంపేట కాలనీ ఆంగ్లంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల నుండి దేశాయిపల్లి బంధం పల్లి అడవిరంగాపూర్ పరిసరాల విజ్ఞానంలో ప్రాథమిక పాఠశాల మల్లంపల్లి లక్కమారిపల్లి పాఠశాల నుండి ఉత్తమ ప్రదర్శన కనబరిచారు . కనబరచిన విజేతలకు మండల విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు పీజీహెచ్ఎంలు రామస్వామి భద్రమ్మ జ్యోతిలక్ష్మి ల చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో డిఆర్పీలు రఘుపతి రామకృష్ణ శ్రీవిద్య సాంబయ్య నా నిర్ణీతలుగా వ్యవహరించారు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు సి ఆర్ పి లు ఎమ్మార్సీలు సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రివర్యుల ఆదేశం మేరకు



మందమర్రి టౌన్ ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక)

మందమర్రి పట్టణంలోని 19 వ వార్డు విద్యానగర్ చెట్లపూర్ లో గత 4 రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు, ఆ వర్షపు నీరు అంతా ఇండ్లలోకి చొరబడి నిత్యవసర వస్తువులు మొత్తం నీట మునిగాయి.అని తెలిసిన వెంటనే స్పందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ,కార్మిక, గనుల, ఉపాధి,శిక్షణ, జియోలాజి శాఖ మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఆదేశాల మేరకు.కమటం మమతా తిరుపతి కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది ఆ కాలనీవాసుల ఇండ్లలోకి నీరు ప్రవేశించి తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయాన్ని మున్సిపల్ కమిషనర్,కి ఫోన్ చేసి తెలిపిన వెంటనే స్పందించిన ఆయన జేసీబీ, పంపించడం జరిగింది.జెసిబి సహాయంతో పక్కన ఉన్న కాలువను తీసి ఆ యొక్క నీరు ఆ ఇండ్లలోకి రాకుండా చొరవ తీసుకొని పరిష్కారం చూపించినందుకు మున్సిపల్ కమిషనర్,కి ఆ కాలనీవాసులు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు మందమర్రి మండల వైస్ ప్రెసిడెంట్ మాయ తిరుపతి యాదవ్ అన్నగారు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ నాయకులు జంగాపల్లి రాజేష్, మాస్ సమ్మయ్య, నీరటి శ్రీశైలం, తదితరులు పాల్గొనడం జరిగింది.ల

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు.





గుండాల,తెలంగాణ పత్రిక :

గుండాల మండల తహశీల్దార్ , మండలపరిషత్ కార్యాలయాలతో పాటు గుండాల మండల కేంద్రంలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగాసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను నిర్వహించారు. సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, తహశీల్దార్ ఎస్ హరికృష్ణ, ఎంపీడీఓ డి.దేవేందర్ రావు, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ముత్యంపేటలో ఘనంగా సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు




మల్లాపూర్ ఆగస్టు 18(తెలంగాణ పత్రిక):

మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా గౌడ్ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడన్నారు.

## పత్తి పంటలను పరిశీలించిన ఏవో జావిద్.

(తెలంగాణ పత్రిక రేగోడు చంద్రమోహన్ రిపోర్టర్ 18)



మండలంలోని పోచారం, దోసపల్లి, గజవాడ గ్రామాల్లోని పత్తి పంటలను మండల వ్యవసాయ అధికారి జావిద్ పత్తి పంటను పరిశీలించారు , ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు సూచించారు, ఈ కార్యక్రమంలో ఏఈవో కావ్య రైతులకు పాల్గొన్నారు.

## అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది

మల్లాపూర్ ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక)



మల్లాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల ఉప అధ్యక్షులు పోగుల నారాయణ కనక సోమేశ్వర స్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పాల్గొన్నారు. వీరితోపాటు జిల్లా కిసాన్ సేల్ ఉప అధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,గడ్డం తిరుపతి రెడ్డి,కళ్ళెం నాగేష్ రెడ్డి, పెంట ఆనంద్, సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు

టేక్మాల్ ఆగస్టు 18 :- (తెలంగాణ పత్రిక) ౧



శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన సమితి టేక్మాల్ మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీ సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలు టేక్మాల్ మండల కేంద్రంలోని స్థానిక గాంధీ భవన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల పార్టీ అద్యక్షులు నిమ్మ రమేష్,యువజన కాంగ్రెస్ అద్యక్షులు సంగమేశ్వర్ గౌడ్,వివిధ పార్టీల నాయకులు,ఆకులపల్లి పాపయ్య,రాజేష్ గౌడ్,నాయికోటి భాస్కర్,షేక్ మజర్,చింత రవి,కమ్మరి సిద్దన్న,అశిలి సాగర్,చల్ల అనిల్,సేవాలాల్,సక్కు నాయక్,సర్ధార్,సంతోష్,వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు,మనోహర్ గౌడ్,సత్య గౌడ్,అనిల్ గౌడ్,తుకారం గౌడ్,నగేష్ గౌడ్, నాగరాజ్ గౌడ్,రాజు గౌడ్,సంపత్ గౌడ్,వెంకట్ గౌడ్,సాయిశేషు గౌడ్,తదితరులుపాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పట్టణ సిఐ



కామారెడ్డి టౌన్, ఆగస్ట్ 18 ( తెలంగాణ పత్రిక)

పట్టణ కేంద్రంలోని రైల్వే ఫారం దగ్గర నెల రోజులుగా వర్షానికి తడుస్తూ నరకయాతన అనుభవిస్తున్న వికలాంగ వృద్ధురాలను శకుంతలను అటుగా వెళుతున్న సీఐ పలకరించాడు తను ఈ పరిస్థితికి ఎందుకు వచ్చిందో కారణం తెలుసుకొని తన కన్న కొడుకే వదిలేయడంతో అందరూ ఉన్న అనాధగా మారినా వృద్ధురాలు చూసి చెల్లించి పోయిన సీఐ తన సిబ్బందితో కలిసి ఆటోలో ఆమెను వృద్ధాశ్రమానికి తరలించారు. మానవత్వం చాటుకున్న సిఐని చూసి అక్కడ ఉన్న ప్రజలు ఎంతో మెచ్చుకున్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు

తెలంగాణ పత్రిక .హుస్నాబాద్.018





హుస్నాబాద్ పట్టణంలో%ఇ%ని అంబేద్కర్ చౌరస్తాలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి ఉత్సవాలు బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ మహావీరుడి చిత్రానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ తెలంగాణాలో మ్నొఘల్ రాజు అప్పటి పాలకుల, అంతకంతకు పెరుగుతున్న ముస్లింల ఆధిపత్యాన్ని అంతం చెయ్యాలని, తాబేదారులు, జమీనుదారులు, జాగీర్దారులు, దొరలు, భూస్వాములు చేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000 -12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం.పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో ముస్లింల పాలన అంతానికి పోరాడారు. 1687 - 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు. ఆ మహావీరుడిని స్పూర్తిగా తీసుకొని, బహుజనులు అంత ఐక్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, వేల్పుల నాగార్జున్, కాదాసు దీపికా, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శి బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, బీజేపీ సీనియర్ నాయకులు వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, లకవత్ శారద, ఇల్లందుల తిరుపతి, బూత్ అధ్యక్షులు బోనగిరి రాజేష్, వరికోలు నాగరాజు, పేరాల శ్రీనివాస్, నాయకులు వొద్దుల అశోక్, పచ్చిమట్ల శ్రీనివాస్, వేముల మధు, నాయకులు పాల్గొన్నారు.

# గోకారం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరణ

**-1,10,000 తో విగ్రహం ఇప్పించిన బాధగొని వీరయ్య గౌడ్.**

**-సొంత ఖర్చులతో విగ్రహం ప్రతిష్ట చేయించిన గ్రామ యువకులు**

తెలంగాణ పత్రిక



చారకొండ మండలంలో గోకారం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా బాధగోని వీరయ్య గౌడ్ ఒక లక్ష పదివేల రూపాయలతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఇప్పించగా గ్రామ యువకులు అందరూ కలిసి సొంత డబ్బులతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విక్రమ్ ప్రతిష్ట చేయుటకు ఎంతో కృషి చేశారు. అలాగే విగ్రహ ఆవిష్కరణ కల్వకుర్తి తాలూకా గౌడ్ ల కులస్తులతో విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు.పీడిత జనుల కోసం,బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారు.నిరంకుశ పాలనకు ఎదురొడ్డి,అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమన్నారు.సామాజిక,రాజకీయ సమానత కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని భావితరాలకు అందించాలని కోరారు. చారకొండ మండలంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం మొదటగా గోకారం గ్రామ యువకులు విగ్రహాన్ని పెట్టడం యువకులందర్నీ గౌడ్ కులస్తు పెద్దలు అభినందించారు. ఆ యువకుల స్పూర్తితో మండల కేంద్రంలో అలాగే ప్రతి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రతి గ్రామంలో నిర్మించాలని గౌడ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో తనకు అధ్యక్షుడు ఆల్లజి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాంబయ్య గౌడ్, చారకొండ సింగల్ విండో చైర్మన్ గురువయ్య గౌడ్. విజయ్, వెంకట గౌడ్ ,బలరాం గౌడ్, లింగమయ్య గౌడ్,గౌడ సంఘం నాయకులు, ముఖ్యంగా విగ్రహం ప్రతిష్ట చేయడానికి కారణమైన యువకులు. గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ' సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు'

**-మండల వ్యవసాయ అధికారి:ప్రజాపతి**

ఎల్లారెడ్డి, ఆగస్టు18(తెలంగాణ పత్రిక):



వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మహిళా రైతులకు ఎస్ ఎమ్ ఎ ఎమ్ పథకం ద్వారా 50 శాతం రాయితీ పై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని సదాశివనగర్ మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్సీ,ఎస్టీ కులాలకు చెందిన మహిళా రైతులకు 50%,ఇతర రైతులకు 40%సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందించడం జరుగుతుందని తెలిపారు.మండలానికి బ్యాటరీ/ఫుట్/మానువల్ స్ప్రేయర్లు-161,పవర్ నాప్‌సాక్ స్ప్రేయర్లు-24,రోటావేటర్లు-12,సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ -2,డిస్క్ హారో/కల్టివేటర్లు/ఎం.బి ప్లౌ/కేజ్ వీల్స్-12,పవర్ వీడర్-1,బ్రష్ కట్టర్-2,పవర్ టిల్లర్-1,మక్కల ఓలుచు యంత్రము-2 కేటాయించబడిందని తెలిపారు.కేవలం మహిళా రైతులకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు.దీని కోసం రైతులు పట్టా పాస్ బుక్,ఆధార్ కార్డు జిరాక్స్ లను దరఖాస్తు ఫారం తో కలిపి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు.మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

# వినాయక విగ్రహాల ప్రతిష్టాపన చేసే నిర్వాహకులు ఆన్లైన్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలి

**-భద్రత, బందోబస్తు కొరకే ఆన్లైన్ లో వెబ్సైట్ నందు పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలి**

**-మండపం వద్ద వాలంటీర్లు కమిటీ సభ్యులు 24 గంటలు ఉండే విధంగా చూసుకోవాలి.**

**-గణపతి నవరాత్రి ఉత్సవాలకు అధిక శబ్దం చేసే డీజేలకు అనుమతి లేదు**

https://policeportal.tspolice.gov.in/index.htm

**-పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్**

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 18 ( తెలంగాణ పత్రిక)

ఓదెల మండలంలోని గ్రామాలలో రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి పోలీసు యంత్రాంగం పూర్తి సంసిద్ధమైఉందని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఓదెల మండలం వ్యాప్తంగా గణపతి నవరాత్రులు నిర్వహిస్తున్న గణేష్ మండప నిర్వాహకులు, సభ్యులు, కమిటీ సభ్యులు, పోలీస్ శాఖ వారు రూపొందించిన గణేష్ మండప నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ వెబ్సైట్ https://policeportal.tspolice.gov.in/index.htm లో వివరాలను నమోదు చేసుకోవాలని తెలియజేశారు.ఈ వెబ్సైట్ నందు వినాయక మండప వివరాలు, వినాయక చవితి మొదలు, నిమజ్జన తేదీ, సమయం, ప్రయాణించే దారి, మండప ప్రదేశం, ప్రదేశం ఓనర్ వివరాలు, గణపతి విగ్రహ ఎత్తు, మండపం యొక్క ఎత్తు, సంబంధిత పోలీస్ స్టేషన్, నిమర్జనం ప్రదేశం, మండపము కు సంబంధించిన సమాచారం, గణపతి తీసుకువెళ్లే వాహన వివరాలు డ్రైవర్ మరియు యజమాని వివరాలు పొందుపరచాలని సూచించారు. అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. ఓదెల మండలంలోని గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. భద్రత,బందోబస్తు కొరకే ఈ ఆన్లైన్ నమోదు విధానం అని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని అత్యవసరమైతే వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు.

# మహారాష్ట్రలో వరదలో కొట్టుకుపోయిన కారు

**-జగిత్యాల జిల్లాకు చెందిన ముగ్గురు మహిళలు, యువకుడు గల్లంతు**

**-టీఆర్ నగర్ అంతా విషాద ఛాయలు**

జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 18, (తెలంగాణ పత్రిక):





మహారాష్ట్రలోని ఉద్గీర్ సమీపంలో ఆదివారం రాత్రి ఘోర విషాదం చోటుచేసుకుంది. జగిత్యాల పట్టణం టీఆర్ నగర్ కు చెందిన ముగ్గురు మహిళలు, ఒక యువకుడు కారు డ్రైవర్ ప్రయాణిస్తున్న వాహనం వరద ప్రవాహంలో కొట్టుకుపోయింది.వివరాల్లోకి వెళితే, బంధువులను కలిసేందుకు మహారాష్ట్రకు వెళ్లిన కుటుంబ సభ్యులు, తిరుగు ప్రయాణంలో ఒక చిన్న వాగు వరదను ఎదుర్కొన్నారు. వాగు నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటంతో వాహనం అదుపుతప్పి గల్లంతైంది. క్షణాల్లోనే కారు మునిగి ప్రవాహంలో కొట్టుకుపోయింది. వాగులో ఆఫ్రిన్, సమీనా, హసీనా, యువకుడు డ్రైవర్ షోహెబ్ గల్లంతైనారు. యువకుడు షోహెబ్ మృతదేహం మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా, ముక్కేడ్ తాలూకా పరిధిలోని దెగ్లూరు నుండి 30 కి.మీ దూరంలో దొరికినట్లు అధికారిక సమాచారం లభించింది. మిగిలిన వారి కోసం రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది. సమాచారం తెలిసిన వెంటనే బంధువులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని విలపించారు. ఇళ్ల వద్ద చిన్నారులు తల్లిని కోల్పోయి బోరున విలపిస్తుండగా, బంధువులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరవుతున్నారు. టీఆర్ నగర్ అంతా విషాద ఛాయలు అలుముకున్నాయి.స్థానిక రెస్క్యూ బృందాలు, పోలీసుల సహకారంతో ప్రత్యేక బృందాలు గల్లంతైన వారి ఆచూకీ కోసం శోధన చర్యలు కొనసాగిస్తున్నాయి. నదీ ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్ల శోధనకు అంతరాయం కలుగుతున్నప్పటికీ, అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ వద్ద హల్దీ పై ఉన్న బ్రిడ్జిని, కుక్కునూరు గ్రామ శివారులో ఉన్న బ్రిడ్జిని పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**-భారీ వర్షాలు వరదల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్**

**-భారీ వర్షపాతం పరిస్థితులపై జిల్లా కలెక్టర్ వెల్దుర్తి మండలం లో విస్తృత పర్యటన**

**-అధికారులకు కీలక సూచనలు**

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,18 (తెలంగాణ పత్రిక):

జిల్లాలో కొనసాగుతున్న భారీ వర్షపాతం పరిస్థితిని వరదలను దృష్టిలో ఉంచుకొని కలెక్టర్ వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ రోడ్ లోని హల్దీ పై ఉన్న బ్రిడ్జిని ,కుక్కునూరు గ్రామ శివారులోని బ్రిడ్జిని పరిశీలించి ప్రజల అప్రమత్తత పై అధికారులకు పలు సూచనలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుచర్యలు తీసుకుంటున్నామన్నారు . ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నిఘా ముమ్మరం చేసి , అవసరమైన చోట సహాయక బృందాలను సిద్ధంగఉంచుతున్నామన్నార అధిక వర్షాలు పడి వాగులు చెరువులు ప్రాజెక్టులు పొంగి పొర్లి వరద ప్రవాహ ఉధృతి అధిక మొత్తంలో ఉందని జాలర్లు చేపల వేటకు వెళ్ళవద్దని, ఆకతాయిలు చెరువుల వద్ద ప్రాజెక్టు వద్ద సెల్ఫీలు మోజులో పడి చెరువుల్లో జారిపడి చనిపోయే ప్రమాదం ఉందని భద్రతపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ యంత్రాంగానికి తగు సూచనలు చేశారు.వర్షానికి ఇళ్లలోకి వరద నీరు ప్రవేశించిన గ్రామాలు, కాలనీల్లో వెంటనే నీటిని తొలగించి శానిటేషన్ చర్యలు చేపట్టాలన. డిపిఓ ను ఆదేశించారు.వర్షంతో రోడ్లు, వంతెనలు దెబ్బతిన్న చోట్ల వివరాలు సేకరించి తాత్కాలిక మరమ్మత్తులు వెంటనే చేయాలనీ, శాశ్వత పరిష్కారాల కోసం తగిన ఎస్టిమేట్లు పంపించాలని సూచించారు. నాళాలు, మురుగు కాలువలు శుభ్రపరచడం ద్వారా నీటి నిల్వలు లేకుండా చూడాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ అధికారులకు డ్యామ్‌లు, చెరువులు, వాగులు వద్ద నీటి మట్టాలను పర్యవేక్షిస్తూ అవసరమైన నివేదికలనుసమర్పించాలన్నారు. బ్యారేజీల వద్ద నీటిమట్టం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.ప్రజలు కాజ్‌వేలు, వాగులు, నదుల వద్దకు వెళ్లకుండా ఉండేందుకు పోలీస్, రెవెన్యూ, పంచాయతీ, ఇరిగేషన్ శాఖలు పరస్పర సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా , పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తాసిల్దార్ బాల లక్ష్మి వెల్దుర్తి ఎస్ఐ రాజు ఆర్ఐ నర్సింగ్ యాదవ్ వెల్దుర్తి పంచాయతీ కార్యదర్శి బలరాం రెడ్డి మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో వరదల్లో చిక్కుకున్న నలుగురు మనుషులతో పాటు 656 గొర్రెల ను రక్షించిన అధికారులు

కామారెడ్డి, ఆగస్టు 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం చెట్లూ రూ గ్రామంలో భారీ వరద నీటిలో చిక్కుకుపోయిన నలుగురు మనుషులు మరియు 656 గొర్రెలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పర్యవేక్షణలో రక్షించిన అధికార యంత్రాంగం. కౌలాస్ నాలా ప్రాజెక్ట్ గేట్లు తెరవడంతో మంజీరానది వాగులో అకస్మాత్తుగా నీరు పెరగడంతో, జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండలం చెట్లూరు గ్రామానికి చెందిన ఒక రైతు, గుండెకల్లూరు గ్రామానికి చెందిన ఇద్దరు గొర్రెల కాపర్లు మరియు జుక్కల్ మండలం బస్సాపూర్ కు చెందిన ఒక గొర్రెల కాపరి మొత్తం 4 గురు మనుషులు 656 కి పైగా గొర్రెలు వాగులోని చిన్నదీవిలో చిక్కుకుపోయారని సమాచారం అందడంతో జిల్లా కలెక్టర్ కామారెడ్డి తక్షణమే స్పందించి సంబంధిత శాఖలకు అత్యవసరంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొదటగా మద్నూర్ ఫైర్‌స్టేషన్ 7మంది సిబ్బంది ఘటనాస్థలికి చేరుకోగా, వెంటనే రెండు పడవలతో 14మంది సభ్యు లు అలాగే కె. వినోద్‌కుమార్ నేతృత్వంలోని 24మంది సభ్యుల 7వ బెటాలియన ఎస్ డి ఆర్ ఎఫ్ కామారెడ్డి నుండి 4మంది ఫైర్‌స్టేషన్ బృందం రక్షణ చర్యల్లో పాల్గొన్నారు. అదనంగా డీఎస్పీ బాన్సువాడ, సీఐ బిచ్కుంద, ఎస్ఐ బిచ్కుంద నాయకత్వంలోని 20మంది పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని పూర్తి సహకారం అందించారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మరియు బిచ్కుంద రెవెన్యూ బృందం (18మంది) పర్యవేక్షణలో ఈ రక్షణ చర్య విజయవంతంగా అమలుచేయబడింది. ఈ ఆపరేషన్‌ను కామారెడ్డి జిల్లా అగ్నిమాపక అధికారి ఎస్. సందన్న, నిజామాబాద్ జిల్లా అజ్ఞాపక అధికారి టి. పరమేశ్వర్ సంయుక్తంగా నడిపించారు.మొదటగా ముగ్గురు గొర్రెల కాపరులను రక్షించి మానవ ప్రాణాలను కాపాడి వాగులోని మరో చిన్న దీవిలో చిక్కుకుపోయిన రైతును కూడా విజయవంతంగా రక్షించారు.ఎనిమిది గంటలకు పైగా కొనసాగిన ఈ భారీ రిస్క్యూ చర్యలో మొత్తం 4 మంది వ్యక్తులు 656 గొర్రెలు సురక్షితంగా రక్షించబడ్డారు.ఫైర్ డిపార్ట్మెంట్ బృందాలు, పోలీస్, రెవెన్యూ అధికారులు మరియు గ్రామస్తుల సమన్వయ కృషి ఫలితంగా ఇది ఎస్ డి ఆర్ ఎఫ్ యొక్క అతిపెద్ద రక్షణ చర్యలలో ఒకటిగా నిలిచింది. ఈ మనుషులను గొర్రెలను రక్షించిన ఈ రెస్క్యూ ఆపరేషన్ ను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో చురుగ్గా పాల్గొని ఎలాంటి ప్రాణం నష్టం జరగకుండా చూశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఈ భారీ రక్షణ చర్య, మానవ ప్రాణాలు , పశువుల రక్షణలో జిల్లా పరిపాలన యంత్రాంగం మరియు అన్ని శాఖలు వేగవంతమైన స్పందన, సమన్వయం, కట్టుబాటుకు నిదర్శనంగా నిలిచిందని ఈ రిస్క్యూలో పాల్గొన్న అందరినీ అభినందిస్తూ వర్షాలు మరియు వరదలు తగ్గుముఖం పట్టే వరకు జిల్లాలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు చేపలు పట్టడానికి వెళ్లరాదని, ప్రమాదకరంగా నీరు ప్రవహించే లోతట్టు బ్రిడ్జిలు కాజ్వేల పైనుండి ప్రయాణాలు చేయరాదని, పశు వులు, గొర్రెలను తీసుకొని లోతట్టు ప్రాంతాలు ప్రమాదకరమైన వాగులు, చెరువుల వద్దకు వెళ్లరాదని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, పిల్లలు ఈత కొరకు నీటి వనరుల వద్దకు వెళ్లకుండా చూసుకోవాలని ఎలాంటి సమస్య వచ్చిన అధికారులను మరియు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 08468-220069 ను సంప్రదించాలని సూచించారు.

# గతం కంటే 6 వేల మెట్రిక్ టన్నుల అధికంగా యూరియా రైతులకు సరఫరా

**-ప్రస్తుత అవసరాలకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలి**

**-ఆధార్ నెంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపు**

**-నిరంతర ప్రక్రియల రేషన్ కార్డుల జారీ కార్యక్రమం కొనసాగుతుంది**

**-యూరియా లభ్యత, ఇందిరమ్మ ఇండ్ల, యువతకు ఉపాధి తదితర అంశాల పై పత్రికా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు18 ( తెలంగాణ పత్రిక )

గత సంవత్సరం కంటే 6000 మెట్రిక్ టన్నులు అధికంగా నేటికీ రైతులకు యూరియా సరఫరా చేసామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు.సోమవారంజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, టామ్ కామ్, ఏటిసి/ఐటిఐ సీట్ల లభ్యత, టాస్క్, ఎన్.ఎ.సి వివరాలు, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల జారీ వంటి పలు అంశాల పై పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రస్తుత వానాకాలం సీజన్ లో గత సంవత్సరం కంటే నేటికీ 6 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అధికంగా సరఫరా చేశామని అన్నారు. మన జిల్లాలో వానాకాలం సీజన్ పంటకు 28 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకు అ19 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేశామని, ప్రస్తుతం మన వద్ద 2500 మెట్రిక్ టన్నుల స్టాక్ అందుబాటులో ఉందని , రేపటి వరకు 300 మెట్రిక్ టన్నుల, ఆగస్టు 24న మరో 100 మెట్రిక్ టన్నులు ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి వస్తాయన్నారు. రాబోయే రోజులలో జిల్లాకు యూరియా రేక్ మూమెంట్ ద్వారా కూడా స్టాక్ వస్తుందని, అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని , ముందస్తుగా స్టాక్ కొనుగోలు చేసి పెట్టుకోకుండా ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



రైతులు యూరియా బ్యాగ్ పొలాలలో ఒకేసారి కాకుండా 15 రోజులు గ్యాప్ ఇచ్చి చల్లితే మరింత మెరుగ్గా ఫలితాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. గత పది రోజులుగా ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి 1500 మెట్రిక్ టన్నులు రోడ్డు మార్గం ద్వారా ప్రత్యేకంగా తెచ్చుకున్నామని అన్నారు. ఆసిఫాబాద్ మంచిర్యాల జిల్లాలలో మహారాష్ట్రా లకు అక్రమంగా కొంత యూరియా తరలి వెళు ందని సమాచారం అందిందని, ఆ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా పెద్దపల్లి జిల్లాలో కూడా అవసరమైన చోట చెక్ పోస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పెద్దపల్లి జిల్లాలో 6400 పైగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, ఇప్పటి వరకు 3926 లబ్ధిదారులు ఇండ్లకు ముగ్గు పోసుకున్నారని, 1466 వరకు బేస్మెంట్ వరకు నిర్మాణాలు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఆధార్ నెంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయని, ఇప్పటివరకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో 19 కోట్ల 52 లక్షలు జమ అయ్యాయన్నారు పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేందుకు వీలుగా స్వశక్తి మహిళా సంఘాల నుంచి 4 కోట్ల 9 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని, మహిళా సంఘం లో సభ్యత లేని 10 మంది నిరు పేద కుటుంబాలకు కలెక్టరేట్ నుంచి లక్ష రూపాయలు చొప్పున రుణం కింద అందించామని కలెక్టర్ తెలిపారు.మన జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుక 5 రూపాయల 50 పైసలకే సరిపడా చేస్తున్నామని ,మేస్త్రి కూడా ఎక్కువగా డబ్బులు తీసుకోకుండా జాగ్రత్తలు పాటించామని, ఇసుక, మట్టి ఉచితంగా సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పనులు గ్రౌండ్ చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన 12 వేల 165 మంది కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ చేశామని, మరో 30 వేల సభ్యుల కొత్తగా రేషన్ పరిధిలోకి చేర్చడం జరిగిందని, మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చే నూతన దరఖాస్తులను కూడా పరిశీలిస్తున్నామని, నిరంతర ప్రక్రియల రేషన్ కార్డుల జారీ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పన కోసం జిల్లాలో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. అగ్ని వీర్ క్రింద సైన్యంలో ఎంపిక అయ్యేందుకు ఆసక్తి గల 200 అభ్యర్థులకు సింగరేణి ఎన్టీపీసీ సహకారంతో ఉచితంగా శిక్షణ అందిస్తున్నామన్నారు. లటామ్ కామ్ క్రింద విదేశాలలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాల కోసం ఆసక్తి గల యువకులు ముందుకు వస్తే జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. విదేశాలలో ఉన్న ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 26న కలెక్టరేట్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని, దీని జిల్లాలోని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.న్యాక్ కేంద్రం ద్వారా వినోద రంగంలో మూడు నెలల అందిస్తున్నామని, దీనికి చెల్లించాల్సిన ఫీజులో జిల్లా యంత్రాంగం నుంచి కొంత సబ్సిడీ అన్నారు. పెద్దపల్లి రీజినల్ టాక్ కేంద్రం ద్వారా కోర్సులు నేర్చుకున్న యువతకు మల్టీనేషనల్ కంపెనీలలో 3 నుంచి 7 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు లభిస్తున్నాయని, డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాల నుంచి పాసైన నిరుద్యోగులు ముందుకు వచ్చి కోర్సులకు టాస్క్ కోర్సులలో రిజిస్టర్ కావాలన్నారు.ఐటిఐ, ఏటీసీ కేంద్రాలలో అవసరమైన ఆధునిక యంత్రాలను అందుబాటులో పెట్టామని, ఈ కోర్సులలో సీటు కోసం ఆగస్టు దరఖాస్తుల స్వీకరిస్తామని, టాటా గ్రూప్ సహకారంతో ఏటీసీ కేంద్రాలను నడుపుతున్నామని, ఈ కోర్సులు చేసిన యువతకు మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు.జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల అప్రమత్తతో అధికార యంత్రాంగం ఉందని, 4 కల్వర్టు లు వరదల్లో మునగగా, 2 దెబ్బతిన్నాయని వీటి మరమ్మత్తుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఎల్లంపల్లి నుంచి వస్తున్న వరదను నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, వివిధ పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యదర్శిగా నవీన్ గౌడ్

రెబ్బెన ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక) ౧



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శిగా చేపూరి నవీన్ గౌడ్ నియమించినట్టు ఆ పార్టీ అధ్యక్షులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సోమవారం నాడు ఈ సందర్భంగా నవీన్ గౌడ్ మాట్లాడుతూ నన్ను కార్యదర్శిగా నియమించినందుకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం గారికి మరియు నన్ను నియమించడానికి సహకరించినటువంటి సిర్పూర్ కాగజ్నగర్ ఎమ్మెల్యే పాల్వా హరీష్ గారికి, మరియు బిజెపి రాష్ట్ర నాయకులు అరిగెల నాగేశ్వరరావు గారికి, మరియు ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొట్నాక విజయ అన్న గారికి , బిజెపి రెబ్బెన మండల నాయకులు అందరికీ నా యొక్క కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ఇచ్చిన అవకాశాన్ని ఒక పదవిగా కాకుండా నా యొక్క బాధ్యత గా బావించి పార్టీ బూత్ స్థాయి నుంచి బలోపేతానికి పనిచేస్తానని తెలియజేశారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి పట్టణ సిఐ కరుణాకర్




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 18

గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్దలతో ప్రశాంతంగా వాతావరణంలో జరుపుకోవాలని జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ కోరారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డిఎస్పీ రఘు చందర్ సూచనల మేరకు మంగళవారం ఉదయం 11 గంటలకు పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించే సమావేశంలో గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా హాజరుకావాలని సిఐ ఒక ప్రకటనలో కోరారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు.

కోదాడ : ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక )



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం బహుజనులకి ఆదర్శప్రాయమని వారి వారసత్వాన్ని ఉనికి పుచ్చుకొని గౌడ బిడ్డలు అన్ని రంగాల్లో ముందుండాలని కోదాడ డివిజన్ గౌడ ఉద్యోగ సంఘ అధ్యక్షులు మండవ ఉపేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు బెల్లంకొండ గోవర్ధన్, రాపర్తి రామ నరసయ్య ,ట్రెజరర్ గుండు మట్టపల్లి రావు ,జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండు పరుశురాములు ,కొండా వెంకయ్య, బట్టిపల్లి శ్రీనివాస్ ,బత్తిని గోపి నాగమణి , వార్డెన్ చిత్తలూరి పద్మ ముక్క రంగయ్య , కొంపెల్లి శ్రీనివాస్, కొండ వెంకటేశ్వర్లు నరగాని సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఓం శక్తి నగర్ కాలనీ (బీరప్ప టెంపుల్ ) నూతన కమిటీ ఎన్నిక



ఇబ్రహీంపట్నం ఆగష్టు 18 (తెలంగాణ పత్రిక):-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో ఓం శక్తి నగర్ కాలనీ (బీరప్ప టెంపుల్) నూతన కమిటీ ఎన్నుకున్నారు.కాలనీ మాజీ అధ్యక్షులు కొర్ర భాస్కర్ నాయక్,గాధల శ్రీనివాస్ సమక్షంలోఎన్నిక జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆకుల ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.అధ్యక్షులుగా యంపల్లా రవీందర్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా దుగ్గి మల్లికార్జున్,చీమర్ల సురేష్,జనరల్ సెక్రెటరీగా కొప్పుల కృష్ణ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నక్క వెంకటగిరి యాదవ్,ట్రెజరర్ గా వర్జ రాజు నాయక్,ప్రచార కార్యదర్శిగా ఎంపల్ల శ్రీకాంత్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా జైపాల్,దేవేందర్ తదితరులను ఎన్నుకున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం

## కలుపు మొక్కల నివారణ పై అవగాహన

**-కల్పిస్తున్న శాస్త్రవేత్త విద్యార్థులు:**



శివంపేట/తెలంగాణ పత్రిక 18

శివంపేట గ్రామంలో మహిళా రైతులకు కలుపు మొక్కల వల్ల కలిగే నష్టాలు: పంటకు కావలసిన నీరు, ఎరువులు, వెలుతురు కలుపు తీసుకుంటుంది.పంట దిగుబడి 20 నుంచి 50 శాతం వరకు తగ్గుతుంది. కలుపు వల్ల రోగాలు, కీటకాలు ఎక్కువ అవుతాయి.కోత, విత్తనాల నాణ్యత దెబ్బతింటుంది.కలుపు నియంత్రణ పద్ధతులు:యాంత్రిక పద్ధతులు (మెకానికల్ మీతోడ్స్) చేతితో పరకలు పీకడం. కులుపు, కలప, గరుగు వంటి పరికరాలతో కలుపు తీసేయడం. ట్రాక్టర్/పవర్ వీడర్‌తో భూమిని దున్నడం. సాంస్కృతిక పద్ధతులు (కల్చరల్ మీతోడ్స్) సరైన విత్తన పరిమాణం వాడడం.పంటల మార్పిడి (క్రాప్ రొటేషన్) చేయడం. సరైన నాటే దూరం ఉంచడం.మల్చింగ్ (ముల్చింగ్) ద్వారా కలుపు పెరగకుండా చూడటం. రసాయన పద్ధతులు (కెమికల్ మీతోడ్స్) పరకల నివారణకు హెర్బిసైడ్స్ వాడటం. ఉదా:ప్రీ-ఎమర్జెన్స్: బూతాచాలర్, పెండిమెతలిన్ పోస్ట్-ఎమర్జెన్స్: 2,4-డి గలైఫోసతే, అట్రాజినే జాగ్రత్త: సూచించిన మోతాదులో, సరైన సమయంలో మాత్రమే వాడాలి. జీవపద్ధతి (బయాలజికల్ కంట్రోల్)పరకలను తినే కీటకాలు లేదా సూక్ష్మజీవులు వాడటం.ఉదా: నీటి హైసింత్ (వాటర్ హ్యాసింత) నియంత్రణకు నీచెట్టిన బీట్లే.ప్రధాన సూచనలు: పంట మొదటి 30%-%45 రోజులు కలుపు నియంత్రణ చాలా ముఖ్యం.పరకలు పెద్దవయ్యే లోపే తీసేయాలి.పంట, భూమి పరిస్థితుల ఆధారంగా విధానాలు కలిపి (ఇంటిగ్రాటెడ్ వీడ్ మానేజ్మెంట్) వాడితే ఉత్తమ ఫలితం వస్తుంది.ం

## సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 18

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఒక వర్గానికి ఒక కులానికి చెందినవారు కాదు బహుజనుల అందరివాడు.ఆనాడు తాడిత పీడిత వర్గాలకు కాకుండా సామాజిక వెనకబడిన వారితో పాటు బహుజనుల పోరాట యోధుడు. మొఘలులను ఎదిరించి పోరాడిన గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. సర్వాయి పాపన్న తెలంగాణ బిడ్డలందరికీ ఆదర్శం.గౌడ కులస్తులకు ఈత తాటి వనాలకు స్థల సేకరణకు బీసీ కార్పొరేషన్ నుండి రుణం పొందే అవకాశం ఉంది .గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేత కార్మికులకు ఎలాగైతే పింఛన్ సౌకర్యం ప్రభుత్వం అలాగే గీత కార్మికులకు కూడా పెన్షన్ సదుపాయం కల్పించే అవకాశం నాకు దక్కింది.గీత కార్మికుల సంక్షేమం కొరకు మన మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకొనే అవకాశం ఉంది.గీత కార్మికుల సంక్షేమం కోసం నావంతు కృషి చేస్తా.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమేష్ గుండ మధు రఘువీర్ గౌడ్ ఆకుల రాజిరెడ్డి అభి తదితర నాయకులు పాల్గొన్నారు.ం

## మార్కెట్ గోదాం పరిశీలించిన మార్కెట్ చైర్మన్.





గుండాల, తెలంగాణ పత్రిక:

మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డ్ గుండాల గోదం ను సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రైతులకు అన్ని సౌకర్యాలతో కూడిన ఏర్పాట్లు,సిసి రోడ్ నిర్మాణం, కార్యాలయ0 త్వరలోనే ఏర్పాటు చేసి వినియోగంలోకి తెస్తామని అన్నారు.

## వర్షాకాలం పంటల సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు దృష్టి సారించాలి

**-రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

కామారెడ్డి,ఆగస్ట్ 18,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని అన్నారు.రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కొంత సమాచారం అందిందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు. జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న యూరియా రైతులకు సరిగా సరఫరా చేసేందుకు జిల్లా స్థాయి ట్రాన్స్పోర్ట్ ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామని, ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా యూరియా సరఫరా పై మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు అందరం పర్యవేక్షిస్తున్నామని, రైతులకు యూరియా సరఫరా ముందస్తు సమాచారం అందించి ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా సరఫరా చేస్తున్నామని, నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పోలీస్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయం లో తప్ప ఇండ్లనుండి బయటకు రావొద్దు

**-కమలాపురం గ్రామ ప్రజలను పునరావస కేంద్రలకు తరలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..**

మంగపేట ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక)



అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు, గత రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణం గా ఈరోజు మంగపేట మండలం లోని పలు గ్రామాల్లో ఏడతెరిపి లేకుండా కురుస్తు భారీ వర్షపాతం నమోదై 19 సెంటీమీటర్ల వర్షం కురవడంతో పోదుమూరు వద్ద గోదావరి వరద ఉధృతినీ పరిశీలన చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అదేవిధంగా మంగపేట మండల కేంద్రం లోని గ్రోమోర్ సెంటర్ నుండి గిరిజన పెట్రోల్ బంక్ వరకు బూర్గంపహాడ్ %ఽ% ఏటూరునాగారం రహదారి వద్ద వరద ఉదృతం గా వస్తున్న సందర్బంగా రహదారి వద్ద ఉదయం నుండి అక్కడే ఉండి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాహనాల రాకపోకలు రూట్ క్లియర్ చేస్తున్నారు అదేవిధంగా కమలాపురం గ్రామం లోనీ ఇందిరా కాలనీ మరియు భగత్ సింగ్ కాలనీలో ఇళ్లలోకి పూర్తిగా నీరు వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడంతో వారి వాడాలోని ఇళ్లల్లోకి వెళ్లి పరిశీలించి ముందస్తు గా వారిని పునరావాస కేంద్రాలకు తరలించిన వారికి ఎలాంటి ఇబ్బంది జరగకుండా చూసుకుంటామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అదేవిధంగా మండలం లోనీ కోమటిపల్లి గ్రామ శివారులో కటాపురం కు వేళ్ళు దారి మధ్యలో వర్షాలకు గాలులకు చెట్లు విరిగి అడ్డు గా పడటం తో వాటిని పోలీసుల వారి సాయం తో తీసివేసిన నాయకులు... ఈ కార్యక్రమం లో..మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా కార్యదర్శులు మసిరెడ్డి వెంకట్ రెడ్డి, భగవాన్ రెడ్డి,సీనియర్ నాయకులు పచ్చ శేషగిరిరావు, భూమా సంజీవ,బొగ్గుల రవి,మరియు తదితరులు పాల్గొన్నారు..

## ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలోనే నిర్వహించాలి

**-పోషన్ ట్రాకర్ యప్ లో ఫేస్ క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలి**

**-కలెక్టరేట్ ధర్నాలో కందూరి చంద్రశేఖర్**

కామారెడ్డి ,ఆగస్టు 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందలాది మందితో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ ఐసిడిఎస్ ని బలపేతం చేయాలంటే ప్రీ ప్రైమరీ స్కూలు పిఎం శ్రీవిద్యను అంగన్వాడి సెంటర్ లోనే కొనసాగించాలని.విద్య బోధన బాధ్యతను అంగన్వాడి టీచర్లకు మరియు హెల్పర్లకు ఇవ్వాలని అలాగే విద్య వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడి టీచర్లకు ఇవ్వాలిని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ తోపాటు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని. దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం నిలబడి రక్షించుకోవాల్సిన బాధ్యత ఉంది కానీ దీని అమలుకు రాష్ట్ర ప్రభుత్వమే పూనుకుంటుంది ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దీనిని వ్యతిరేకించి అంగన్వాడి సెంటర్ లోనే ప్రి ప్రైమరీ స్కూలు పీఎం శ్రీ విద్యను అమలు జరిగేటట్టు చూడాలని వారు కోరారు. ఆరు సంవత్సరాల పిల్లలలో చదువుతోపాటు ఆటలు పాటలు శారీరక ఎదుగుదల ఉండాలి కాబట్టి ఆ పద్ధతిలో పోషక ఆహారం అంగన్వాడి సెంటర్ లో సప్లై ఉంటుంది దీన్ని దృష్టిలో ఉంచుకొని అంగన్వాడి సెంటర్ల అభివృద్ధి కొరకు కృషి వారు అన్నారు. అంగన్వాడి సేవలకు తప్పనిసరి చేసిన ఫేస్ క్యాప్చర్ విధానాన్ని తీసుకువచ్చి ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల మరియు గర్భిణి బాలింతల పౌష్టికాహారం తీసుకునే సందర్భంగా ఓషన్ ట్రాకర్ యాప్ లో కొత్తగా ఫేస్ క్యాప్చర్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకోవచ్చి అందులో అంగన్వాడీ లబ్ధిదారుల నమోదు రెండు మార్గాల రామాయకరణ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల యొక్క వన్ టైం పాస్వర్డ్ ధ్రువీకరంలో లబ్ధిదారుల యొక్క ఆధార్ నంబరు అనుసంధానించబడిన మొబైల్ నెంబర్ కు ఓటిపి వస్తుందని మీ ఓటీపీ సమస్య ద్వారా లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పెడుతున్నారని గత ఆరు సంవత్సరాల క్రితం ఇచ్చిన 2జీబి ర్యామ్ గల మొబైల్ తో సిగ్నల్ రాక సైటు సరిగా రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ఇచ్చిన టార్గెట్ పూర్తి కాక సూపర్వైజర్లు సిడిపిఓలు మెమోలు ఇస్తామని పేరుతో ఒత్తిడి తెస్తూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఫేస్ క్యాప్చర్ ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన ప్రతి స్కీములను అంగన్వాడీ టీచర్ల కే అప్పజెప్పుతో పనివారాన్ని పెంచుతున్నారని అందులో భాగంగానే డిఎల్ఓ డ్యూటీలను అంగన్వాడి టీచర్లకు మినహాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా అంగన్వాడి టీచర్లకు రిపోర్టింగ్ డిజిటలైజేషన్ సిస్టం అమలుకు ముందు అన్ని కేంద్రాల్లో కంప్యూటర్లు గాని లాప్టాప్ లు గాని 5జి నెట్వర్క్ తో కూడిన మొబైల్స్ ను ఇవ్వాలని వారు కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బుధవారం అరుణ్ కుమార్ నర్సింలు అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు బాబాయ్ లక్ష్మి సవిత కవిత సునంద సిద్దేశ్వరి సుజాత యాదమ్మ రాణి లక్ష్మి ఇందిరా అలివేలు స్వరూప సురేఖ దేవకర్ణ సుజాత పద్మ హసీనా స్రవంతి శోభ వజ్ర రాజేశ్వరి విజయ రాజలక్ష్మి పుష్ప తదితరులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com